12-11Pg1exHMNWJQEBPRCKLT.qxd:12-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 8:07 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 16 వెల: 6.50

సొంతింటి కల నిజం చేసుకుంటున్న
3,00,192 పేద కుటుంబాలకు
శుభాకాంక్షలు!

సొంతింటి కల నిజం చేసుకుంటున్న
3,00,192 పేద కుటుంబాలకు
శుభాకాంక్షలు!

మన ఇల్లు మన గౌరవం

प्रधान मंत्री आवास योजना
Pradhan Mantri Awas Yojana

## సొంతింటి కల నిజం చేసుకుంటున్న
# 3,00,192 పేద కుటుంబాలకు శుభాకాంక్షలు!

2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందరికీ ఇళ్లు లక్ష్యంగా...
జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 17 నెలలలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్మించిన
3,00,192 ఇళ్లను పేదలకు అందించి వారిని ఇంటి యజమానులను చేసే కార్యక్రమం.

**గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే లబ్ధిదారులకు నేడు ఇళ్ల పంపిణీ

**తేదీ :** నవంబర్ 12, 2025
**సమయం :** ఉదయం 11 గంటలకు

**వేదిక :** దేవగుడిపల్లి, రాయచోటి నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా

**జూన్ 2024 నుండి ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్లు**

- PMAY BLC కింద 2,28,034 ఇళ్లు
- PMAY gramin కింద 65,292 ఇళ్లు
- PMAY JANMAN కింద 6,866 ఇళ్లు
- మొత్తం 3,00,192 ఇళ్లు

**పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ సహకారం**

- గతంలో గ్రామీణ ప్రాంతంలో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 1 సెంటు స్థలం
  ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్ల ఇళ్ల స్థలం
- ఉచిత ఇసుక పథకం కింద 20 టన్నుల వరకు ఇసుక
- ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, PVTG లకు రూ.1 లక్ష అదనపు ఆర్థిక సహాయం



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు. ఒక కుటుంబానికి గౌరవం... సంతోషం... భవిష్యత్తు... భద్రత అని నమ్మే ప్రభుత్వం మనది

12-11pg2exHMNWJQEKT.qxd:12-11pg2exHMNWJQEKT.qxd 1/1/02 8:02 AM Page 1





మంగళవారం పెదఇర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

# ఎంఎస్ఎంఇలతో 5 లక్షల ఉద్యోగాల కల్పన

**కనిగిరి, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఇర్లపాడులో గుంటూరు లింగన్నపాలెం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 49 పారిశ్రామిక పార్కులను వర్చువల్‌గా ప్రారంభించి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి దిశగా కూటమి ప్రభుత్వం వేస్తున్న పాదాలను ఆయన వివరించారు.'యువత ఆలోచనలతో ముందుకు వస్తే ప్రభుత్వం చేయూత ఇస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ఫ్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో అవకాశాల తలుపులు తెరుస్తున్నాం అని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ప్రభుత్వ కృషి చేస్తోందని తెలిపారు. కనిగిరి పార్కుతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటైన పార్కుల్లో భూములు పొందిన 1,597 సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.25,256 కోట్ల పెట్టుబడులతో 38 మెగా పారిశ్రామిక యూనిట్లు కూడా ఈ సందర్భంగా వర్చువల్‌గా ప్రారంభమయ్యాయి.

**పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి**

కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది'గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడగా, ఇప్పుడు పెట్టుబడులు వరదలా వస్తున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. గూగుల్ విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్, సెమీకండక్టర్ పరిశ్రమలు రాష్ట్రంలో స్థాపన దశలో ఉన్నాయి" అని వివరించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు కుదురుతున్నాయి, వాటితో 8 లక్షల ఉద్యోగాల అవకాశాలు సృష్టి అవుతాయని తెలిపారు. వెలిగొండ పూర్తయితే కనిగిరి కనకపట్నం అవుతుంది రాష్ట్ర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లు అందిస్తాం. కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం వంటి కరవు ప్రాంతాల రూపురేఖలు మారతాయి. శ్రీశైలం నుంచే కాక గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతాలకు తెస్తాం అని చెప్పారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి**

ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త తయారై ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. రైతులు ఎఫ్‌పీఓలు ఏర్పరచుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా, సేవా రంగాల్లో కొత్త అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, సెక్రెటరీ యువరాజ్, కలెక్టర్ రాజాబాబు, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే 2622 కోట్లివ్వండి

>> స్తంభాలు నేల కూలినట్లు నష్టం చేసింది. 2,318 ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో ప్రభుత్వం తెలిపింది.మొంథా తుపాను కారణంగా పంటలు, రహదారులు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్లు కేంద్ర బృందానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాలన్నింటి తిరిగి సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి వివరించారు.మీరు ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో వాస్తవాలు గమనించి ఉంటారు.ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ఎటువంటి ఆర్థిక అవసరాలుంటాయో తెలుసుకున్నారు.కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు తాము కేంద్రం నుంచి తక్షణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు.కేంద్ర బృందాలు తుఫాను నష్టాలను అంచనా వేసేందుకు గోదావరి,కృష్ణా, ప్రకాశం గుంటూరు జిల్లాల్లో పర్యటించింది.తుఫాను దెబ్బ తిన్న పంట పొలాలను బృందాలు వెళ్లి పరిశీలించింది.రైతులు,ఆయా గ్రామాల ప్రజలు తమ గోడును వారికి నేరుగా విన్నవించారు.అనంతరమే వారు సీఎం చంద్రబాబును కలిసారు. ఏపీ ఉన్నత అధికార యంత్రాంగం సైతం కేంద్ర బృందానికి నిన్న ఆర్టీజీఎస్ ద్వారా రాష్ట్రంలో తుఫాను నష్టాన్ని వివరించింది.

**త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి..**


రాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపీ నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది.భారీ వర్షాల కారణంగా ఆక్వా రంగం వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్లు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

**సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండి..**

తూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుపాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సూక్ష్మస్థాయి ప్లాన్ నుంచి ఇళ్లవరకూ ప్రతిదీ తుఫాను కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుపాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతిక వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు అస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందని అన్నారు. ఏపీతో పాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా వరద నియంత్రణను చేయగలుగుతున్నామని సీఎం పేర్కొన్నారు. సముద్రపు నీరు, నదులు, వాగుల నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరు చోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్ల నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

# బీహార్‌లో ఎన్డీయే హవా!

>> విషయం తెలిసిందే. అయితే, చాలా సంస్థల మళ్లీ నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం కొలువు దీరుతుందని అంచనా వేశాయి. పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి చూస్తే, ఎన్డీఏ కూటమి 130 నుంచి 167 స్థానాలు కైవసం చేసుకుంటుందని అంచనా వేశాయి. ఆర్జేడీ- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ (ఎంజీబి) మాత్రం 70 నుంచి 108 స్థానాలు దక్కించుకోనున్నట్లు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 122 సీట్లు గెలుచుకున్న పార్టీ లేదా కూటమి అధికారం చేపట్టనుంది. నవంబరు 14న ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా.. అంతిమంగా ఓటరు తీర్పు ఎలా ఉందో ఆ రోజు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఎ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నేతలు మాత్రం కొట్టిపారేశారు. బీహార్ ఓటర్లు తమ వైపు ఉన్నారు, తమకే పట్టంకడతారని, నవంబర్ 14న తీర్పు చాలా స్పష్టంగా ఉండనుందని ఇండియా కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 18న బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నామని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై ప్రశాంత్ కిశోర్ తనదైన శైలిలో స్పందిస్తూ, మార్పు కోసమే తాము ప్రయత్నించాం, తమ పార్టీ ఈ ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.



మంగళవారం థింపూలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న భూటాన్ ప్రధాని త్సెరింగ్ తొబ్గే

# వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

>> మేరకు సుబ్బారెడ్డిని విచారణ చేయనున్నారు. కల్తీనెయ్యి బాగోతంలో పలురకాల వాదనలు వినిపించిన టిటిడి గత పాలకమండలి, అధికారులు ఇప్పుడు సిట్ ఆధారాలతో ప్రశ్నిస్తుండటంతో కేసు విచారణ కీలక మలుపుతిరిగింది. ఈ కేసులో సిట్ ఎదుటకు సుబ్బారెడ్డి వస్తుండటంతో శనివారం ఏం జరగనుందనేది మాత్రం ఇప్పటికే అర్థమైపోయింది. ఇదే సమయంలో మంగళవారం మాజీ ఇఒ ధర్మారెడ్డినుండి సేకరించిన కొన్ని వివరాలతో సుబ్బారెడ్డి అరెస్ట్ తప్పదనేది రాజకీయవర్గాల్లో చర్చ మొదలైంది. కల్తీనెయ్యి సరఫరా చేయడం వెనుక భారీ కుట్రదాగివుందని, భారీగా ముడుపులు ముట్టాయనే ఆధారాల వివరాలను సిట్ గుర్తించింది. 2022లో వైవినే కీలకమనేది దాదాపు సిట్ ఖరారుచేసింది. కల్తీనెయ్యి పాపానికి పాత్రధారులను కటకటాల్లోకి పంపిన సిట్ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి సిద్ధం చేసుకున్న నివేదికల మేరకు చివరగా సుబ్బారెడ్డిని విచారణకు పిలవడం కొంత ఉత్కంఠత రేపుతోంది. ఇప్పటికే సుబ్బారెడ్డి బ్యాంకు లావాదేవీలను సిట్ సేకరించింది. కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో అసలు సూత్రధారులైన టిటిడిపెద్దల అవినీతి గుట్టు రట్టయ్యేసమయం సమీపించింది.

# స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

>> లిస్టును తప్పించే క్రమంలో ఆదే రహదారిపై వెళుతున్న మరో రెండు స్కూటర్లను ఢీ కొట్టింది. అతి వేగంగా రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్ముతున్న మంజుల, పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతున్న మాలకొండయ్య పైకి దూసుకెళ్లింది. వారిద్దరితో పాటు అక్కడే కంకులను కొనుగోలు చేసేందుకు నిలబడి ఉన్న స్టోన్ హౌస్ పేట ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఉద్యోగి అనిల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై వెళ్తున్న నగరంలోని సిరి గార్డెన్స్ ప్రాంతానికి చెందిన తండ్రి కొడుకులు షేక్ కాజా నజీమ్ మొహిదీన్ (70), షేక్ ముజాహిద్ అలీ (35), మరో బైక్‌పై వెళుతున్న అదే ప్రాంతానికి చెందిన వై సురేష్ (35)లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న కోటి అనే బైకర్‌కు కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బైక్‌లు, ఒక టాటా ఏస్ ఆటో, చక్రాల బండి ధ్వంసమయ్యాయి.

**రోడ్డు క్రాస్ చేస్తున్న బైకర్ వల్లే ప్రమాదం?**

వెనక వచ్చే వాహనాలను పరిశీలించకుండా జాతీయ రహదారిపై జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న కోటి అనే బైకర్ వలన ప్రమాదం చోటు చేసుకున్నట్లు, అదే సమయంలో అతివేగంతో వస్తున్న లారీ డ్రైవర్ బైకర్ను తప్పించే క్రమంలో మిగతా వారిపై విచక్షణ రహితంగా దూసుకెళ్లిపోవడంతో ఇంతటి విధ్వంసం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. రహదారి పక్కనే ఉన్న భారీ వృక్షం యొక్క కొమ్మలు విరిగిపోయాయి అంటే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఊహించవచ్చు. ప్రమాద విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకున్న డిటిసి డిఎస్పి గిరిధర్ పర్యవేక్షణలో నెల్లూరు నార్త్, సౌత్ ట్రాఫిక్ సిఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి, బాలాజీ నగర్, నవాబుపేట సిఐలు సాంబశివరావు, వేణుగోపాల్ రెడ్డిలు మృదుల కుటుంబీకులకు సమాచారం అందించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్‌ను పునరుద్ధ రించారు.

# వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

>> చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని డీఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మోజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షి స్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం" అని సీఎం తెలిపారు.

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డులు**

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు ప్రోత్సాహకాలను సీఎం అందించారు. మౌలానా ఆజాద్ జాతీయ పురస్కారం కింద రూ.2.5 లక్షల నగదును అవార్డు గ్రహీతకు అందించారు. అలాగే అబ్దుల్ హక్ అవార్డు కింద 1.25 లక్షలు, రైజింగ్ స్పోర్ట్స్ పర్సన్ విభాగంలో నలుగురికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని సిఎం అందించారు.

# భారీ పేలుడు

>> సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణ నష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**వారం - వర్జ్యం**

12-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి రా.11.03
ఆశ్లేష సా.6.40, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.11-8.51
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** మిత్రుల నుండి మీరు ఆశించిన సహాయమును పొందగలుగుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి.

**కర్కాటకం :** అనేకాంశాలు మీ ఊహలకు అనుకూలంగా ఉంటాయి. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** విజయబాటలో పయనిస్తున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య:** అన్నీ అనుకూలంగా ఉన్నా గతంలో మీరిచ్చిన మాట నిలుపుకోవటానికి అడ్డంకులు వస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల:** ఉన్నతాధికారుల వలన వచ్చే వేధింపులను లెక్క చేయరు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది. నిరుద్యోగుల శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కృషిలో, శ్రమలో లోపం లేనంత వరకు ఎవరికీ తలవంచనవసరం లేదని భావిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు కలిగినా అధిగమిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.రాజకీయ, కళా, పారి శ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** ధనమే అన్నిటికి మూలమన్న సత్యాన్ని గ్రహిస్తారు. దైవ చింతన కలిగి వుంటారు. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం

## నలుగురు మృతి

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందిన ఘటన మంగళవారం కృష్ణా జిల్లాలో జరిగింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో కారు అదుపు తప్పి జాతీయ రహదారిపై పైనుంచి సర్వీసు రోడ్డులోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడ, కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు కుందేరు, విజయవాడ వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చింతయ్య (17), చాట్రగడ్డ రాకేష్‌బాబు(24) ప్రిన్స్ బాబు(23), గోరిపర్తి బాపనయ్య(24)గా సంబంధిత అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సిఎం చంద్రబాబు నాయుడు శ్లాఘించారు.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తన కార్యాలయంలోని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి సిఎం చంద్రబాబు అంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలను సిఎం చంద్రబాబు తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే విద్యారంగంలోనే అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.

**మౌలానా ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేశారు: మంత్రి నారా లోకేష్**

స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కీర్తించారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని స్మరించుకుంటూ మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

>> గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మావోయిస్టుల ఎన్‌కౌంటర్

>> గాయి. కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది. ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్‌వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి)గ్రామంలో చత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు. ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్‌క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్న ఆయన అక్కడ అధికారులతో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే ఎస్‌డిజిఎంగా అశీష్ మెహోత్ర

**గుంతకల్లు రైల్వే, నవంబరు11, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షి ణ మధ్య రైల్వే ఎస్‌డిజీఎంగా అశీష్ మెహోత్రను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం నార్ధన్ రైల్వే జోన్‌లో పనిచేస్తున్న భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్ కు చెందిన అనీష్ మెహోత్ర, దక్షి ణ మధ్య రైల్వే ఎస్ డి జీ ఎం గా నియమితులైన ఆయన జోనల్ రైల్వే అవినీతి నిరోధక శాఖ ముఖ్య అధికారిగా కూడా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

# 10 కోట్ల మంది

>> అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా వచ్చానని, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్ కళ్యాణ్ దృష్టి, నరేంద్ర మోడీ ఆలోచనా విధానం వలన ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయపాలెం వంటి చెరువుకు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు.

మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు. వివిధ కార్యక్రమాల క్రింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్న సన్నకారు రైతుకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపడుతోందని, ఇతర పంటలపై దృష్టి మార్చే విధంగా అవగాహన కల్పించడం మంచి విషయం అన్నారు. అటువంటి పంటల ఉత్పాదకాలను ఎగుమతులు చేయుటకు సహకారం అందిస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మీ శివరాజ్ సింగ్ చౌహాన్ మామ అండగా ఉంటారని చెప్పారు. పెమ్మసాని చంద్ర శేఖర్ హిందీ, హిందీ ప్రాంత వాసులను ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రశంసించారు.

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలన్నారు. 25 శాతం వర్షంపై ఆధారపడిఉన్నాయి, వీటికోసం ప్రధానమంత్రి వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మన రాష్ట్రం ఒక భాగం కావాలని ఆలోచించారని చెప్పారు. ఈ పథకాలు బాగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు 40శాతం యూరియా సరఫరా చేశారని తెలిపారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్టపోతామన్నారు. ప్రధాన మంత్రి చక్కటి కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులను అందజేశారు.

# సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబవుతోంది : మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 14,15 తేదీలలో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం ముస్తాబవుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. రహదారుల అభివృద్ధి,తీరప్రాంత సుందరీకరణ,కొత్త ల్యాండ్‌స్కేప్ పనులు అన్నీ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షించడానికి, చిరస్థాయి ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మేరకు ఓ వీడియోను లోకేష్'ఎక్స్'లో పోస్టు చేశారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ స్టేషన్లు...5 కంట్రీ స్టేషన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. వివిధ దేశాల ప్రతినిధులు,పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్‌వోలు,ఆర్థిక నిపుణులు అందులో పాల్గొననున్నారు. వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ,ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వాటి ద్వారా సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని అంచనా అన్నారు,

12-11Pg3exHMNWJQE.qxd:12-11Pg3exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1

వానలు
గత వారం ముఖ్యాంశాల విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 16 వెల: 6.50



## బీహార్‌లో ఎన్డీయే హవా!

| వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు | | |
|---|---|---|
| ప్రజాపోల్ అనలిటిక్స్: | ఎన్‌డిఎ 186 | ఎంజిబి 50 |
| మ్యాట్రిక్స్ ఐఏఎన్ఎస్: | ఎన్‌డిఎ 147-167 | ఎంజిబి 70-90 |
| పీపుల్స్ ఇన్‌సైట్ : | ఎన్‌డిఎ 133-148 | ఎంజిబి 87-102 |
| జెవిసి పోల్ : | ఎన్‌డిఎ 135-150 | ఎంజిబి 88-10 |

130-167 సీట్లు రావొచ్చని అంచనా

ఎగ్జిట్‌పోల్స్‌లో అధికశాతం అటువైపే

**న్యూఢిల్లీ, నవంబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రెండో విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 67.14శాతం నమోదు కాగా, కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76శాతం పోలింగ్ నమోదైంది. నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపు జరుగనున్న >>2

# వెంటనే 2622 కోట్లివ్వండి

**తుఫాన్ సాయం మంజూరు చేయాలని కేంద్ర బృందాన్ని కోరిన సిఎం చంద్రబాబు**

**కోత దశలో మాగాణి, మెట్ట పంటలకు తీవ్ర నష్టం**

**3109 గ్రామాల ప్రజలు అతలాకుతలం**

**రూ. 5217 కోట్ల పరిహారం కోరుతూ మధ్యంతర నివేదిక ఇచ్చాం: సిఎం**



మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన కేంద్ర బృందం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను అనుహ్యంగా ఎపిని నష్టపరిచిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.కోతకు వచ్చే దశలో మాగాణి,మెట్ట పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వారందరిని కేంద్రం అత్యవసర సహకారాన్ని అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలో కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కలుసుకుంది. రాష్ట్రంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని కేంద్ర బృందం అంచనా వేసింది. కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను కేంద్ర బృందం సందర్శించింది.రూ.5,267 కోట్ల మేర తుపాను నష్టం వాటిల్లినట్టు కేంద్రానికి ఇప్పటికే ఓ మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అభ్యర్థించింది. రాష్ట్ర వ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుపాను, భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని ప్రభుత్వం నివేదికలో వెల్లడించింది. 9960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది.

తుపానుతో పాటు భారీ వర్షం కారణంగా 4566 ఇళ్లు దెబ్బతిన్నాయని స్పష్టం చేసింది 1.61 లక్షల హెక్టార్లలో పంటదెబ్బతిందని నివేదికలో ప్రభుత్వం వివరించింది. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.4794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ >>2



## పాక్ కోర్టు వద్ద భారీ పేలుడు

**12 మంది మృతి, 20 మందికిపైగా గాయాలు**

**ఇస్లామాబాద్, నవంబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులోకనీసం 12మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల >>2

# వేటాడి శిక్షిస్తాం



- ఢిల్లీ పేలుడు ఘటనలో ఏ ఒక్కరినీ వదలబోమన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- కేసు ఎన్ఐఎకు అప్పగింత
- కారు నడిపిన నిందితుని సోదరులు, తల్లి అరెస్టు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం: ఢిల్లీ సిఎం

**న్యూఢిల్లీ,నవంబరు 11:** అంతర్జాతీయంగా ఆందోళనకు గురిచేసిన ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు కేసులో ప్రాథమికనివేదికను కేంద్రానికి అందచేసారు. సంఘటన ప్రాంతంలో ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి ఢిల్లీపోలీసులు ఇతర ఫోరెన్సిక్‌నిపుణులు చేపట్టినదర్యాప్తును క్రోడీకరించి నివేదికను హోంశాఖకు అందచేసారు. ఉగ్రదాడిగానే నిర్ధారించారు. ముందురోజు 2900 కిలోల ఐఇడి సామగ్రిని స్వాధీనంచేసుకున్న భద్రతా బలగాలు ఉగ్రనెట్‌వర్క్ బలపడుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదికలు ఆధారంగానే అప్రమత్తం అయిన దశలో ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఆత్మాహుతి దాడిగానే పరిగణిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు తమ నివేదికలో పొందుపరిచారు.అలాగే నిందితులు ఈ పేలుడు సామగ్రిని తీసుకెళుతుండగా ఆకస్మికంగా జరిగినదిగా ముందు అనుమానించారు. పేలుడు సామగ్రి భారీ ఎత్తున పట్టుబడటంతో మిలిటెంట్లు తమవద్ద ఉన్న సామగ్రిని మరోప్రాంతానికి తరలించేక్రమంలోనే ఈపేలుడు జరిగిందని నిర్ధారించారు. సమగ్రదర్యాప్తుకోసం ఎన్ఐఎకు అప్పగించడంతో మొత్తం బృందాలు రంగంలోకి దిగాయి. ఇదిలా ఉంటే మంగళవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనితో 12 మంది మృతులు 25 మందికిపైగా గాయపడినట్లు ఏజెన్సీలు తమ నివేదికలో తెలిపాయి. దీనికితోడు దర్యాప్తుచేపట్టిన ఏజెన్సీలతో హోంమంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. కర్తవ్యభవన్‌లోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఈసమావేశం జరిగింది. ఢిల్లీకమిషనర్ సతీష్ గోల్చా, ఎన్ఐఎ డైరెక్టర్‌జనరల్ సదానంద్ వసంత్, జమ్ముకాశ్మీర్ డిజిపి నళిన్‌ప్రభాత్ వర్చువల్‌గా హాజరుకాగా ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తన్‌కుమార్, ఎన్ఎస్‌జి డైరెక్టర్ జనరల్లు, ఫోరెన్సిక్ ఉన్నతాధికారులు, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్,ఈ సమీక్షకు హాజరయ్యారు. అంతేకాకుండా ఈసందర్భంగా సేకరించిన సిసిటివి ఫుటేజినికూడా సమీక్షలో వీక్షించి పార్కింగ్ ఏరియా ప్రాంతాన్ని మొత్తం తనిఖీ చేసారు. అయితే కారులో ఉన్నది ఒక్కడేనని భావిస్తున్నారు. ఆతడిని ఆత్మాహుతి దాడిగానే పరిగణించాల్సి ఉంటుందని హోంమంత్రికి వివరించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమీక్ష అనంతరం ఈ పేలుడు కేసును ఎన్ఐఎ దర్యాప్తునకు ఆదేశించినట్లు హోంమంత్రి ప్రకటించారు.

**పేలుడు వెనుక ప్రతి ఒక్కర్ని వేటాడతాం...అమిత్‌షా**

సుదీర్ఘ సమీక్ష జరిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ పేలుడు ఘటన వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ వేటాడాలని హోంమంత్రి ఆదేశించారు. ఢిల్లీతోపాటు సరిహద్దు రాష్ట్రాలు, ఉగ్రకదలికలున్న రాష్ట్రాల్లో భద్రతపై హోంమంత్రి రెండు పర్యాయాలు సమీక్షనిర్వహించారు. ఈ ఘటనలోప్రమేయం ఉన్న ఏఒక్కరినీ ఉపేక్షించేది లేదని, అందరిపైనా ఉక్కుపాదంమోపుతామని అమిత్‌షా వెల్లడించారు. ఎర్రకోట పేలుళ్లకేసు దర్యాప్తును వేగవంతంచేసిన చర్యల్లోభాగంగా పోలీసులు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసారు.



మంగళవారం గుంటూరులో గ్రామీణాభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులు అందజేస్తున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చిత్రంలో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

## లక్‌పతి దీదీలుగా 10 కోట్ల మంది

**మహిళా స్వావలంబనకు మరిన్ని కార్యక్రమాలు**

**యేడాదికి కనీసం లక్ష ఆదాయం వచ్చేలా చర్యలు**

**వాటర్‌షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సులో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**గుంటూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లక్‌పతి దీదీలుగా మార్చటానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లక్‌పతి దీదీల సంఖ్య పెంచటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్ షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో మంగళవారం జరిగింది. ఈ జాతీయ సదస్సులో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ >>2

## కల్తీ నెయ్యి బాగోతం.. వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

**15న విచారణకు వస్తానని వెల్లడి**



వైవి సుబ్బారెడ్డి

**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని విచారణ చేయడానికి సిబిఐ సిట్ సిద్ధమైంది. ఈ మేరకు ఆయనను సోమవారం నోటీసులు ఇచ్చిన సిట్‌బృందం 13వతేదీ గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. అయితే తాను 15వతేదీ శని వారం హాజరవుతానని సిట్‌కు సమాధాన మిచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు పాత్రధారులైన సరఫరాదారులు, వైవి పిఎ చిన్నఅప్పన్న, అజయ్ కుమార్‌ల రిమాండ్ రిపోర్టుల్లో ఆధారాల >>2

## మరో ఆరుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**చత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న కాల్పులు**

**చర్ల,నవంబర్ 11, ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విస్తృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది.నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురిమధ్య కాల్పులు జరి >>2



మంగళవారం మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

**రూ. 200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ**

**మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సిఎం చంద్రబాబు**

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం**

**విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. భారతరత్న మోలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితోవిద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీపెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టిడిపిదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత**

"2025-26 బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు >>2

## ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

**గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన వారందరికీ న్యాయం చేస్తాం**

**తొలగించిన పెన్షన్‌లు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తాం**

**72వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్**



మంగళవారం చెన్నూరికి చెందిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందించిన మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సమస్యలన్నింటి పరిష్కరించే దిశలో నిరంతరం ప్రభుత్వం కార్యచరణ నిర్వహిస్తుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ప్రజా దర్బార్‌లో ప్రజలనుంచి వచ్చే ప్రతి అర్జీని తాను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు.సంబంధిత అంశం పరిష్కారమయి లబ్దిదారు సంతృప్తి చెందితేనే తనకు సంతోషం అన్నారు.గత ప్రభుత్వంలో పలువురు లబ్దిదారులకు ఎంతో కష్టం కలిగించారని,వారందరికి తాము న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యానికి,దాష్టికాలకు గురయిన టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులకు జరిగిన అన్యాయానికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలుపరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. టిడిపి సానుభూతిపరుడిననే కక్షతో వైఎస్సార్సీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు >>2



ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ

## స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

**చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై నెల్లూరు వద్ద ఘోర ప్రమాదం**

**ముగ్గురు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు**

**నెల్లూరు క్రైమ్, నవంబరు 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగర శివార్లలో చెన్నై కోలకతా 45వ నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమాచారం మేరకు చెన్నై వైపు నుండి కావలి వైపుగా వెళుతున్న చేపల కంటైనర్ లారీ నెల్లూరు ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు క్రాస్‌చేస్తున్న ఒక మోటార్ సైకి >>2

**కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం : నలుగురు మృతి** 2లో

12-11P[illegible]g7exHMNWJQE.qxd:12-11P[illegible]g7exHMNWJQE.qxd 1/1/02 8:05 AM Page 1



## దుర్గమ్మవారి ఆలయానికి పటిష్ట భద్రత

- 14 నుండి రూ.500 టికెట్ నిలిపివేత
- దుర్గమ్మకి కంప్యూటర్ పరికరాల విరాళం

ఇంద్రకీలాద్రి, నవంబరు 11 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకు పటిష్ఠభద్రత కల్పించే దిశగా ఇఒ చర్యలు తీసుకున్నారు. మహామండపంలో మంగళవారం భద్రతా సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. దుర్గమ్మవారిని కార్తీకమాసం చివరిరోజుల్లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముందని, ఈ నేపథ్యంలో నవంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నాం 2.30 వరకు రూ.500 టికెట్ నిలిపివేస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అందరికి బంగారు వాకిలి నుండి మాత్రమే దర్శనం వుంటుందన్నారు.

### వేదోక్తంగా కార్తీకమాస పూజలు



దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఒ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఒ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

### కంప్యూటర్ పరికరాల విరాళం



దుర్గమ్మవారి ఆలయానికి మంగళవారం ముంబైకు చెందిన హరికృష్ణారెడ్డి,, కుటుంబ సభ్యులు రూ.3 లక్షల విలువైన కంప్యూటర్ పరికరాలను అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇచ్చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## పోక్సోకేసులో నిందితుడు అరెస్ట్

తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: బాలికకు మాయమాటలతో నమ్మించి లైంగికంగా ఇబ్బందిపెట్టిన నిందితుడు ఉపాధ్యాయుడుని పోక్సో కేసులో తిరుపతి పోలీసులు అరెస్ట్‌చేశారు. ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసే జలపతిరెడ్డి అదే పాఠశాలలో చదవుతున్న బాలికను మాయమాటలతో మూడేళ్ళుగా కలసి తిరుగుతున్నాడు. కూతురు మానసిక ప్రవర్తన, ఆమెలో మార్పులు గమనించిన తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన విషయాన్ని తెలిపింది. దీంతో షాక్‌కు గురైన తల్లి దండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం కేసు నమోదు చేశారు. నిందితుడ్ని అరెస్టు చేశారు.

## టిటిడి ఉద్యోగి పేరుతో మోసాలు
## నిందితుడు అరెస్టు

తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఉద్యోగి పేరుతో ఇంజనీరింగ్‌లో మజ్దూర్‌గా పనిచేసే శంకరయ్య దళారులతో కలసి భక్తులను మోసం చేశాడు. శ్రీవారి దర్శనాలు, వసతి కల్పిస్తామని, తోమాల, అర్చన సేవలు తీయిస్తానని నమ్మించాడు. యాత్రికుల నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేశాడు. పైగా తిరిగి ఇవ్వకపోగా దర్శనాలు చేయించలేదు. దీంతో భక్తులు పిర్యాదుతో పరారీలో ఉన్న శంకరయ్యను తిరుమల పోలీసులు అరెస్టుచేశారు. భక్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



## క్షతగాత్రులకు మంత్రి నారాయణ పరామర్శ

నెల్లూరు, నవంబరు 11 ప్రభాతవార్త-వైద్యం: నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు మృతిచెందగా, మరి కొంత మందికి తీవ్ర గాయాలైన సంఘటన విషాదాన్ని నెలకొల్పింది. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హుటాహుటిన మంగళవారం విజయవాడ నుండి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు. వారితో మంత్రి నారాయణ మాట్లాడి వివరాలు అడిగారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి సూచించారు. రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించి ధైర్యం చెప్పానన్నారు.

# కార్యకర్తే అధినేత



- పార్టీలో ప్రతీ ఒక్క కార్యకర్తకూ న్యాయం జరగాలి
- అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించాలి
- నెలాఖరులోగా అన్ని పార్టీ, నామినేటెడ్ పదవులూ భర్తీ చేస్తాం
- ఎమ్మెల్యేలతో జోనల్ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలి
- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

అమరావతి, నవంబరు 11 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలని, వారందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల్నయ ఎన్టీఆర్ భవన్ లో మంగళ వారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పార్టీకి కార్యకర్తే అధినేత అనే టీడీపీ విధానం పక్కాగా అమలు కావాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్తకు పార్టీలో ప్రాధాన్యం ఉండేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు తేల్చిచెప్పారు. అధికారంలో ఉన్నామనే నిరక్ష ్యం వద్దే వద్దని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసిగా పనిచేశారో, అంతకంటే ఎక్కువ పట్టుదలతో పనిచేసి కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికల వ్యూహారచన చేయాలని జోనల్ కోఆర్డినేటర్లకు ఆదేశాలు ఇచ్చారు. జనసేన, బీజేపీ ఎమ్మెల్యే లు ఉన్న చోట తెలుగుదేశం ఇంఛార్జ్‌ల సమ న్వయం ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి వెళ్లి పార్టీ వ్యవహారా లపై జోనల్ కోఆర్డినేటర్లు సమీక్షి ంచాలని సూ చించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు సమన్వ యం పెంచే బాధ్యత జోనల్ కోఆర్డినేటర్లదేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా గ్రీవెన్స్ నిర్వహించి, అర్జీలు తీసుకుని వారి స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వైసీపీ ఐదేళ్లలో పెట్టిన అక్రమ కేసులపై సమీక్షి ంచి చట్టపరంగా పరిష్కరిద్దామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామని లోకేష్ చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్లు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి నియోజకవర్గాలలో క్లస్టర్, బూత్, కుటుంబ సాధికారసారథులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పెన్షన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్‌లో తప్పనిసరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు. వీటన్నింటిపైనా జోనల్ బాధ్యులు ఇచ్చిన నివేదికలు అధి ష్టానం సమీక్షి స్తుందని తెలి పారు. ప్రమాద బీమా చెక్కులు తగిన సమయంలోనే బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని కోరారు. పార్టీ డైరెక్షన్‌లోనే ప్రతి నాయకుడు పనిచేసే విధంగా చూడాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్‌లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెల మూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## ఏపికి అదనపు నిధులు కేటాయించండి



**ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంసీ స్కీం కింద నిధులివ్వండి**


**కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి**

విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంసీ స్కీం కింద ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు గంటపాటు వీరి సమావేశమైయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్ తదితర అంశాలపై వీరిరువురు చర్చించారు. మొంథా తుపాన్ వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఇక మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సహకారించాలని చౌహాన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.695 కోట్లు ఇవ్వాలని ఆయనను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి రైతులకు ఇచ్చిన మద్దతు ధరలో కేంద్ర ప్రభుత్వ వాటాను సైతం విడుదల చేయాలన్నారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఇవ్వాల్సిన రూ.100 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. గుంటూరు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. అమరావతిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర పరంగా అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో ఆధునీక విధానంలో వ్యవసాయసాగుకు అనుగుణంగా అన్ని రాయితీలు, వాటర్ షేడ్ పథకాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం దిశకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఏపీలో పెద్ద ఆర్థిక వనరుగా వ్యవసాయం ఉందన్నారు. నూతన ప్రత్యామ్నయం పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. ఒక విజన్‌తో చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అంటూ చంద్రబాబును అభినందించారు.

## విస్తుగొలుపుతున్న పరకామణి చోరీ కేసు

- సిఐడికి దిమ్మతిరుగుతున్న అవినీతి బాగోతం
- చెన్నైలో రవికుమార్ ఆస్తులపై ఫోకస్





తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడు కొండలస్వామికి భక్తులు సమర్పించే కానుకలు పరకామణి లెక్కింపులో విదేశీ కరెన్సీ, నోట్లను చోరీ చేసిన కేసు సిఐడిని విస్తుగొలిపిస్తోంది. నిందితుడైన రవికుమార్ పరకామణి భవనంలో పర్యవేక్షణ చేసే డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, విజిలెన్స్ విభాగం అధికారులను మభ్యపెట్టి పెద్దజీయంగార్ అండతో ఆడిందే ఆట చేసిందే చోరీ అన్నట్లు ఎవరినీ లెక్కచేయ నితనంగా వ్యవహరించాడనేది సిఐడి అధికారులు తెలుసుకున్న విషయాలు. ఈ విషయాలతో ఎంత కాలంగా పరకామణిలో చోరీ చేస్తున్నాడనేది మాత్రం ఆరా తీస్తున్నారు. తిరుమలలో 2022 ఆగస్టు వరకు హుండీ కానుకల లెక్కింపు శ్రీవారి ఆలయంలోపల జరిగేది. అక్కడ ఏం జరుగుతోందనేది మరింత నిశితంగా కనిపెట్టేవారే లేకపోయారనేది అందిన సమాచారం. అదేగాక టిటిడి ఉద్యోగులు, శ్రీవారి పరకామణిసేవకులు ఆలయంలోపల పరకామణిలో లెక్కించి ఆ తరువాత మహాద్వారం గేట్‌నుండి వెలుపలకు వెళ్ళేవారు. సేవకులు కూడా బయోమెట్రిక్ ప్రవేశంలో ఆలయంలోపలకు చేరుకునేవారు. పైగా కొంత ఇరుకుగా ఉండే ఆలయంలో పరకామణి కేంద్రాన్ని 2022లో విశాలమైన వంద కోట్లు రూపాయలుపైగా దాత సహకారంతో నిర్మించిన భవనంలోకి ఆలయం వెలుపలకు మార్చారు. పరకామణి భవనం మార్చిన తరువాత అక్కడ నాణేల, కరెన్సీనోట్లు లెక్కింపు స్పష్టంగా తెలిసేలా సిసికెమెరాలు రికార్డు జరుగుతుంది. రోజువారీ దినచర్యల్లో భాగంగా పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ కూడా 2023 ఏప్రిల్‌లో విధులు ముగించుకుని తన పంచకు కుట్టించుకున్న రహస్య అరలాంటి జేబుల్లో విదేశీ కరెన్సీని దాచుకుని తనిఖీలు లేకుండా బయటకు వచ్చేసేవాడనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. ఇలా ఎంతకాలంగా కొన్ని వందల కోట్ల రూపాయలు చోరీచేసి ఆ సొమ్ముతో స్థిరాస్థులు, భవనాలు నిర్మించాడనేది కీలకంగా అందిన విషయాలు. అయితే 2023 ఏప్రిల్‌లో జరిగిన చోరీ కేసులో మాత్రమే విజిలెన్స్ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ పట్టుకోవడం జరిగింది. తదనంతరం పరిణామాలతో ఇప్పుడు ఈ కేసులో హైకోర్టు ఆదేశాలతో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో విచారణ సాగుతోంది. విచారణలో ఐదు టీమ్‌లు క్షేత్రస్థాయిలో విషయాలు సేకరించడం, దాని ఆధారంగా శ్రీవారి కానుకగా టిటిడికి ఇచ్చిన 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి అందించినా, వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి అయ్యన్నార్ మీడియాకు వెల్లడించడం తెలిసిందే. అయితే తిరుపతి, చెన్నై, కర్నాటక, హైదరాబాద్‌లో రవికుమార్ ఆస్తులు లెక్కించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కేసును రాజీచేసి అరెస్టు కాకుండా తప్పించిన గత టిటిడి బోర్డు పెద్దలు, పోలీసు అధికారులకు చర్యలు తప్పవనే భయం కలుగుతోంది. నిందితుడు రవి కుమార్‌కు సహకరించి వెన్నంటి ఉండి సూత్రధారులుగా సహకరించిన వారిని విచారణ చేసే దిశగా వేగవంతం చేస్తున్నారు. రవికుమార్ విషయంలో సహకరించిన గత విజిలెన్స్, గత టిటిడి పెద్దలు, గత పోలీస్ అధికారుల పాత్రను తేల్చనున్నారు. తదుపరి డిసెంబర్ 2 తరువాత అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందనేది తెలుస్తోంది.

## బీహార్‌లో రికార్డు పోలింగ్ 68.76 శాతం

- కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76 శాతం నమోదు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ముగిసిన పోలింగ్
- 14న బీహార్‌తోపాటు ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు




న్యూఢిల్లీ/పాట్నా, నవంబరు 11: బీహార్‌లో రికార్డు స్థాయిలో 68.76శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు నమైదన అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడమే కాకుండా మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశముందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రెండో దశ జరిగిన 20 జిల్లాలో కనీసం నాలుగు జిల్లాల్లో 70శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. కిషన్‌గంజ్ 76.26శాతం, కతిహార్ 75.23శాతం, పూర్ణియా 73.79శాతం, సుపాల్ 70.69శాతం నమోదైంది. మొదటి దశలోనూ అత్యధికంగా పోలింగ్ 64.46 శాతం నమోదైన విషయం తెలిసిందే. ఇది 2020లో నమోదైన 62.57శాతం కంటే 2.09శాతం ఎక్కువ. ఇది మొత్తంగా బీహార్‌లో రెండో దశ పోలింగ్ చెదురుముదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతం గా ముగిసింది. పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సాతామర్హి, మధుబాని, సుపాల్, అరారియా, కిషన్‌గంజ్, గయా తదితర జిల్లాలోని కొన్ని చోట్ల బిజెపి, ఆర్‌జెడి కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జెడియు అభ్యర్థి వాహనంపై ఆర్‌జెడి పార్టీ శ్రేణులు రాళ్ల రువ్వారు. దొంగ ఓట్లు వేస్తున్నారంటూ కాంగ్రెస్-బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదాలు చెలరేగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ స్థానాలకు మంగళశారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జమ్మూకాశ్మీర్ లోని బుద్గామ్‌లో 48శాతం పోలింగ్ నమోదు కాగా, నగ్రోటాలో 72శాతం నమోదైంది. రాజస్థాన్ లోని అంటా నియోజకవర్గంలో అత్యధికంగా 79.32శాతం పోలింగ్ నమోదైంది. ఒడిశాలోని నుపాడలో 75.39 శాతం, మిజోరంలోని డంపాలో 75.15 శాతం, జార్ఖండ్‌లోని ఘట్‌శిల్‌లో 73.88 శాతం, పంజాబ్‌లోని టర్న్‌టరన్‌లో 60.95 శాతం, తెలంగాణలోని జూబ్లీహిల్స్‌లో 47 శాతం పోలింగ్ నమోదైంది. బీహార్‌తోపాటు 8 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగనుంది.

## 39లక్షల మందికి కేన్సర్ స్క్రీనింగ్

**మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



సచివాలయం, నవంబరు 11 ప్రభాత వార్త: క్యాన్సర్ వా ్యధులను ప్రాథమిక దశలోనే గురి ్తంచేందుకు చేపట్టిన అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0 ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 39లక్షల మందికి స్క్రీ నింగ్ పరీక్షలు చేసి నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు జరుగు తున్నాయి. మగవారికి నోటి క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు జరిగాయి. పరీక్షలు చేయించుకున్న వారిలో బ్రెస్ట్ క్యాన్సర్ 9,963మంది, సర్వైకల్ క్యాన్సర్ 22,861 మంది మహిళలు అనుమానిత లక్షణాలు కలిగినవారు ఉన్నారు. నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు కలిగినవారు 26,639మంది ఉన్నారు. వీరిని మరోమారు ఆయా ప్రాంతాల పిహెచ్‌సి వైద్యులు పరీక్షలు చేసిన తర్వాత అవసరమైన వారిని ఆయా జిల్లాల్లోని బోధనాసుపత్రులకు పంపుతున్నారు. అక్కడి అంకాలజిస్టులు మరోమారు క్యాన్సర్ అనుమానిత కేసులను పరిశీలించిన అనంతరం వ్యాధి నిరా ్ధరణ చేస్తారు. తదనుగుణంగా చికిత్స మొదలవుతుంది. ఈ చికిత్స నిమిత్తం బోధనాసుపత్రుల్లో ప్రత్యేకంగా 222 నెంబర్‌తో ఓపి రూమ్ కేటాయించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.



## బ్లడ్‌టెస్ట్‌తో కేన్సర్ గుర్తింపు

**శాస్త్రవేత్తల అధ్యయనంలో అద్భుత ఫలితాలు**

న్యూఢిల్లీ, నవంబరు 11: క్యాన్సర్ మహమ్మారి ప్రపంచాన్ని భయపెడుతున్న తరుణంలో వైద్య రంగంలో ముఖ్యమైన పరిశోధనలు వెల్లడి అయ్యాయి. లక్షణాలు బయటపడక ముందే, కేవలం ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా అనేక రకాల క్యాన్సర్లను గుర్తించే సరికొత్త విధానం అందుబాటులోకి రాబోతోంది. ఈ లిక్విడ్ బయాప్సీ పరీక్ష ద్వారా, వ్యాధి ముదిరిపోయి నాలుగో దశకు చేరే కేసులను గణనీయంగా తగ్గించవచ్చని ఓ అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ప్రకారం, ఒక్క 2020 లోనే క్యాన్సర్ వల్ల కోటి మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రొమ్ము, గర్భాశయ, పెద్దప్రేగు వంటి కొన్ని క్యాన్సర్లకు మాత్రమే ప్రామాణిక స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. దీంతో 70 శాతానికి పైగా కొత్త క్యాన్సర్ కేసులు, లక్షణాలు ముదిరిన తర్వాతే బయటపడుతున్నాయి. దీనివల్ల చికిత్స కష్టమవడమే కాకుండా, ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. అయితే, ఒకే రక్త నమూనాతో పదుల సంఖ్యలో క్యాన్సర్లను గుర్తించే మల్టీక్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్ టెస్టులు ఈ పరిస్థితిని మార్చగలవని పరిశోధకులు చెబుతున్నారు. అమెరికన్ క్యాన్సర్ సొసైటీకి చెందిన క్యాన్సర్ అనే ప్రముఖ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. 'క్యాన్సర్‌గార్డ్' అనే టెస్టును ఉపయోగించి ఈ పరిశోధన చేశారు. అమెరికాలోని 50 లక్షల మంది ప్రజల 10 సంవత్సరాల డేటాను తీసుకుని, వారికి ఏటా ఈ రక్త పరీక్ష చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో సిమ్యులేషన్ ద్వారా అంచనా వేశారు.



ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు ధన్యవాదాలు తెలుపుతున్న శ్రీరామ

## దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటి సంచాలకుని మనబోతుల శ్రీరామ

**రాష్ట్రంలో వివిధ సంస్థలకు డైరెక్టర్ల నియామకం**

విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీ సంచాలకుని మనబోతుల శ్రీరామ నియమితులయ్యారు. మనబోతుల శ్రీరామ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సమయం నుంచి ఆ పార్టీలో ఉన్నారు. పలు పదవులు నిర్వహించారు. ఆయనను ప్రభుత్వం దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీ సంచాలకునిగా నియమించింది. నందిగామకు చెందిన మనబోతుల శ్రీరామ ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులు తెలిపారు. ఇక ప్రభుత్వం పలు కార్పొరేషన్లు, బోర్డులకు 122 మంది డైరెక్టర్లను నియమించింది. ఈ మేరకు జాబితా విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ నేతలకు ఇందులో ప్రాధాన్యత నిచ్చింది. ఏపీ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డుకు 13 మంది, లేబర్ వెల్ఫేర్ బోర్డుకు 11 మంది, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు 15, కళింగ కోమటి/ కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు 15, దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీకి 15, ముదలియర్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు 15 మందితో పాటు మరికొన్ని సంస్థల్లో డైరెక్టర్లను నియమించింది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు
## సిఐడి విచారణకు విజయ్ దేవరకొండ



హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా అనేక మందిని బలిగొన్న బెట్టింగ్ యాప్‌ల అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర నేర పరిశోధనా విభాగం సిఐడి తొలిసారిగా విచారణ చేబట్టింది. గత మార్చి నెల 31వ తేదీన బెట్టింగ్ యాప్‌లపై లోతుగా విచారణకు సిట్ ఏర్పాటువడం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి పంజాగుట్టతో పాటు మియాపూర్ పోలీసు స్టేషన్‌లలో సినీ తారలతో పాటు టివి నటులు, యాంకర్లపై కేసు లుండడం తెలిసిందే. వీరితో పాటు యాప్‌ల యజమానులపైనా కేసులు నమోదు చేయడం తెలిసిందే. కాగా కేసులు నమోదైన యాంకర్లు, నటులలో కొందరు విచారణకు హాజరు కాగా మరికొందరు సమయం కోరారు. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి సిట్ తన విచారణను 90 రోజుల్లో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను అందించాల్సి వుంటుం దని సర్కారు అప్పట్లో ఆదేశించగా దీనికి సంబంధించి ఇప్పటికీ విచారణ ఇంకా సాగుతూనే వుంది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా నెలన్నర క్రి తం సోదాలు చేబట్టిన సిఐడి కొన్ని ఆధారాలను సేకరించింది. కొందరికి నోటీసులు ఇచ్చింది. ఇదే క్రమంలో మంగళవారం నాడు సినీ నటుడు వి జయ్ దేవరకొండను గంటన్నర పాటు సిఐడి ఆర్థిక నేరాల విభాగం అధికారులు విచారించారు. విజయ్ దేవరకొండతో పాటు మరో నటుడు ప్రకాష్ రాజ్ కూడా హాజరు కావాల్సి వుండగా ఆయన వ్యక్తిగత పనుల కారణంగా రాలేదు. విచారణ సందర్భంగా విజయ్ దేవర కొండ తాను ప్రమోట్ చేసిన యాప్‌లు చట్టబద్ధమైనవేనని సిఐడి అధికారులకు చెప్పినట్లు తెలిసిది. ఇందులో కొన్ని యాప్‌లు తెలంగాణలో ఓపెన్ అవవని చెప్పినట్లు తెలిసింది. విజయ్ దేవరకొండ వాంగ్మూలం తీసుకున్న తరువాత అవసరం అయితే మరోసారి రావాలని సిఐడి అధికారులు అతన్ని కోరినట్లు తెలిసింది. కాగా ఈ యాప్‌లపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తుండడం విదితమే. ఇందులో భాగంగా విజయ్ దేవరకొండతోపాటు ప్రకాష్ రాజ్, రానా దగ్గుపాటి తదితరులను ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు

## సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదు

హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), నవంబరు 11, ప్రభాతవార్త: సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదైంది. ఫిల్మ్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్ నగర్ రోడ్ నంబర్ 7లో ఉన్న ఒక ఇంటిని బెల్లంకొండ సురేష్ అక్రమంగా ఆక్రమించారంటూ శివప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నానని, ఈ సమయంలో బెల్లంకొండ సురేష్ అనుచరులు ఇంటితాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారన్నారు. ఇంటిలోని సామగ్రిని, గోడలను ధ్వంసం చేశారు. ఆయన తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఈ విషయాన్ని గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై మాట్లాడ టానికి వెళ్లిన తమ సిబ్బందిని బెల్లంకొండ సురేష్ బెదరించారంటూ శివ ప్రసాద్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఉగ్ర'కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'



## ఢిల్లీ పేలుడుకు బాధ్యులుగా అనుమానిస్తున్న ముగ్గురు వైద్యులు ఆ వర్శిటీ వారే

### జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగం కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ పేరు మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో అనుమానితులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇ ందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్శిటీలో వైద్యులుగా పనిచేస్తున్న వారు కావడం గమనార్హం. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మ హమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఈ యూనివర్శిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయా రీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను నిలువ వుంచడం సంచలనం రేపింది. ఈ పేలుడు పదార్థంతో పాటు కొన్ని టై మర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హరియాణా పోలీసులు సోమవారం పట్టుకోవడం తెలిసిందే. ఇతనికి కాశ్మీర్‌కే చెందిన సహచర వైద్యుడు ఉమర్ మహమ్మద్ సహకరిస్తున్నట్లు తేలింది. వీరిద్దరికి తోడుగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ కూడా సహకరిస్తోందని పోలీసులు తేల్చారు. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగానికి షహీన్ షహీద్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తి ంచారు. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం మహిళలను రంగంలో దించుతున్నట్లు ప్ర కటించడం తెలిసిందే. ఇందులో ఆ సంస్థ అధినేత మసూద్ బంధువులు కూడా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే భారత్‌లో ఉగ్ర కార్యకలాపాలకు తొలిసారిగా ఒక మహిళను ఆ సంస్థ కమాండర్‌గా నియమించిందని పోలీసులు భావిస్తున్నాయి. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులను, పారా మిలటరీ సిబ్బందిని ఉగ్రవాదులుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీ త కాల వ్యవధిని నిర్ణయించుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శి టీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహ మ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఈ సందర్భంగానే తొలిసారిగా ఉగ్ర కుట్రలో వైద్యుల పాత్ర వెలుగు చూసింది. ఐఎస్ఐ ఉగ్ర వాదుల కుట్రలో ఇప్పటి వరకు వైద్యులు నేరుగా పాలుపంచుకున్న దాఖలాలు లేక పోవడం గమనా ర్హం. తాజాగా వెలుగు చూసిన కుట్రలో ఒక మహిళా వైద్యురాలితో పాటు ముగ్గురు వైద్యులు వుండడం, వీరంతా ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శిటీలో ఉద్యోగులు కావడంతో పోలీసులు, ఎన్ఐఎ అధికారులు అక్కడికి చేరుకుని అనుమానిత అధికారులను, వైద్యులు, ఇతర సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించ సాగారు.

**పేలుడు జరిగిన కారు ఢిల్లీలో ఎక్కడెక్కడ తిరిగిందంటే:** ఇదిలావుండగా ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుడుకు కారణమైన ఐ 20 కారు సోమవారం నాడు ఎక్కడెక్కడ తిరిగిందనే దానిపై పోలీసు లు మంగళవారం వివరాలు విడుదల చేశారు. ఉదయ ం ఎనిమిది గంటలకు ఢిల్లీ శివార్లలోని బదర్పూర్ టోల్ బూత్ నుంచి ఢిల్లీలోకి ఎంట్రీ ఇచ్చి ంది. మధ్యాహ్నాం 3.19 గంటలకు ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో వచ్చింది. సాయంత్రం 6.22 గంటలకు అక్కడి నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కారులో కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు ఉమర్ నబీ వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సాయంత్రం 6.52 గంట లకు మెట్రో స్టేషన్ సమీపంలో గల సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతూ భారీ శబ్దంతో పేలి పోయింది. ఈ పేలుడులో కారులో వున్న వ్యక్తితో పాటు మొత్తం 12 మంది మరణించారు. మృతుల్లో కారులో వున్న వ్యక్తి ఉమర్ నబీగా భావిస్తున్నారు. ఇతన్ని గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించా రు. కాగా ఈ కారు నంబర్‌ను హెచ్ఆర్ 26సిఈ 7674గా గుర్తించారు. కారులో వున్న వ్యక్తి పేలుడు జరిగే వరకు అందులోనే వున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఈ కారు అనేక చేతులు మారిందని తేలింది. మొదట ఈ కారును హరియాణాలోని గురుగ్రాంకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. దీని తరువాత అతను పంజాబ్‌లోని అంబాలకు చెందిన రషీద్ అనే వ్యక్తికి అమ్మగా అతను అమీర్‌కు అమ్మాడు. చివరగా కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన తారిక్ ఉమర్ చెంతకు ఈ కారుచేరింది. ఈ నేపథ్యంలో తారిక్, అమీర్, రషీద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## మహిళా రిజర్వేషన్ చట్టం అమలు

### కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం-2023 అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు తాజాగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలుపై తమ అభిప్రాయం తెలియజేయాలని ధర్మాసనం ఆదేశించింది మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్న, ఆర్.మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశంలో మహిళలు అతిపెద్ద మైనారిటీ అని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. త్వరలో నిర్వహించే డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా, 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శోభాగుప్త వాదనలు వినిపించారు.



## మతమార్పిడి నిరోధక చట్టాలపై

### అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 11:** మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఆమోదించిన మత మార్పిడి నిరోధక బిల్లులపై పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆయా పిటిషన్లను డిసెంబర్‌లో విచారణకు జాబితా చేయనున్నట్లు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాది.. చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సత్వరమే విచారణకు వచ్చేలా చూడాలని కోరారు. దాంతో సీజేఐ స్పందిస్తూ "అది సాధ్యం కాదు. తాను తీర్పులు రాయాలి. నవంబర్ 23న పదవీ విరమణ చేస్తున్నా" అని సిజెఐ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాలను వైఖరి ఏంటో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు రాయా రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అలాంటి చట్టాల అమలును నిలిపివేయాలని చేసిన అభ్యర్థనను సమాధానాలను సమాధానం విన్న తర్వాత పరిశీలిస్తామని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తర్వాత రాష్ట్రాలకు స్పందన చెప్పేందుకు నాలుగువారాల సమయం ఇచ్చింది. పిటి షనర్లు రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది.

# స్థానికంలోనూ ఎంవిఎ కూటమి సమష్టిపోటీ

## ఎంఎన్‌ఎస్‌తో అవగాహన చర్చకు రాలేదు

### సమన్వయకమిటీ నేతలు వెల్లడి

**ముంబయి, నవంబరు 11:** మహారాష్ట్రలోని స్థానిక సంస్థల్లో ఎన్నికలకుగాను శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌పార్టీ, థాకరే శివసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. ఇందుకోసం సమన్వయ కమిటీని కూడా ఏర్పాటుచేసుకున్నాయి. అయితే రాజ్‌థాకరే ఆద్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేతో కలిసి పోటీచేసే అంశంపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రతిపాదనలు, చర్చలు రాలేదని ఎంవిఎ నేతలు తెలిపారు. ఆప్రతిపాదన అంటూ వస్తే సమిష్టిగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్సీపి పవార్ యూనిట్ రాష్ట్ర చీఫ్ శశికాంత్ షిండే మాట్లాడుతూ ప్రస్తుతం ఈ మూడుపార్టీలు కలిసే పోటీలో ఉంటాయన్నారు. ఎంఎన్ఎస్ లేని ఈ సమావేశంలో అవగాహనతో పోటీపై చర్చించేందుకు ఎంఎన్ఎస్ ప్రాతినిధ్యం లేనం దున చర్చలు జరగలేదన్నారు. కాంగ్రెస్‌రాష్ట్ర చీఫ్ హార్షవర్ధన్ సప్కాల్, శివసేన థాకరే ఎమ్మెల్సీ అనిల్ పరబ్, షిండేలు సమావేశంలో చర్చలను మీడియాకు



వివరించారు. అ సమ న్వయ కమిటీలోనే అవసరమైన సమయాల్లో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కూడా స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికలను తాము సమిష్టిగా ఎదుర్కొంటామని తెలిపారు. ఎంవిఎ భాగస్వాము లంతా కూడా ఇప్పటివరకూ జరిగిన మేజర్ ఎన్నికల్లో కలిసే పోటీచేసాయని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అదే పోటీ ఉంటుందని తెలిపారు. ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే మరాఠ్వాడా వాదం, ఉత్తరభారతీయుల వలసలు పెరగడంపై వాడివేడి నిరసనలతో ఉన్నారు. ఈ దశలో ఎంఎన్ఎస్‌తోకలిస్తే ఎంతవరకూ ఎంవి ఎకు మేలు జరుగుతుందన్న చర్చలు వచ్చాయి. అయితే ముంబయి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సోలోగానే వెళుతుందని వడెట్టివార్ తెలిపారు. నాసిక్ పరంగా చూస్తే వారు ఎంఎన్ఎస్‌తో అవగాహనకు రావాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగానే ముందుకు వెళతామన్నారు. అయితే ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే నిర్వహించినసమావేశానికి వెళ్లిన నాసిక్ కాంగ్రెస్ నాయకులకు నోటీసులు జారీ చేసామని పార్టీ చీఫ్ సప్కాల్ స్పష్టం చేసారు.

# ఐఎఎస్ భర్త హింసిస్తున్నారంటూ ఐఎఎస్ భార్య ఫిర్యాదు

**జైపూర్, నవంబరు 11:** పెళ్లైన కొన్ని రోజులకే ఐఎఎస్ దంపతుల మధ్య కొట్లాటలు ప్రారంభం కావడంతో విసిగిపోయిన ఐఎఎస్ భార్య భర్తపై ఫిర్యాదులుచేసింది. ఇంతకీ భర్తకూడా ఐఎఎస్ కావడం గమనార్హం. భర్తపై గృహహింస కేసునమోదుచేయాలంటూ భర్త సీనియర్ ఐఎఎస్ అయిన అశీష్‌మోడీపై భార్య భారతీ దీక్షిత్ ఫిర్యాదుచేయడం ఐఎఎస్ వర్గాల్లో కలకలం రేపింది. ఐఏఎస్ అధికారి అయిన తన భర్త ఆశీష్ మోడీ తనపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఐఏఎస్ అధికారి అయన భార్య భారతీ దీక్షిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గృహహింస చట్టం కింద ఆయనపై కేసు పెట్టారు. పోలీసులు వివరాల ప్రకారం రాజస్థాన్ ప్రభుత్వ ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భారతి దీక్షిత్ భర్త వేధిస్తున్నాడంటూ జైపూర్ పోలీసులను



ఆశ్రయించారు. సామాజిక న్యాయం, సాధికారత విభాగంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తన భర్త వివాహం జరిగినప్పటి నుంచి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని, ఈ మధ్య వేధిం పులు తీవ్రమయ్యాయని భారతి దీక్షిత్ ఆరో పించారు. అత్తింటివారి నుంచి తన ప్రాణాలకు హాని ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తామిద్దరం 2014 బ్యాచ్‌కు చెందిన రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారులమని, అదే ఏడాది వివాహం జరిగిందని, అప్పటి నుంచి ఆశిష్ మోడీ తరచూ మద్యం సేవించి తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని ఆరోపించారు. ఆశీష్ మోడీకి పలువురు నేరస్థులతోనూ సంబంధాలున్నాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో వేధింపులు మరీ ఎక్కువయ్యాయని, గత నెలలో ఆశిష్ అతడి స్నేహితులతో కలిసి తనను ఓ ప్రభుత్వ వాహనంలో అపహరించి, చాలా గంటలపాటు నిర్బంధంలో ఉంచారని పేర్కొన్నారు. విడాకులకు అంగీకరించకపోతే తనను, తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. దాంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న అతడి కోసం గాలింపు చేపట్టారు.

# నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపులు

**చెన్నై, నవంబరు 11:** తమిళ చలనచిత్ర పరిశ్రమలోని అగ్రశ్రేణి నటులందరికీ ఇటీవల బాంబు బెదిరింపులు పెరిగిపోయాయి. ఇళ్లను బాంబులతో పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపు ఈమెయిల్స్ ఎక్కువగానే ఉన్నాయి. అగ్రనటులు కమల్‌హాసన్, ధనుష్, రజనీకాంత్ వంటి వారితోపాటు తాజాగా మరో అగ్రనటుడు విజయ్ ఇంటికిసైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో చెన్నైలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సత్యమూర్తి భవన్, ఈసీఆర్‌లో ఉన్న నటుడు అజిత్ కుమార్ నివాసం, ఈవీసీ ఫిలిమ్ సిటీ తదితర ప్రాంతాల్లో బాంబులు ఉన్నట్లు ఈరోజు డీజీపీ కార్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు అందాయి. సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగి ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో ఎటువంటి బాంబులు లేవని నిర్ధారించారు. ఇదివరకే ఎస్వీ శేఖర్, నటి రమ్యకృష్ణ ఇళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. సోమవారం నాడు నటి త్రిష నివాసం, ఈడీ డైరెక్టరేట్ కార్యాలయానికి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులకు పాల్పడుతున్నది ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగానే ఉంది

## నిరంతరం వైద్యులు పర్యవేక్షిస్తున్నారు

### భార్య హేమమాలిని, కుమార్తె ఇషాడియోల్ వెల్లడి

**ముంబయి, నవంబరు 11:** బాలివుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన ప్రచారాన్ని ఆయన భార్య ఎంపి హేమమాలినితోపాటు ధర్మేంద్ర కుమార్తె ఇషాడియోల్‌కూడా తీవ్రంగా ఖండించారు. తమ కుటుంబం చెప్పిన వివరాలను మాత్రమే ప్రసారంచేయాలని వారు విజ్ఞప్తి చేసారు. సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దని కోరారు. ప్రస్తుతం ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన క్షేమంగానే ఉన్నారని, ఆయనకు చికిత్స అందుతోందని నాన్న సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అందరికీ మా కృతజ్ఞతలు అని



వారిరువురు పేర్కొన్నారు. ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన వార్తలను భార్య హేమమలిని కూడా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వార్తలను ఎలా ప్రచారంచేస్తారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. 89 ఏళ్ల నటుడు ధర్మేంద్ర వయోభారం తో వచ్చిన సమస్యలపై ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన కంటికి కూడా శస్త్రచికిత్స చేయించు కున్నారు. ధర్మేంద్ర భార్య హేమమాలినితోపాటు కుమారుడు సన్నీ డియోల, బాబీ డియోల్, మనవళ్లు కరణ్, రాజ్‌వీర్‌డియోల్‌లు ఆసుపత్రికి వెళ్లి వైద్యులను వాకబుచేసారు. ధరమ్‌జీని వైద్యులు నిరంతర పర్యవేక్షణలో ఉంచారని అన్నారు.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు: యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యా నించారు. దీనివల్ల ఉన్నత విద్యావ్యవస్థకు మద్ద తుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇం టర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను' అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చే వారిని సగానికి తగ్గిస్తే అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే విదేశాల నుంచి వచ్చే వారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.




# 41రోజుల షట్‌డౌన్‌కు తెర

## నిధుల బిల్లును ఆమోదించిన సెనేట్

### యుఎస్‌లో ఇక యధావిధిగా కార్యకలాపాలు

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న సుదీర్ఘ ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరపడనుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను, ఫెడరల్ ఏజెన్సీల కార్యకలాపాలను స్తంభింపజేసిన షట్‌డౌన్‌ను ముగించేందుకు ఉద్దేశించిన కీలక నిధుల బిల్లును అమెరికా సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఆమోదం కోసం వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకంతో ఇది చట్టంగా మారుతుంది. ఈ చట్టంతో 2026 జనవరి వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అనేక ప్రధాన ఏజెన్సీలకు పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్‌లు కూడా కేటాయించడం జరుగుతుంది. షట్‌డౌన్ కారణంగా తాత్కాలికంగా విధులకు దూరమైన వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరడంతో పాటు వారికి రావలసిన జీతభత్యాలు కూడా అందనున్నాయి. తుది ఓటింగ్‌లో సెనేట్ 60 :40 ఓట్ల తేడాతో ఈ బిల్లును ఆమోదించింది. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 8 మంది డెమొక్రాట్లు బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ రాజీ ఒప్పందంలో భాగంగా డెమొక్రాట్లు డిమాండ్ చేస్తున్న ఆరోగ్య సంరక్షణ పన్ను ప్రయోజనాల పొడిగింపుపై డిసెంబర్ మధ్యలోగా ప్రత్యేక ఓటింగ్ నిర్వహిస్తామని రిపబ్లికన్లు హామీ ఇచ్చారు. అయితే, ఈ హామీ పట్ల డెమొక్రాటిక్ పార్టీలో కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ అంశాన్ని నేరుగా ఈ బిల్లులోనే చేర్చాలని వారు పట్టుబట్టారు. "ట్రంప్ ఆరోగ్య సంరక్షణ సంక్షోభం గురించి అమెరికా ప్రజలు ఇప్పుడు మేల్కొన్నారు. ఈ సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని మేము డిమాండ్ చేసినా, రిపబ్లికన్లు అంగుళం కూడా కదలలేదు. అందుకే అమెరికా ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైన ఈ రిపబ్లికన్ బిల్లుకు నేను మద్దతివ్వలేను" అని సెనేట్ మైనారిటీ లీడర్ చక్ షుమర్ ఓటింగ్‌కు ముందు వ్యాఖ్యానించారు. మరోవైపు హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ ఇప్పటికే చట్టసభ సభ్యులను వాషింగ్టన్‌కు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఈ వారం చివర్లో బిల్లుపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. హౌస్‌లో ఆమోదం లభించిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ దీనిపై సంతకం చేస్తారని రిపబ్లికన్ నేతలు తెలిపారు.యూఎస్ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన ఈషట్‌డౌన్ కారణంగా ఫెడరల్ సేవలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు విమాన ప్రయాణాలు, ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడిన విషయం తెలిసిందే.

# హెచ్ఆర్ పొరపాటుతో ఉద్యోగులందరికీ లే ఆఫ్ మెయిల్స్




**న్యూఢిల్లీ, నవంబరు 11:** ప్రస్తుతం అంతటా లేఆఫ్‌ల కలకలం రేగుతున్న తరుణంలో, ఓ కంపెనీ హెచ్ఆర్ విభాగం చేసిన చిన్న పొరపాటు పెద్ద గందరగోళానికి దారితీసింది. కొత్త ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తూ, ఏకంగా కంపెనీ సీఈఓ సహా ఉద్యోగులందరికీ ఉద్యోగం నుంచి తొలగిస్తున్నాం అంటూ ఈమెయిల్స్ పంపింది. ఈ ఘటన ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనలకు కారణం కాగా, సోషల్ మీడియాలో మాత్రం నవ్వులు పూయిస్తోంది. ఓ కంపెనీలో ఉద్యోగుల రాజీనామా లేదా తొలగింపు ప్రక్రియను సులభతరం చేసేందుకు హెచ్ఆర్ విభాగం కొత్త ఆఫ్‌బోర్డింగ్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తోంది. అయితే, సిస్టమ్‌ను టెస్ట్ మోడ్ నుంచి లైవ్ మోడ్‌కు మార్చి, తిరిగి మార్చడం మర్చిపోయారు. దీంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులకు వెంటనే అమలులోకి వచ్చేలా ఇదే మీ చివరి పని దినం అనే సందేశంతో ఈమెయిల్స్ వెళ్లాయి. ఈ ఊహించని మెయిల్‌తో ఉద్యోగులంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఓ మేనేజర్ అయితే, నేను నా వస్తువులు సర్దుకోవడం ప్రారంభించాలా అని సరదాగా రిప్లై ఇచ్చారు. ఈ ఘటనను ఓ ఉద్యోగి రెడ్డిట్‌లో పోస్ట్ చేయడంతో విషయం వైరల్‌గా మారింది. గందరగోళాన్ని గమనించిన ఐటీ విభాగం వెంటనే రంగంలోకి దిగింది. ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదు. దయచేసి మీ బ్యాడ్జ్‌లను తిరిగి ఇవ్వకండి అంటూ అత్యవసర సందేశం పంపింది. హెచ్ఆర్ విభాగం కూడా తమ పొరపాటును అంగీకరిస్తూ, ఆటోమేషన్ టూల్ వల్ల ఇది జరిగిందని, కంగారు పడవద్దని ఉద్యో గులకు స్పష్టం చేసింది. ఇలాంటి సమయంలో నన్ను తొలగిస్తే, మూడు నెలల జీతం వస్తుంది, వెంటనే పని మానేయవచ్చు. అదృష్టం అంటే ఇదే అని కొందరు, నన్ను ఉద్యోగం నుంచి తీసేంత తెలివితక్కువ కంపెనీలో నేను పనిచే యాలనుకోను అంటూ మరికొందరు స్పందిం చారు. మొత్తానికి, ఈ హెచ్ఆర్ పొరపాటు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## సంక్షిప్తంగా..

### పుతిన్ భారత్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



**మాస్కో, నవంబరు 11:** రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి క్రెమ్లిన్ ముమ్మ రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీని గురించి ప్రశ్నించగా కుదుర్చు కోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

### బిలియన్ డాలర్లు చెల్లించండి: బిబిసికి ట్రంప్ లేఖ

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంలో బిబిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకు గాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు బిబిసికి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బిబిసికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్త లు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వైరల్‌గా మారా యన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు.



### హాంగేరి రచయిత డేవిడ్‌సాలేకు బుకర్ ప్రైజ్



**లండన్, నవంబరు 11:** హాంగేరికి చెందిన బ్రిటీష్ రచయిత డేవిడ్ సాలే 2025 బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఫ్లెష్ అనే నవలకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. లండన్‌లో సోమవారం రాత్రి బుకర్ ప్రైజ్ వేడుక జరిగింది. భారతీయు రచయిత కిరణ్ దేశాయ్ రాసిన ద లోన్లీనెస్ ఆఫ్ సోనియా అండ్ సన్నీ నవల తీవ్ర పోటీ ఇచ్చింది. కానీ చివరకు డేవిడ్ రాసిన నవలకు అవార్డు దక్కింది. 51 యేళ్ల డేవిడ్ సాలేకు సుమారు 50 వేల పౌండ్ల నగదు పురస్కారం అందజేశారు. గత యేడాది విన్నర్ సమంతా హార్వే చేతుల మీదుగా ట్రోఫీని బహూకరించారు. కిరణ్ దేశాయ్ రెండోసారి ఈ అవార్డు కోసం పోటీ పడ్డారు. 2006లో రాసిన ద ఇన్‌హెరిటెన్స్ ఆఫ్ లాస్ నవలకు ఆమెకు బుకర్ ప్రైజ్ వచ్చింది. అయితే ఈసారి కూడా ఆ అవార్డు కోసం ఆమె తీవ్రంగా పోటీపడ్డారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A
ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
విశాఖపట్నం బ్రాంచి : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, ఎలైట్ సోలీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003.

[illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారు(లు)/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేది (B) | స్వాధీనత తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్(H) | తనిఖీ తేదీ మరియు సమయం(I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన ఋణభారాలు (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0722/1008437, B.O.: విశాఖపట్నం, మహమ్మద్ షాదాబ్ / జెబా పర్వీన్/ జేబా పర్వీన్/అర్జున్ కంచిపాటి | రూ. 2267660.80 07.03.2025 తేది నాటికి | భౌతికంగా స్వాధీనం | ప్లాట్ నెం. 21, LP No. 40 2016, Sy No. 230 1p మరియు 230 3p, పరాహా నగర్ ఫేజ్ II, ఇష్ట కామేశ్వరి అమ్మవారి ఆలయం దగ్గర, సారిక గ్రామం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-535001. | రూ. 2218000 | రూ. 221800 | 28-11-2025 | రూ. 10000 | 18.11.2025, ఉ.11 గం.నుండి సా.5గం. | 29.11.2025 మ.02 గం.నుండి మ.3గం. | తెలియదు |

[illegible] 9948562888/9703801419/7428193765 లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము : విశాఖపట్నం, తేది : 12.11.2025 సం/- అధీకృత అధికారి, M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

12-11Pg6exHMNWJQE.qxd:12-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:58 AM Page 1



# నేడు రాయచోటి నియోజకవర్గంలో సిఎం పర్యటన

**కడప, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాయచోటి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సొంత మండలం చిన్నమండెం మండలంలో ఆయన పర్యటిస్తారు. ఉండవల్లి లోని నివాసం నుంచి ఉదయం 9.10 గంటలకు బయలుదేరి 10:40 గంటలకు దేవగుడి పల్లెలో ఏర్పాటుచేసిన హెలి పాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం ఇదే గ్రామంలో గృహప్రవేశాలలో సీఎం పాల్గొం టారు. 11:50 గంటలకు చిన్నమండెం లోని ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. ప్రజా వేదిక సభలో ప్రజలతో మాట్లాడి ప్రజల నుంచి ఫిర్యా దులు స్వీకరిస్తారు. పీఎంఏవైహెచ్2 కింద పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేస్తారు.తర్వాత 2.30 గంటలకు పార్టీ క్యాడర్ తో సమావేశమవుతారు. నాలుగు గంటలకు సమావేశం ముగుస్తుంది. 4.10 నిమి షాలకు బయలుదేరి 4:25 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప నుంచి సీఎం వైజాగ్‌కు బయలుదేరి వెళ్తారు. సీఎం పర్యటన ఏర్పడను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.

# రాష్ట్రంలో ఒకేసారి 3లక్షల గృహ ప్రవేశాలు

## 17నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగిస్తున్న కూటమి ప్రభుత్వం

## అన్నమయ్య జిల్లా నుండి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**సచివాలయం,నవంబరు 11,ప్రభాతవార్త:** ఎన్ని కల మ్యానిఫెస్టో అమల్లో బాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేరుస్తుంది. అందరికీ ఇళ్ళు పధకంలో భాగంగా రాష్ట్రంలోని సొంతిల్లు లేని పేదలకు ఇళ్ళు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చారు.ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోనికి వచ్చిన 17నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 3ఇళ్ళ నిరా ్మణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది.నిరా ్మణం పూర్తి చేసిన ఇళ్ళలో ఒకేమారు లబ్దిదారులు గృహప్రవేశాలు చేయ నున్నారు.బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3లక్షల ఇళ్ళల్లో లబ్ధిదారుల గృహ ప్రవేశాలు జరగను న్నాయి.అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొనడం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్ళను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించనున్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన,బిఎల్సీ కింద నిర్మించిన 2,28,034ఇళ్ళు, పిఎంఎవై గ్రామీణ్ కింద 65,292ఇళ్ళు,పిఎంఎవై జన్మన్ పధకం కింద మరో 6,866ఇళ్ళలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు.మొత్తంగా 3,00,192 ఇళ ్ళకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరగనున్నాయి.ప్రభుత ్వం అమలుచేస్తున్న ఇసుక విధానం ద్వారా దాదాపు ఉచిత ఇసుక విధానంతో దాదాపు 20టన్నుల ఇసుక ఉచితంగా పొందేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది.

**పేదలకు గూడు కల్పించడమ కూటమి ప్రభుత్వ ప్రాధాన్య:** 2014తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసింది.ప్రస్తుతం అధికారంలోనికి వచ్చిన 17నెలల కాలంలోనే 3లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయ్యాయి.గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది.4.73లక్షల ఇళ్ళు రద్దు చేసింది.2.73లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సి న మొత్తాన్ని బకాయి పెట్టింది.గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ళ నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించింది.ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్ళనే కాకుండా..మరిన్ని ఇళ్ళను త్వరి తగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.3లక్షల ఇళ్ళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయా జిల్లాల నుంచి మంత్రులు ప్రజాప్రతినిధులు కూడా ఈ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# తిరుమల సమాచారం

## రండయ్యా.. రండి తీస్కోండి

### కాస్త వెనక్కు వెళితే వీడియో బాగావస్తుంది

### వెలుపల మీడియాతో ధర్మారెడ్డి చిట్‌చాట్



**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి కల్తీనెయ్యి బాగోతంలో సిట్ విచారణకు మంగళవారం ఉదయం తిరుపతి అలిపిరిలోని సిట్ తాత్కాలిక కార్యాలయానికి మాజీ టిటిడి ఇఒఎవి ధర్మారెడ్డి హాజరయ్యారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు లోపలే ఉన్న ఆయన భోజనవిరామసమయంలో సిట్ కార్యాలయం నుండి వెలుపలకు వచ్చారు. అక్కడే అప్పటివరకు నిరీక్షిస్తున్న మీడియాకెమెరామెన్‌లు ఆయనను చిత్రీకరించేందుకు ముందుకు కదిలారు. అప్పటికే ఆయన కారు ఎక్కి వెళ్ళబోతే ఆయనను చుట్టుముట్టారు. అప్పుడే అక్కడే ఆయన హుందాగా కారు నుండి దిగి రాండయ్యా..రండి తీస్కోండి. లోగోలతో మైక్‌లు ,కెమెరాలు పెట్టడంతో అయ్యా కాస్త వెనక్కి వెళ్ళండి వీడియో బాగా వస్తుంది ఇప్పుడు ఓకేనా ఇక వీడియో తీస్కోండి అయ్యా నాకేమీ ఇబ్బంది లేదు అని ధర్మారెడ్డి మీడియా ప్రతినిధులతో చెప్పారు. అక్కడ హడావిడి లేకుండా ఆయన ముందుకు కదిలారు.



## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు.మంగళవారం ఉదయం సిఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శి కార్తికేయమిశ్ర, నటుడు విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, ఎంవి నరసింహారావు ఆలయం లోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'సిట్'ముందుకు కల్తీనెయ్యి సూత్రధారులు

## అంతా ధర్మకర్తలమండలి ఆదేశాల మేరకేనని చెప్పిన మాజీ ఇఒ

## ధర్మారెడ్డిని సుదీర్ఘంగా విచారించిన అధికారులు

### 15న మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో 2020-24 మధ్యకాలంలో కల్తీనెయ్యి సరఫరా, ఉపయోగిం చారనే కేసులో సిబిఐ సిట్ విచారణకు మం గళవారం మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజ రయ్యారు. ఉదయం 11గంటల సమయంలో ఓ ప్రైవేట్‌కారులో అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణంలోని సిట్ తాత్కాలిక కార్యాలయం చేరుకున్నారు.కారులోంచి దిగిన ధర్మారెడ్డి మీడియా కంటపడకుండా సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 1.30గంటల వరకు సిట్ డిఐజి మురళీరంభ పలు ప్రశ్నలు సంధించి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. 2019వ సంవత్సరంలో రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కేంద్రసర్వీసుల నుండి ధర్మారెడ్డిని టిటిడి అదనపు ఇఒగా డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వసపాత్రుడుగా మెలగడంతో కొంతకాలానికి టిటిడి ఇఒగా కూడా ఈయనకే బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇఒగా పనిచేసిన హయాంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా జగన్ బాబాయి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా జంబో పాలకమండలి కొనసాగింది. ఆ కాలంలో



తిరుమలకు 2020 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు,వాటికి నెయ్యి సరఫరాకు సామర్థ్యం ఉందా, ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు ధర్మారెడ్డిని అడిగి సమా ధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి సరఫరా జరిగినా, లడ్డూల నాణ్యత లేదని, ఒకరకమైన వాసన వస్తోందని అప్పట్లోనే భక్తుల నుండి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే అంతా నాణ్యతతోనే తయారైందని తెలిపినట్లు ,కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించి లడ్డూలను తయా రుచేశామని సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. ఈ వివరాలన్నీ సిట్ వీడియోరికార్డు చేసినట్లు ఉంది. అదేగాక పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసర ఫరాకు టెండర్లు చేజిక్కించుకున్న సంస్థలకు బదులు నెయ్యి కాంట్రాక్టర్ల స్థానంలో ఇతరులు సరఫరా చేసినా ఎందుకు ప్రశ్నించలేకపో యారనేది సిట్ కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది.తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీ నుండి నాణ్యత నెయ్యి వచ్చిందా లేదా ఎందుకు తనిఖీ చేయించలేదనే కోణంలో సిట్ వివరాలు రాబట్టింది. ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో ,లడ్డూతయారీలో నెయ్యి,ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష నాణ్యత ఉన్న వాటిని ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నానే వివరాలు సిట్ రాబట్టింది. నెయ్యినాణ్యతలేదని దీనివల్లే ఐదేళ్ళు లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా పోటు వైష్ణవబ్రాహ్మణులు సమాచారం కూడా ధర్మారెడ్డిముందు వుంచారు.కొన్నిటికీ సమా ధానాలు దాటవేశారని తెలుస్తోంది.మీ హయాం లో 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరా చేసిన సంస్థలు,వారు చేసిన కల్తీ బాగోతం వివరాలను కొన్ని ఆధారాలతో చూపి సమాధానాలు రాబట్టారని తెలుస్తోంది.

ఇప్పటికే పలువురు పాత్రధారుల రిమాండ్ రిపోర్టు మేరకు ఉన్న సమాచారంతో సిట్ విచారణ చేయడం చివరకు టిటిడిలో బోర్డునే (పాలకమండలి)సుప్రీమ్ అని, బోర్డు చెప్పినట్లు చేయడం అధికారుల బాధ్యత అని సిట్‌కు పూర్వ ఇఒ ధర్మారెడ్డి సమాధానాలు ఇవ్వడంతో కొంత ఆశ్చర్యంచెందారు. అయితే ఈ కల్తీనెయ్యి వ్యవహారంపై మరికొంత సమాచారం రెండవరోజు నేడు కూడా ధర్మారెడ్డిని విచారణ చేసే అవకాశం ఉందని తెలిసింది. మరీ నేడు ఆయన నుండి ఎలాంటి సమాచారం సేకరిం చనుంది, తదుపరి చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠరేపుతోంది. ఇదే కల్తీనెయ్యి కేసులో 13వతేదీ గురువారం విచారణకు రావాలని సిట్ అధికారులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి నోటీసులివ్వడం సంచలనంగా మారింది. కానీ నోటీసులందుకున్న ఆయన 15వతేదీ శనివారం విచారణకు వస్తానని సమాధానమిచ్చారు.

# గోదావరి పుష్కరాలు-2027 కోసం కార్యదర్శుల బృందం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలు- 2027 కోసం కార్య దర్శుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 11శాఖల కార్యదర్శులతో ఈ కమి టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. దేవాదాయ, జలవనరుల, హోమ్, పుర పాలక, రెవెన్యూ, పర్యాటక, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, పంచాయతీరాజ్, ఇంధన, ఆర్థికశాఖ కార్యదర్శులు ఈ కమిటీలో ఉంటారని వెల్లడించింది. మంత్రుల బృందం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, రాబోయే గోదా వరి పుష్క రాలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహిం చడానికి వీరు విధానాలు, వ్యూహాలు రూపొం దిస్తారని తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌ను గోదావరి పుష్కరాలకు ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సిఎస్ విజయా నంద్ ఉత్తర్వులిచ్చారు.

# విపత్తుల బాధితులను ఆదుకునేందుకు యువ ఆపద మిత్ర

**విజయవాడ, నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం యువ ఆపదమిత్ర పథకం ప్రారంభించిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విపత్తులు సంభవించిన సందర్భాల్లో సహాయం అందించడం, ప్రథమ చికిత్స అందించడంతోపాటు వెంటనే రక్షణ చర్యలు చేపట్టేలా సామర్థ్యాలను పెంపొందిం చడమే యువ ఆపదమిత్ర పథకం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఐదు రాష్ట్రాలకు చెందిన వాలంటీర్లకు 'యువ ఆపదమిత్ర పథకం' ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిం దన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 52 మంది వాలంటీర్లను గుర్తించి వారికి 21 రోజులు శిక్షణ ఇచ్చారని తెలిపారు. వాలంటీర్లు విపత్తుల సమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీస్, అగ్నిమాపక దళాలకు అండగా నిలిచేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# టెన్త్ పరీక్షల ఫీజుల చెల్లింపు తుది గడవు 25

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపుల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డివిడుదల చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13 నుంచి పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఫీజు చెల్లిం చవచ్చనన్నారు. రెగ్యులర్ విద్యార్థుల తోపాటు గతంలో పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు కూడా ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 25వ తేదీ వరకు ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. రూ.50 ఆలస్య రుసుముతో నవంబరు 26 నుంచి డిసెంబరు 3 వరకు ఫీజు చెల్లించడానికి అవ కాశం కల్పించారు. రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 4 నుంచి 10 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 11 నుంచి 15 వరకు ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే తాము చదువుతున్న పాఠశాలల్లోని ప్రిన్సిపల్‌లకు ఫీజు రుసుమును చెల్లించాలని పరీక్షల డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి సూచించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు ముందుగానే ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. ఇక గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు పరీక్ష రాయాలనుకుంటే రూ.125 చెల్లించాలి. ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు అయితే రూ.110 చెల్లించాలి. ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలి. అలాగే వయసు నిర్ధారణ రుసుము కింద రూ.300 చెల్లించాల్సి ఉంటుంది.ఒకవేళ పైన పేర్కొ న్న గడువు తేదీల్లో ఏవైనా ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటిస్తే తర్వాతి పని దినాన్ని గడువు తేదీగా పరిగణించనున్నారు. విద్యార్థులు చెల్లించిన ఫీజును అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రధాన ఉపా ధ్యాయులు పాఠశాల లాగిన్ ద్వారా చెల్లించాల న్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వరకు నిర్వ హించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే త్వరలోనే టైం టేబుల్ కూడా విడుదల చేయనున్నారు.

## సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు


# ప్రత్యేక బోర్డు అవసరం: డిసిఎం పవన్ కల్యాణ్

## తిరుపతి లడ్డూను స్వీట్‌గా భావించకూడదు

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అనేది ఉంటే కొన్ని అరాచకాలను అదుపు చేయగలమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక



గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. 'పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి' అంటూ ట్వీట్ చేశారు.



చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం

**చింతలపూడి/ఏలూరు, నవంబర్, 11: ప్రభాతవార్త** ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చింతలపూడిలో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటల లోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామ న్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించా మన్నారు. ఇందుకోసం 16 వేల మంది సిబ్బందిని నియ మిం చామన్నారు. ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిసిబి మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రభృతులు పాల్గొన్నారు. పోతేపల్లిలో 208 కోట్ల రూపాయలతో ఏర్పా టుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌ను పనుల ను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యు వల్‌గా శంఖుస్థాపన చేయగా, ద్వారకా తిరుమల మం డలం సిహెచ్. పోతేపల్లిలో గోద్రేజ్ ఆగ్రోవెట్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు.



# పెత్తందారులకు ప్రయోజనం కోసమే అసైన్డ్ చట్టాన్ని సవరించారు

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** పెత్తందారులకు ప్రయోజనం లభించే విధంగా ఏపీ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విమర్శించింది. దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దోడ్డిదారిన 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికే ఈ సవరణ అని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. ఆక్ర మణకు గురైన 13 లక్షల అసైన్డ్ భూములను 99 ఏళ్లపాటు పెద్దలకు కట్టబెట్టేందుకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెం టనే ఉపసంహరిం చుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## 10లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా , అన్ని మోలిక సదుపాయాలు కల్పించాలి: మంత్రి అనగాని

**శ్రీసత్యసాయి జిల్లా , నవంబరు10 ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేసే విధంగా అధికారు లందరు సమన్వయంతో కృషి చేయాలని మంత్రుల కమిటీ ఛైర్మన్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రుల కమిటీ ఛైర్మన్ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి ప్రత్యేక వాహన శ్రేణిలో శాంతిభవన్ చేరుకున్నారు. శాంతిభవన్లో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, స్థానిక శాసన సభ్యురాలు పల్లెసింధూరరెడ్డి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్, ప్రత్యేక ప్రధానకార్యదర్శిలు కృష్ణ బాబు, అజయ్ జైన్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పి సతీష్ కుమార్, డిఐజి షిమోషి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

లతో శాంతిభవన్లో శత జయంతి ఉత్సవాలపై సమీక్షించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లతో పాటు పట్టణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సి న చర్యలు, ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తున్న పనులపై ట్రస్టు ప్రతినిధులతో దాదాపు గంట సేపు చర్చించారు.అనంతరం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో అంత తిరిగి పరిశీలించారు. అనంతరం సాయి ఆరామంలో విలేకరులతో మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని కార్యక్రమాలకు ప్రధానిమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, లతోపాటు ముఖ్యమంత్రులు రాష్ట్ర గవర్నర్లు, కేంద్ర,రాష్ట్ర మంత్రులతో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు శతజయంతి ఉత్సవాలలో పాల్గొన్న నున్నందున వారికి వసతి ఏర్పాట్లతో పాటు భద్రతను కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుండి దాదాపుగా 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేయడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అన్ని మోలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 13 నుండి 17 వ తేదీ వరకు ప్రతిరోజు 40 వేల మంది భక్తులు పుట్టపర్తికి రానున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 17 నుండి 23 వరకు రోజుకు లక్షల మంది భగవాన్ బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్నట్లు అంచనా కలదన్నారు. 19వ తేదీ హిల్ వ్యూ స్టేడియంలో జరిగే ప్రధాని మోడీ సభలో దాదాపు రెండున్నర గంటలపాటు గడపనున్నారన్నారు.

# కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్ వేధింపులపై డిజిపికి నోటీసు

## నెలలోగా నివేదిక పంపాలని ఆదేశాలు

**రాజంపేట, నవంబరు 11 ప్రభాతవార్త:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, మరికొందరు పోలీసు అధికారులు తమను వేధిస్తున్నారంటూ టి. సుధా మాధురి అనే మహిళ జాతీయ ఎస్సీ కమిషన్ చేసిన ఫిర్యాదు (ఏపీ సిఆర్/బిఇ/ ఎపి/2025/314043) మేరకు సమగ్ర నివేదిక పంపాలని కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేశారు. పోలీసులు నిర్బంధించి తమ చేత బలవంతంగా తానా మాజీ అధ్యక్షుడు వేముల సతీష్‌కు అనుకూలంగా వీడియో రికార్డు చేయించారని సుధా మాధురి ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజంపేట టౌన్ సీఐ నాగార్జున, టౌన్ ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ళు, ఓబులవారిపల్లె ట్రైనీ మహిళా ఎస్సై పై ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త మీద కేసు రిజిస్టర్ అయితే తనని కూడా పోలీసులునిర్బంధించారనీ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

# కారుణ్య మరణానికి అనుమతించాలని ఎలా కోరుతారు?

## న్యాయవాదిపై ఏపీ హైకోర్టు అసహనం

**విజయవాడ,నవంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం రాయపూడి గ్రామానికి చెందిన 90 ఏళ్ళ వృద్ధురాలు నెల్లూరి శేషగిరిమ్మ,ఆమె కుమార్తె వెంకాయమ్మ మనవరాలు శ్యామలల కారుణ్య మరణానికి అనుమతించాలంటూ వారి తరపున న్యాయవాది వ్యాజ్యంలో పేర్కొనడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. కోర్టులు అలాంటి అభ్యర్థనలను అనుమతించవని మీకు తెలుసుకదా? అని ప్రశ్నించింది. ఒకవేల పిటీషనర్లు ఒత్తిడి చేసి ఉంటే వ్యాజ్యం దాఖలు చేసేందుకు మీరు నిరాకరించి ఉండాల్సి ందని పిటీషనర్ల తరపు న్యాయవాదిని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. ప్రచారం కోసం న్యాయస్థానాలను వేదికగా వినియోగించుకోవద్దని తేల్చి చెప్పింది.

# న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడి(ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఈసీ)గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ నియ మితులయ్యారు. మంగళవారం ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారంగా ప్రకటించింది.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది.



## విద్యార్థులకు మహిళా ఎంపి నజరానా

ఎస్ఎస్ఎల్సీలో టాపర్లుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులకు 'దిల్లీ టూరి'న బహుమతి ఇచ్చారు ఎంపీ ప్రభ మల్లికార్జున్. అయితే ఆమె ప్రత్యేకంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి వారినే ఎంపిక చేసుకున్నారు. 'గ్రామీణ విద్యార్థులు చాలామంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు ఎక్కువగా ఉంటారు. అయినా ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివితేనే సాధించగ వాటిలో చేరుతుంటారు. దీన్నే మార్చాలి. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న ఉద్దేశంతో దీన్ని ప్రారంభించా. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున విద్యార్థుల్లోనూ గెలవాలన్న కోరిక రగల్చాలి. వాళ్లలో సాధించగలరన్న నమ్మకాన్ని పెంచాలన్నదే నా ప్రయత్నంఖి అంటారు ప్రభ. ఇందుకోగా దేవనగరి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ఎంచుకుంటారు ఆమె పర్యటనలో భాగంగా విద్యార్థుల ఇండియా గేట్, కుతుబ్ మీనార్, ఎర్రకోట... వంటి చారిత్రక ప్రదేశాలన్నీ పర్యటిస్తారు. వీళ్ల ప్రయాణం, బస, ఆహార ఖర్చులన్నీ ప్రభ స్వయంగా భరిస్తున్నారట. డబ్బులను బహుమతిగా ఇస్తే ఖర్చు అవుతుంది. కానీ టూర్ రూపంలో వచ్చిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పైగా వీళ్లను చూసి ప్రస్తుత బ్యాచ్ విద్యార్థులూ పొందుతారు. బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానుప్రభా మల్లికార్జున్.

## గమ్యానికి గమకం

**ఇహపరాలకు సంబంధించిన** విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం. సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం.

## సీజన్ మారితే ఆరోగ్య సమస్యలు

**కాలం మారినప్పుడల్లా... అనారోగ్య సమస్యలు బాధిస్తుంటాయి. అవి దూరం ఉండాలంటే... మనమూ అందుకు తగ్గట్లు జీవనశైలిలో, తీసుకునే ఆహారం పద్ధా మార్పులు చేసుకోవాలి.**

మారిన వాతావరణ పరిస్థితులకు తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తేలిగ్గా అరిగే పదార్థాలను ఎంచుకోవాలి. సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. ముందుగా ప్రభావితం అయ్యేది పిల్లలే. అందుకే, వారికి తప్పనిసరిగా కాచి చల్లా ఇవ్వాలి. వేడివేడిగా భోజనం పెట్టాలి. వాతావరణం చల్లగా ఉంది కదా... దాహం లేదని నీళ్లు తాగడం మానేయొద్దు.



కనీసం ఐదారు గ్లాసులైనా తాగాలి. సాధ్యమైనంత వరకూ ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పదార్థాలను తీసుకోవద్దు. అలానే ఆహారాన్ని వేడి చేయడమూ మంచిది కాదు. ఖాళీ లేదనే కారణంతో ప్యాకెట్ ఆధారపడొద్దు. బదులుగా తాజా పండ్లూ, కూరగాయలు తినడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. 3. డీహైడ్రేషన్ తలెత్తకుండా ద్రవ పదార్థాలను తీసుకోవాలి. రోగనిరోధక శక్తి లోపి నారింజ, ఉసిరి, నిమ్మ, జామ వంటి పండ్లను తీసుకోవాలి. వంట కాల్లో పసుపు అల్లం, జీలకర్ర, వాము ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి.

బెడ్‌షీట్లను, దిండ్లను వారానికోసారి మార్చడం, టవల్స్‌ని ఇన్‌ఫ్రెండెంట్ ఉతకడు చేయాలి. మిమ్మల్ని అన్నింటినీ ఆరోగ్యంగా ఉంచుతాయి.

## సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తాం..




సాంకేతికత పెరిగే కొద్దీ... సైబర్ నేరగాళ్లు రోజుకో రకమైన వ్యూహంతో దాడులు చేస్తున్నారు. వారెన్ని పన్నాగాలు, ఎత్తులు వేసినా... వాటన్నింటినీ నిరోధం తొక్కి పెట్టే పరిశోధనల్లో దిట్టగా మారారు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ శ్వేతా ప్రేమ్ అగర్వాల్. క్రిప్టోగ్రాఫర్‌గా ఆమె అందజేస్తున్న సేవలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్... 'విజ్ఞాన యువ శాంతి స్వరూప్ భట్నాగర్' అవార్డును ప్రకటించింది.

**ఈ అవార్డు... గత** 10ఏళ్లుగా నేను చేసిన పరిశోధనలకు దక్కిన గుర్తింపు మాత్రమే కాదు... క్రిప్టోగ్రఫీకి ఇచ్చిన ప్రాధాన్యతగానూ భావిస్తున్నా. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. ప్రస్తుతం ఐఐటి మద్రాస్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. క్రిప్టోగ్రాఫర్‌గా నా బృందంతో కలిసి డేటా సేఫ్టీపైనా పనిచేస్తోంది. క్రిప్టోగ్రఫీ...సైబర్ భద్రతకు వెన్నెముక. సమా చారాన్ని సురక్షి తంగా ఉంచడానికీ, దాని గోప్యత, సమగ్రత, ప్రామాణికత కాపాడటానికీ గణిత శాస్త్ర సూత్రాల ఆధారంగా కోడెడ్ అల్గారిథమ్‌లు, హాష్‌లు సైన్‌లను దీనికి ఉపయో గిస్తాం. ఇందులో పోస్ట్ క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ మరొకటి. క్వాంటమ్ కంప్యూటర్ల నుంచి సైబర్‌భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశాలు ఎక్కువ. ఈ దాడులను సైతం ధీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన అల్గారిథమ్‌ను రూపొందించిన పనిలో ప్రస్తుతం ఉంది.

**సవాళ్లు దాటుకుంటూ...** మాది పుణె. మధ్యతరగతి కుటుంబం. నాన్న టాటా టెక్నాలజీస్‌లో పనిచేసి రిటైరయ్యారు. అమ్మ టీచర్. వీరి పెంపకం వల్లే నాకు సమాజం మీద మంచి దృక్పథం ఏర్పడింది. చిన్నతనం గణితం, సైన్స్ అంటే ఎంతో ఇష్టం. కాలేజీ రోజుల్లో పరిశోధక పుస్తకాలు చదివేదాన్ని. బ్రియాన్ గ్రీన్ రాసిన 'ది ఫ్యాబ్రిక్ ఆఫ్ ది కాస్మోస్' పుస్తకం నన్నెంతో ప్రభావితం చేసింది. కొత్త విషయాలు తెలుసుకునేందుకు పరిశోధన మీద ఆసక్తి పెంచింది. ఇందుకోసమే విదేశీ యూనివర్సిటీల్లో చదివేందుకు దరఖాస్తులు పెట్టాను.



యూఎస్‌లో మాస్టర్స్, పిహెచ్‌డి చేసే అవకాశమొచ్చింది. అప్పట్లో స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రిప్టోగ్రఫీపై ప్రొఫెసర్ డాన్ బోనే చెప్పిన విషయాలకు ప్రభావితమయ్యా. దీని గురించి తెలుసుకుందామని పరిశోధనా మొదలు ఎట్టాను. క్రిప్టోగ్రఫీ.. చెస్ ఆటలా ఉంటుంది. డేటా చోరీకోసం నేరగాళ్లు సాంకేతికతను బ్రేక్ చేసూనచూస్తూ ఉంటారు. దాని అడ్డుకునేందుకు పావులు కదుపుతుండాలి. సైబర్‌నేరగాళ్లు చాలా తెలివిగా వ్యవహరిస్తుంటారు. అంతుచిక్కనట్లుగా ఉండే వారి పన్నాగాల్ని పసిగట్టి పరిష్కారం చూపే అలానగరిథమ్ రూపొందించాల్సి ఉంటుంది. డేటా సెక్యూరిటీపరంగా పనిచేసే అనేక విభాగాల్లో నరకిప్టోగ్రఫీ ఒకటి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యా. ఐఐటి మద్రాస్‌లో ప్రొఫెసర్ గా చేరి దీనిమీద పరిశోధనలు. చేయడం ఆరంభించా.

## ఆలస్యంగా నిద్రపోతే ..

నిద్రపోయి తొందరగా మేల్కోవాలి... చాలామంది చెప్పే విజయ సూత్రాల్లో ఇది ఓ ఇల్లు, ఆఫీసు పనులతో రకరకాల సమయాల్లో నిద్రించే అమ్మాయిల శాతమూ ఎక్కువే కదా! అలాంటి వారికి విజయం దక్కనట్లేనా? అంటే కాదని అంటున్నాయి తాజా అధ్యయనాలు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో నిద్రవేళలు, మెదడు పనితీరుపై వాటి అధ్యయనాలు జరిగాయి. పరిశోధన కోసం 26వేలమందిని ఎంపిక చేస్తారు. అందులో వాళ్ల రీజనింగ్, ప్రతి స్పందించడం, జ్ఞాపకశక్తి, తెలివితేటలను పరీక్షించారట. నిద్రనుంచి మేల్కొనే అలవాటు వారికంటే ఆలస్యంగా నిద్రించే వారే చురుగ్గా ఉన్నారనీ, వాళ్ల ఐక్యూ కూడా ఎక్కువగా ప్రస్తావించారు. మామూలుగా వేకువ జామున లేచిన వారు పని చేయగల సామర్థం నీ అనుకుంటాం. కానీ, ఈ పరిశోధనలను బట్టి చురుకుదనం అనేది మనం నిద్రలేచే సమయాన్ని బట్టి ఉంటుంది, ఆ నిద్ర ఎంత నాణ్యంగా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నది నిపుణుల అభిప్రాయం. గాఢ నిద్ర వల్ల జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్పాదకతలు పెరుగుతాయి. తొందరగా నిద్రలేవాలనే ఉద్దేశంతో చాలామంది చాలా నిద్ర పోతున్నారట. దీనివల్ల.... నిద్రలేమి సమస్యలు వచ్చి, అవి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయట. ప్రతిఒక్కరికీ జీవగడియారాలు వేరుగా ఉంటాయి.

## పిండి ఎక్కువగా పులియకుండా !

పులియబెట్టిన ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివన్న విషయం! అలా అతిగా పులిసినా ఆరోగ్యానికి ప్రమాదమే అంటున్నారు నిపుణులు. అందుకోసం పోషకాలు నశించిపోవడంతో పాటు ఆ పదార్థం రుచి, వాసన. ఇడ్లీ/దోసె పిండి కూడా అంతే! వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆగిపోతుందని, అందుకే అవి ఎక్కువ కాలం పాటు తాజాగా ఉంటాయన చాలామంది. కానీ ఫ్రిజ్‌లో పెట్టినా పులిసే ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని, ఈ పదార్థాన్ని లోలోపల పాడైపోయేలా చేస్తుందని చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలు తప్పవట!** అయితే ఇలా అతిగా పుసిన పిండిని తీసుకోవడం వల్ల కడుపులో మంట, అజీర్తి, ఇన్ఫెక్షన్ వంటి జీర్ణక్రియ సమస్యల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు భావిస్తున్నారు. టెక్స్చర్లలో మార్పులతో పాటు.. నోటికి పుల్లగా తగిలినా, వాసనలో తేడాలొచ్చినా, పిండి ఉపరితలంపై నూనెలాంటి లేయర్ ఏర్పడినా.. ఇలాంటి పిండిని బయటపడేయడమే ఉత్తమం. పిండి రుబ్బిన 24 గంటల్లోనే దాన్ని పూర్తిగా వాడేయా లని, తాజ వీటిని తయారుచేసుకోవడమే ఆరోగ్యానికి శ్రేయస్కరం అంటున్నారు.

**ఎక్కువగా పులియకుండా ...** దోసె పిండి అధికంగా పులియకుండా ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు.

ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు పిండి కొన్ని గంటల్లోనే పులిసే అవకాశం ఉంటుంది



ఉన్నప్పుడు గంటలు గడిచినా అది పులవదు. ఈ పిండి రెండింతలైందంటే అది చెక్కగా పులిసినట్లు లెక్క అని గుర్తుపెట్టుకోండి. అప్పుడు తీసి ఫ్రిజ్‌లో పెట్టేస్తే సరిపోతుంది. 3జ కొంతమంది పిండి ఫ్రిజ్‌లో పెట్టడం మర్చిపోతుంటారు. దీనివల్ల కూడా ఎక్కువగా అవకాశం ఉంటుంది. కాబట్టి అలారం/ టైమర్ సెట్ చేసుకొని.. చెక్ చేసి మరీ పిండిని ఫ్రిజ్‌లో పెట్టాలి. పిండి బాగా చల్లగా ఉందనో లేదంటే దోసెలు వేయాలనుకున్న ప్రతిసారి తీసి బయ ఎందుకనో.. కొంతమంది నిద్ర లేవగానే ఈ బ్యాటర్ గిన్నెను ఫ్రిజ్‌లో నుంచి తీసి బయటపెట్టేస్తారు. దీనివల్ల కూడా ఎక్కువగా పులిసే ప్రమాదం ఉంది. కాబట్టి అవసరం పిండిని ఫ్రిజ్‌లోనుంచి తీయడం మంచిది. మోతాదుకు మించి మినపప్పు ఉపయోగించినా పిండి ఎక్కువగా పులిసే అవకాశం ఉంటుంది! ఎందుకంటే మినపప్పు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి ఎక్కువగా వేయకుండా తగినంత మేరకే వాడేలా జాగ్రత్తపడాలి. మెంతులు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి వీటిని కూడా ఎక్కువగా వాడకపోవడం మంచిది అంటున్నారు నిపుణులు.


తెర

## 'పిఠాపురంలో' టైటిల్ ఆవిష్కరణ




'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురం'లో దీనికి ఉపశీర్షిక 'అలా మొదలైంది'. డా. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్,మణిచందన, సన్నీ అఖిల్, విరాట్, సాయిప్రణీత్ , శ్రీలు, ప్రత్యూష తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. మహేష్‌చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా 'టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ'ఈ సినిమా కాన్సెప్ట్ గురించి దర్శకులు చెప్పారు. మంచి సందేశాత్మక చిత్రంగా అనిపిస్తోంది. యువతరం కుటుంబ సమేతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాల్లి అని చెప్పారు. డా.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇవాళ సమాజంలో ఏం జరుగుతుందనే పాయింట్‌ని దర్శకుడు మహేష్‌చంద్ర అద్భుతంగా డీల్ చేశాడు. నటుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ ఇది మూడుకుటుంబాల కథ. ఈ ఇంటర్‌నెట్ యుగంలో తల్లిదండ్రులంటే గౌరవం కనబరచని యువతకు కనువిప్పు కలిగించే చిత్రం ఇది' అని పేర్కొన్నారు.

## కొత్త సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది



శివమేడ్ ఫర్ వన్ అండ్ ఓన్లీ నాగార్జున. ఆయన్ను తప్ప మరొకరని ఊహించు కోలేను. శివ రీరిలీజ్ 4కే డాల్బీ ఆట్మాస్‌లో గ్రేట్ ఎక్స్ పీరియెన్స్ ఇస్తుంది: రామ్ గోపాల్ వర్మ కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులుని తిరగరాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4కే డాల్బీ ఆట్మాస్‌లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నాగార్జున గారు శివ ఒక ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్ అవ్వడానికి కారణం ఏమని భావిస్తున్నారు?రాము స్ట్రాంగ్ విజన్, కన్విక్షన్తో వచ్చారు. సినిమాని ఇలా కూడా తీయొచ్చని చూపించారు. నేను కూడా చాలాసార్లు ఎందుకు ఇది కల్ట్ సినిమా అయిందని భావిస్తుంటాను. సంథింగ్ మ్యాజిక్ జరిగింది. నాగార్జున గారు అమల గారిని స్క్రీన్ మీద చూసినప్పుడు ఎలా అనిపించింది?నోస్టాలజిక్ ఫీలింగ్. సినిమా చూసినప్పుడు అమల ఊర్లో లేదు. couldn"t take my eyes off you అని మెసేజ్ పెట్టాను( నవ్వుతూ ) . సినిమా చూస్తున్నంతసేపు ఫెంటాస్టిక్ మెమ సినిమాలో ప్రతిదీ గ్రేట్ మెమరీ. నాగార్జున గారు శివ చూసిన తర్వాత నాన్నగారు ఏమన్నారు?సినిమా చాలా పెద్ద హిట్. చాలా మంచి సినిమా చేశావ్. ఇది ఎక్కడికి వెళ్లి ఆగుతుందో తెలియదు అన్నారునాగార్జున గారు నాగచైతన్య అఖిల్ శివ సిమాని సీక్వెల్ చేస్తే మీరు యాక్సెప్ట్ చేస్తారా?వాళ్లకి అంత కరేజ్, గట్స్ ఉన్నాయని నేను అనుకోవడం లేదు (నవ్వుతూ) నేను బయట ఒక హిట్ కొట్టిన తర్వాతే నాగార్జున ని అప్రోచ్ అవుతాను(రాంగోపాల్ వర్మ)




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ RT76తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈరోజు, మేకర్స్ హ్యూమరస్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను రిలీజ్ చేశారు.దర్శకుడు

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

కిషోర్ తిరుమల వాయిస్ ఓవర్‌లో వివరించిన టెంపుల్ అనౌన్స్మెంట్ తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ అనౌన్స్మెంట్ గురించి రవితేజ క్యారెక్టర్ మాట్లాడుతూ.. 'నా జీవితంలోని ఇద్దరు ఆడాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్ ఏఐ అన్నిటిని అడిగాను. మేబి వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా కన్ఫ్యూజ్ చేశాయి. రవితేజ చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎంటర్టైనర్ చేయడం రిఫ్రెషింగ్‌గా ఉంది. తన అద్భుతమైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తన వెర్సటిలిటీని ప్రజెంట్ చేశారు. దర్శకుడు కిషోర్ తిరుమల టచ్‌తో టైటిల్ ఫ్యామిలీ ఫీలింగ్ కలిగించింది. గ్లింప్స్ చూస్తే సినిమా పక్కా ఎంటర్టైనింగ్‌గా, మనసుని హత్తుకునేలా ఉండబోతోందని అనిపిస్తోంది.

## 'సిగ్మా'ఫస్ట్ లుక్ రిలీజ్

దక్షి ణాదిలోని అత్యంత విశ్వసనీయ, హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్లోబల్ ప్రమోషనల్ రీచ్ గల ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో జాసన్ సంజయ్ దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ కామెడీ"సిగ్మా" చిత్రం 65 రోజుల




షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు అనౌన్స్ చేశారు. నాలుగు నెలల పాటు జరిగిన షూటింగ్ ఇప్పుడు సినిమా షెడ్యూల్‌లో 95 పూర్తయింది. లైకా ప్రొడక్షన్స్ సీఈఓ తమిళ్ కుమారన్ మాట్లాడుతూ..డైరెక్టర్ జేసన్ సంజయ్ తన మాట ప్రకారం అద్భుత మైన రిజల్ట్ అందించారు. 65 రోజుల్లో 95 షూటింగ్ పూర్తి చేయడం, ముఖ్యంగా ఒక డెబ్యూట్ డైరెక్టర్‌గా, అసాధారణ విజయమే. లైకాతో ఆయన దర్శకత్వ ప్రయాణం విజయ వంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం తమిళం, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రం చెన్నై, సేలం, తలకోన, థాయ్‌లాండ్ ప్రాంతాల్లో షూట్ చేశారు. లైవ్ లొకేషన్లు, ప్రత్యేకంగా రూపొందించిన సెట్లతో ఒక అద్భుతమైన అడ్వెంచర్ ఎక్స్‌పీరియెన్స్‌ని ప్రేక్షకులకు అందించబోతోంది.

## 'సంతాన ప్రాప్తిరస్తు' 14న విడుదల

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరి ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ బాబీ, సందీప్ రాజ్, శైలేష్ కొలను, బీవీఎస్ రవి, ప్రొడ్యూసర్ లగడపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాలిరిసిస్ట్ బాలవర్ధన్ మాట్లాడుతూ ఈ సినిమాలో అనుకుందొకటిలే అయ్యిందొకటిలే పాటను రాశాను. ఈ పాటను వెన్నెల కిషోర్ గారు పాడారు. డైలాగ్ రైటర్ కల్యాణ్ రాఘవ్ మాట్లాడుతూ నేను మా మూవీ ట్రైలర్ లాంఛ్ లోనే చెప్పాను. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది.



అన్నారు.నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ మూవీ ప్రివ్యూ చూసిన కొద్దిమందిలో నేనూ ఉన్నాను. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" టైటిల్ అనౌన్స్ చేసిన ప్పుడు ఫ్యామిలీ ఆడియెన్స్ కు ఇలాంటి టైటిల్ ఇబ్బంది అవుతుందేమో అని కొందరు అన్నారు.కానీ మా ప్రొడ్యూసర్స్ ఈ టైటిల్ కథకు యాప్ట్ అని నమ్మి అదే టైటిల్ కొనసాగించారు. ప్రొడ్యూసర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. ఎంటర్ టైన్‌మెంట్ ఉన్న ఒక క్లీన్ ఫ్యామిలీ మూవీ నిర్మించాం. నిర్మాత నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి దగ్గర నుంచి మా సినిమాకు రిలీజ్ ముందే మంచి అప్లాజ్ వస్తోంది. సినిమా హిట్ అనే పాజిటివ్ నెస్ కనిపిస్తోంది. "హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ ఈ స్క్రిప్ట్ వినగానే ఇప్పుడున్న సమాజంలో చెప్పాల్సి న కథ ఇది అనిపించింది. మనకు ఫెర్టిలిటీ సెంటర్స్ చాలా పెరిగాయి అన్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ కెరీర్ పరంగా సాఫ్ట్ వేర్‌లో ఉన్నా, నాకు మూవీస్ అంటే ప్యాషన్ ఉండేది. గతంలో ఒక సినిమా చేశా అది అనుకున్న ఫలితాన్ని ఇవ్వలేదు.



## గ్రాండ్‌గా 'రాబందు' ట్రైలర్

శ్రీమతి పులిజాల నరసమ్మ సమర్పణలో పులిజాల ఫిల్మ్స్ పతాకంపై ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేష్ రాజ్, బ్రహ్మానందం రెడ్డి నటీ నటులుగా జయశేఖర్ కల్లు. దర్శకత్వంలో పులిజాల సురేష్ నిర్మించిన చిత్రం "రాబందు". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ట్రైలర్ రిలీజ్ చేసి యూనిట్ అభినందనలు తెలియచేశారు. అనంతరం గెస్ట్ గా వచ్చిన దర్శకుడు సముద్ర లిరికల్ సాంగ్ ను విడుదల చేయగా చిత్ర నటి ప్రీతి నిగమ్ టీజర్ లాంచ్ చేశారు.ఇంకా సెన్సార్ బోర్డు మెంబర్ ఉపేంద్ర , రేణుకుమార్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరంనటి ప్రీతి నిగమ్ మాట్లాడుతూ..ట్రైలర్ చూస్తుంటే నాకు గూస్ బమ్స్ వచ్చాయి. అంత బాగా ఉంది. ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ..డైరెక్టర్ జయశేఖర్ నాకు మంచి మిత్రుడు.. పూర్తిగా క్రైమ్ ఎంటర్టైన్మెంట్‌గా వస్తున్న ఈ సినిమా తనకిది నాలుగో సినిమా.

## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# తోమర్ ప్రపంచ రికార్డు



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు 2025, పురుషుల పరుగు ఈవెంట్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌కు నీరజ్ కుమార్ అర్హత సాధించాడు. ఈజిప్టు లోని కైరోలో మంగళవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో భారతదేశానికి చెందిన ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ఫైనల్స్‌కు చేరడమే కాకుండా ప్రపంచ రికార్డు సృష్టించాడు. తోమర్ మొత్తం 597 పాయింట్లు సాధించి అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు, రెండుసార్లు ఒలింపియన్ అయిన 24 ఏళ్ల తోమర్ ప్రారంభం నుండే మంచి ప్రతిభ కనబరిచాడు. అతను ప్రోన్ పొజిషన్‌లో 200 పరుగులకు 400 పరుగులు సాధించాడు. ప్రపంచ రికార్డు సాధించే దిశగా తోమర్ కొంచెం తడబడ్డాడు. కానీ రెండు స్టాండింగ్ సిరీస్‌లలో వరుసగా 98 మరియు 99 పరుగులు చేసి ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఇక ఈ ఈవెంట్‌లో పోటీ పడిన మరో భారతీయుడు నీరజ్ కుమార్ కూడా ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతను మొత్తం 592 పాయింట్లు సాధించి ఐదవ స్థానంలో నిలిచాడు. తరువాత రోజు, ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన సామ్రాట్ రాణా ఈషా సింగ్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌లో సురుచి సింగ్ మరియు శ్రవణ్ కుమార్ రెండవ భారతీయ జంటగా ఏర్పడనున్నారు.




# కార్టింగ్ ఛాంపియన్‌గా అర్షి

**న్యూఢిల్లీ:** భారతదేశపు తొలి మహిళా జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌గా 9 ఏళ్ల అర్షి గుప్తా నిలిచింది. మైక్రోమాక్స్ విభాగంలో అర్షి గుప్తా టైటిల్‌ను గెలుచుకుంది. ఎమ్ఇసిఒ-ఎఫ్ఎమ్ఎస్‌సిఐ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో అర్షి జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తొలి మహిళా రేసర్ గా రికార్డు నమోదు చేసింది. మైక్రో మాక్స్‌లో జరిగిన ప్రీఫైనల్స్, ఫైనల్స్‌లో గుప్తా అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఆమె ఈ విభాగంలో జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడానికి తగినన్ని పాయింట్లను సంపాదించిపెట్టింది. ప్రీఫైనల్స్‌ను గెలవడానికి ఆమె మిడ్‌గ్రిడ్ నుండి పోరాడినప్పటికీ, అద్భుతమైన ఆరంభంతో రాకెట్‌తో దూసుకెళ్లి కమాండింగ్ విజయాన్ని సాధించిన తర్వాత ఆమె పోల్ నుండి ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 21 ఏళ్ల రోటాక్స్ మాక్స్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో జాతీయ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా పోటీదారుగా గుప్తా మరో రికార్డును బద్దలు కొట్టింది. జాతీయ ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్టాండింగ్స్‌లో సీనియర్ మ్యాక్స్ ఇషాన్ మాదేష్ (బెంగళూరు, పెరెగ్రైన్ రేసింగ్). జట్టు ఛాంపియన్లు పెరెగ్రైన్ రేసింగ్. ఉత్తమ రూకీ గాబ్రియేల్ ఇరిగరే బౌర్ (జైపూర్, పెరెగ్రైన్ రేసింగ్) జూనియర్ మ్యాక్స్ ఎషాంత్ వెంగటేసన్ (చెన్నై, ఎంఎస్‌పోర్టు). జట్టు ఛాంపియన్లుగా ఎంఎస్‌పోర్టు, ఉత్తమ రూకీ అర్మాన్ ధావన్ (ఢిల్లీ, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) మినీ మ్యాక్స్: రివాన్ దేవ్ ప్రీతం (చెన్నై, ఎంఎస్‌పోర్టు). టీమ్ ఛాంపియన్స్ ఎంఎస్‌పోర్టు, ఉత్తమ రూకీ యస్విన్‌రామ్ రాజమాణికం (చెన్నై, మొమెంటం మోటార్‌స్పోర్ట్స్) మైక్రో మాక్స్ అర్షి గుప్తా (ఫరీదాబాద్, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) నిలిచారు.

## ఎయిర్ పిస్టల్‌లో వరల్డ్
# ఛాంపియన్‌గా రాణా




**న్యూఢిల్లీ:** భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ ప్రపంచ ఛాంపియన్‌గా సామ్రాట్ రాణా నిలిచాడు. ఈజిప్టులోని కారియోల్‌లో జరిగిన 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయుడిగా సామ్రాట్ రాణా చరిత్ర పుస్తకాల్లో తన పేరు లిఖించుకున్నాడు. కాంస్య పతక స్థానానికి నెట్టబడిన తర్వాత తన చివరి ఆరు షాట్లలో అతను రెండు 10.9 సెకన్లు కొట్టాడు. చైనాకు చెందిన హు కైని అధిగమించి బంగారు పతకం సాధించడానికి 10.3 లేదా అంతకంటే ఎక్కువ సమయం అవసరమైనప్పుడు అతను తన చివరి షాట్‌లో అనూహ్యంగా 10.6 అద్భుతమైన షాట్ కొట్టాడు. కాగా మూడు సంవత్సరాల క్రితం 2022లో ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సామ్రాట్ రెండు స్వర్ణాలు, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు మరియు మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పతకాలను గెలుచుకోవడం ద్వారా అతను అతిపెద్ద బ్రేక్ త్రూ సాధించాడు. 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్, సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో సామ్రాట్ అరంగేట్రం చేయగా, సీనియర్ స్థాయిలో అతని మొదటి అంతర్జాతీయ పతకం కావడం విశేషం.

# 'ఆరు' కోసం ముగ్గురి పోటీ

## దక్షిణాఫ్రికాతో టెస్టుకు టీమిండియా సిద్ధం



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ నెల 14వ తేదీ నుండి దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు టీమ్ ఇండియా తుది జట్టు ఎంపిక జరుగుతోంది. టీమ్‌లో చాలా మంది స్థానాలు దాదాపు ఖరారైనా, ఆరో స్థానం (నం.6) కోసం ముగ్గురు కీలక ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ మధ్య ట్రయాంగిల్ పోటీ నడుస్తోంది. రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా తిరిగి జట్టులోకి రావడంతో, బ్యాటింగ్ డెప్త్, ఆల్‌రౌండర్ల విషయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ధ్రువ్ జురెల్ ప్రస్తుతం అత్యద్భుతమైన ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌గా ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాఏ పై జరిగిన అనధికారిక టెస్టుల్లో వరుసగా 2 సెంచరీలు (132, 127) నమోదు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. గతంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో కూడా అతను సెంచరీ సాధించాడు. చివరి 8 ఫస్ట్‌క్లాస్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. రిషబ్ తిరిగి రావడంతో, జురెల్ వికెట్ కీపర్‌గా కాకుండా స్పెషలిస్ట్ బ్యాటర్‌గా నం.6 స్థానంలో ఆడాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇక నితీష్ కుమార్ ఒక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఇది బౌలింగ్ విభాగంలో ఒక అదనపు సీమర్‌ను (మూడవ సీమర్) ఆడించాలనుకుంటే జట్టుకు ఉపయోగపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలించే అవకాశం ఉన్నప్పటికీ, ఎక్కువగా స్పిన్నర్లకే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే, నితీష్ బౌలింగ్ నైపుణ్యం అంతగా అవసరం ఉండకపోవచ్చునని, కేవలం బ్యాటింగ్ ఫామ్ పరంగా జురెల్ మెరుగని సెలక్టర్లు ఆలోచనలో ఉన్నారు. అతను బ్యాటింగ్‌లో కూడా రాణించగలడు. ఇక అక్షర్ పటేల్ నిలకడైన ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్. అవసరమైనప్పుడు లోయర్‌ఆర్డర్‌లో ముఖ్యమైన పరుగులు చేయగల సమర్థుడు. భారత పిచ్‌లపై రవీంద్ర జడేజాతో పాటు, అదనపు స్పిన్నర్ అవసరమైతే అక్షర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత జట్టులో జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్ ఆల్‌రౌండర్, స్పెషలిస్ట్ స్పిన్నర్లు అందుబాటులో ఉండటంతో, కేవలం ఒకే స్పిన్నర్‌కు (జడేజా) ప్రాధాన్యత ఇచ్చి, ఆరో స్థానంలో బ్యాటింగ్ బలాన్ని పెంచడానికి (జురెల్‌ను) తీసుకోవచ్చు. దీంతో అక్షర్‌కు ఈ టెస్ట్‌లో చోటు దక్కడం కష్టంగా మారవచ్చు.



## ఆర్చరీ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్‌కు దీపిక
### ఫైనల్‌కు కాంపౌండ్ టీం

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే భారత పురుషుల కాంపౌండ్ జట్టు కూడా ఫైనల్‌కు చేరుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో మంగళవారం జరిగిన మహిళల రికర్వ్ సెమీఫైనల్స్‌లో ముగ్గురు భారతీయులు విజయం సాధించడంతో, క్వార్టర్ ఫైనల్స్‌లో దీపిక 7-3 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ గహ్యున్‌ను ఓడించింది. ఇరాన్‌కు చెందిన రేహానే జారేపై 7-1 తేడాతో విజయం సాధించిన సంగీత, దీపికతో పాటు దక్షిణ కొరియాకు చెందిన జాంగ్ మిన్హీపై 6-4 తేడాతో విజయం సాధించిన అంకితా భకత్ కూడా సెమీఫైనల్లో చేరింది. ఈ మూడు విజయాలతో మహిళల రికర్వ్ విభాగంలో భారత్‌కు కనీసం రెండు పతకాలు ఖాయం అయ్యాయి. మరోవైపు మహిళల కాంపౌండ్ ఆర్చరీలో అనుభవజ్ఞులైన జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్ కూడా సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. క్వార్టర్స్‌లో జ్యోతి 147-145తో దక్షిణ కొరియాకు చెందిన ఓ యూహ్యున్‌ను ఓడించగా, ప్రితిక 148-146తో చికితా తనిపర్తిని ఓడించింది. ఇక పురుషుల విభాగంలో ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. ధీరజ్ షూట్‌ఆఫ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అమిర్ఖోన్ సాడికోవ్‌ను ఓడించాడు. మరోవైపు, రాహుల్ చైనీస్ తైపీకి చెందిన లిన్ జిహ్‌సియాంగ్‌ను 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. కాగా జాదవ్, ఫుగే, అభిషేక్ వర్మలతో కూడిన భారత పురుషుల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్స్‌లో రెండు జట్లు 235-235తో సమంగా నిలిచిన తర్వాత, ఈ త్రయం షూట్‌ఆఫ్‌లో థాయిలాండ్‌ను ఓడించింది.

వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్ టర్నోవర్
# రూ. 79.87 లక్షలకోట్లు




**ముంబయి, నవంబరు 11:** ఈక్విటీ రంగంలోకి మూచువల్‌ఫండ్స్ పెట్టుబడులు రాక క్రమేపీ పెరుగుతుండటంతోమొత్తం ఫండ్ సంస్థల నిర్వహణ ఆస్తులు 79.87 లక్షలకోట్ల రూపాయలుగా తేలింది. అంతకుముందునెలలో 75.61 లక్షలకోట్లనుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్వెస్టర్లు పెట్టుబడులకు కొంత వెనుకంజవేసారు. అయితే నికరంగా ఇన్‌ఫ్లోస్ కూడా 19శాతం క్షీణించి 24,690 కోట్లు వచ్చాయి. అదే సెప్టెంబరులో 30,422 కోట్లవరకూ ఉన్నాయి. మొత్తం ఈక్విటీ ఫండ్స్ ఆస్తుల నిర్వహణ 33.7 లక్షలకోట్ల నుంచి 35.16 లక్షలకోట్లకు పెరిగాయని ఆంఫీ వెల్లడించింది. అలాగే సిప్ పరంగా కూడా ఇన్‌ఫ్లోలు కొత్త గరిష్టాలను తాకాయి. 29,361 కోట్లనుంచి 29,529 కోట్లకు పెరిగాయి. దీనితో సిప్ నిర్వహణ ఆస్తులు ఆంఫీ సంస్థల పరంగా చూస్తే 20.3శాతం ఫండ్స్‌లో వాటాగా మొత్తం 16.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. అలాగే ఫండ్స్ నిలిపివేత నిష్పత్తికూడా 76.3 నుంచి మెరుగుపడి 75శాతానికిచేరింది. 2024తో పోలిస్తే 50 నుంచి 60శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే సిప్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ల రద్దుకూడా క్రమేపీ తగ్గుతోంది. 2025 తొలినాళ్లలో ఈ నిష్పత్తి భారీగాపెరిగింది. 109నుంచి ఏప్రిల్‌లో ఏకంగా 296శాతానికి చేరుకుంది. అలాగప సిప్ ఖాతాలు కూడా 9.73 కోట్లనుంచి 9.88 కోట్లకు పెరిగాయి. నికరంగా 60 లక్షల ఖాతాలు వచ్చిచేరాయి. అయితే మూసివేసిన ఖాతాలు కూడా 45 లక్షలవరకూ ఉన్నాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన నిల్వప్రాజెక్టు!
## వచ్చే యేడాదికల్లా ప్రారంభించేందుకు ఆదానిగ్రూప్ కసరత్తు




**ముంబయి, నవంబరు 11:** ఆదానిగ్రూప్ బ్యాటరీ ఇంధననిల్వ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. బెస్‌గా పిలుచుకునే ఈ వ్యవస్థ మార్కెట్ 1126 మెగావాట్ల నుంచి 3530 మెగావాట్ల వరకూ ఉంటుంది. 2026 మార్చికల్లా ఈప్రాజెక్టుపూర్తి అవుతుందని 700కిపైగా బెస్ కంటైనర్లలో ఈ నిల్వసామర్థ్యం ఉంటుందని వెల్లడించింది. ఇంధన నిల్వ కేంద్రంగా అతిపెద్ద యూనిట్ భారత్ పారిశ్రామిక చరిత్రలో ఇదే మొదటిది అవుతుందని వెల్లడించింది. 3530 మెగావాట్ల నిల్వసామర్థ్యంతో తమ ప్రాజెక్టు వస్తుందన్నారు. అలాగే 1126 మెగావాట్లు మూడు గంటలకోసం విడుదలచేయగలదని కూడా వెల్లడించింది. పునరుత్పత్తి ఇంధన విభాగానికి ఈ నిల్వ కేంద్రాలు కీలకంగా మారతాయి. విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతోనే ఈ ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని అన్నారు.

ఈప్రాజెక్టుతో ఆదానిగ్రూపు ప్రపంచంలోనే అత్యంత భారీఇంధన సామర్థ్యం ఉన్న గ్రూప్‌గా నమోదవుతుంది. ఖవ్‌డా ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఈ బెస్ ప్రాజెక్టు అతిపెద్ద పునరుత్పత్తి ఇంధన కాంప్లెక్స్‌గా నిలుస్తుంది. లిథియం ఇయాన్ బ్యాటరీ వ్యవస్థలతో లివేరేజి ఉంటుంది. అధునాతన ఇంధన నిర్వహణ టెక్నాలజీతో వీటిని నిర్వహిస్తారు. ఈ ఫ్లాగ్‌షిక్ ప్రాజెక్టుతోపాటు ఆదానిగ్రూప్ మరో 15 గిగావాట్ల బెస్ కెపాసిటిని 2027 మార్చినాటికి మెరుగు పరుచుకుంటుంది. దీనితో వచ్చే ఐదేళ్లలో 50 గిగావాట్ల ఇంధన నిల్వసామర్థ్యం ఉంటుంది. దీనివల్ల పీక్‌లోడ్ ఒత్తిళ్లను కూడా సడలిస్తుందిన ఆదానిగ్రూప్ చెపుతోంది.



# తులం పసిడి రూ.1,23,830
## కిలో వెండి రూ.1,57,100

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లలోగ్రాము బంగారం మంగళవారం రూ.12,383 రూపాయలకు చేరింది. పెరిగినట్లే పెరుగుతూవస్తున్నా ప్రస్తుతం స్థిరంగాఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లలో పెరుగుతున్న అనిశ్చితులు కొంత తోడవుతున్నాయి, అలాగే వడ్డీరేట్లలో తేడాలు, కరెన్సీ విలువల్లో మార్పులు వంటివి ఇన్వెస్టర్ల సెంటి మెంట్‌పై ఒత్తిడి పెంచుతుంది. దేశీయంగా వినియోగ డిమాండ్ కూడా స్థిరంగానే ఉంది. పండుగలు పెళ్లిళ్ల సీజన్ల కారణంగా మరికొంత పెరిగే అవకాశం ఉంది.బంగారంతోపాటే వెండి కూడా గ్రాముకు 157.10 రూపాయలవద్ద నిలిచింది. అంటే కిలో ఒక్కంటికి 1,57,100గా ట్రేడ్‌అయింది. ఢిల్లీలో 24క్యారెట్లు గ్రాముకు 12,398, ముంబయిలో 12,383, కోల్‌కత్తాలో 12,383, చెన్నైలో 12,525, బెంగళూరులో 12,383రూపాయలుగా ట్రేడ్‌అవుతోంటే 22 క్యారెట్ల బంగారం ఢిల్లీలో రేట్లు రూ.11,366లుగాను, ముంబయిలో 11,351, కోల్‌కత్తాలో 11,351, చెన్నైలో 11,481, బెంగళూరులో 11,351 రూపాయలుగా ఉంది. ఇక 18 కేరట్ల పరంగాచూస్తే ఢిల్లీలో రూ.9303, ముంబయి, కోల్‌కత్తా, చెన్నై లలో 9288 రూపాయలుగా ట్రేడ్‌అయింది. ఇక వెండి ధరలపరంగా చూస్తే కిలో ఒక్కింటికి 1,57,100గా ఢిల్లీలో ట్రేడ్ అయింది.

# ప్రైవేటురంగ పెట్టుబడులు పెంచాలి
## ఆర్థికమంత్రికి ఆర్థికవేత్తల బడ్జెట్ సూచనలు



**న్యూఢిల్లీ,నవంబరు 11:** కొత్తసంవత్సర బడ్జెట్ రూపకల్పనలో భాగంగా వివిధ రంగాల నిపుణులు,మేధావులతో భేటీ అవుతున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్థికవేత్తలు కీలక సూచనలు చేసారు. ప్రైవేటురంగ పెట్టుబడులు పెరిగేవిధంగా విధానాలు రూపకల్పన చేయాలని, అలాగే ఆర్థిక పరిపుష్టి, లోటు కట్టడి వంటి వాటికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఆర్థికేతర రంగంలో మరిన్ని సంస్కరణలు అవసరమవుతాయని అలాగే సమగ్ర ఉత్పత్తిరంగ విధానం అవసరం అవుతుందని వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు ప్రధాన ఆర్థిక సలాహాదారు అనంతనాగేశ్వరన్‌లు దేశంలోని ఆర్థికవేత్తలతో సమావేశం అయ్యారు. ఆర్థిక సమన్వయం, సంతులనం అవసరమవు తుందని, అలాగే లోటు కట్టడి చేయడంతోపాటు ఆర్థికేతర రంగాల్లోసంస్కరణలు బహుముఖంగా తీసుకురావాలని సూచించారు. ప్రైవేటు రంగ పెట్టుబడులకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఎక్కువమంది ఆర్థికవేత్తలు సమగ్రపారిశ్రామిక ఉత్పత్తి విధానం తీసుకురావాలని ఎంఎస్ఎంఇ రంగానికిమరింత ఊతం ఇచ్చేవిధంగా పాలసీలు ఉండాలన్నారు. వీటివల్ల విదేశాలపై ఆధారపడటం తగ్గుతుందని, స్థానిక టెక్నాలజీతోనే వృద్ధిని నమోదుచేయగలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్లగ్ అండ్ ప్లేమోడల్‌లో ఉత్పత్తిరంగ యూనిట్లు తీసుకురావాలని దీనివల్ల ఎంతో మేలుజరుగుతుందని స్వదేశీ జాగరణ్‌మంచ్ కోకన్వీనర్ ఆర్థికవేత్త అశ్వని మహాజన్ సూచించారు. అలాగే ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని దీనివల్ల యజమానులకు భద్రతతోపాటు ఖజానాకు మేలు జరుగుతుందన్నారు. పట్టణ ఉపాధిరంగంలో చిరువ్యాపారులు ప్రధాన వనరు అని వీరికి అవసరమైన ప్రాంతాల్లో కొంత స్థలంకేటాయించాలని, స్థానికవేధింపులు లేకుండా వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉండాలని గ్రామీణ ఉపాధిపరంగా గ్రామీణ క్లస్టర్లు బ్లాక్‌స్థాయిలో ఏర్పాటుచేస్తే గ్రామీణ పరిశ్రమలు మరిన్ని వస్తాయన్నారు. క్రిసిల్ ఆర్థికవేత్తలు డా.కె.జోషి, మోర్గాన్ స్టేన్లీ ఎండి రిధమ్ దేశాయి, యాక్సిస్‌బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త నీలకంఠ్ మిశ్రాతదితరులు హాజరయ్యారు.



# హీరోనుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు

**ముంబయి, నవంబరు 11:** టూవీలర్ దిగ్గజ ఉత్పత్తిసంస్థ హీరో మోటోకార్ప్ మరో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కంపెనీ తమ ఎలక్ట్రిక్ వాహనాలను విడా బ్రాండ్‌తో మార్కెట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు వీఎక్స్2 ప్లస్ వేరియంట్‌లో మాత్రమే 3.4కిలోవాట్ల బ్యాటరీఆప్షన్ లభిస్తోంది. తాజాగా 3.4కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో వీఎక్స్2 గోను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.1.02 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. ఈనెలనుంచే డెలివరీలు ప్రారంభించనున్నట్లు కంపెనీ వర్గాలుతెలిపాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ మోడల్‌లో విడా వీఎక్స్2 గో 3.4కిలోవాట్ స్కూటర్‌ను కొనుగోలు చేస్తే ధర రూ.60 వేలకు దిగి వస్తుంది. ఆ తర్వాత సబ్ స్క్రిప్షన్ ఫీజు కింద కిలోమీటరుకు 90పైసల చొప్పున చెల్లించాల్సిఉంటుందని తెలిపింది. ఈస్కూటర్‌లోనిమోటార్ 6కెవి పవర్‌ను, 26 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఒకసారి ఛార్జింగ్‌చేస్తే 100 కి.మీ మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. గరిష్ఠంగా గంటకు 70 కి.మీ. వేగంతో దూసుకెళ్లవచ్చని తెలిపింది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 11:** భారత స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండోసెషన్‌లోనూ లాభపడ్డాయి. ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాల మధ్య మార్కెట్లు దూసుకెళ్లాయి. ఉగ్రదాడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురవడంతో ఆరంభంలో మార్కెట్లు ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. అయితే, మధ్యాహ్నం సెషన్‌లో ఆటో, మెటల్, ఐటీ రంగంలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,671.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,124.03 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్ గరిష్టంగా 83,936.47 పాయింట్లకు పెరిగింది. చివరకు 335.97 పాయింట్ల లాభంతో 83,871.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.6 పాయింట్లు పెరిగి 25,694.95 వద్ద ముగిసింది. బీఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్‌ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలను ఆర్జించాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఓఎన్‌జీసీ, టీఎంపీవీ, పవర్ గ్రిడ్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ ఒక్కొక్కటి 0.3శాతం తగ్గాయి. టెలికాం ఇండెక్స్ 1.5 శాతం పెరిగితే ఐటీ ఇండెక్స్ ఒకటిశాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.7 శాతం, ఆటో ఇండెక్స్ ఒకశాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. రెండోత్రైమాసిక రాబడుల తర్వాత బజాజ్ ఫైనాన్స్ షేర్ ధర 7 శాతం పడిపోయాయి. క్యూ 2 నష్టాలు తగ్గడంతో వోడాఫోన్ ఐడియా షేర్లు 8 శాతం పెరిగాయి. యూఎస్‌తో వాణిజ్య ఒప్పందంపై గోకుల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ షేర్లు 5 శాతం వృద్ధి చెందాయి. రెడెరియట్ స్టెనర్సన్ ఏఎస్‌తో ఎల్‌ఓఐపై సంతకం చేయడంతో స్వాన్ డిఫెన్స్ షేర్ ధర 5 శాతం పెరిగింది. సీఈవో రాజీనామాతో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ ధర 3శాతం పతనమైంది. కూ2 నష్టాలు తగ్గడంతో అథర్ ఎనర్జీ షేర్లు 7శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్రాఫ్ట్స్‌మన్, భారత్ ఫోర్జ్, బీహెచ్‌ఈఎల్, నాల్కో, అశోక్ లేలాండ్, హిటాచి ఎనర్జీ, ఎం అండ్ ఎం, అసహి ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, క్యాన్ ఫిన్ హోమ్స్, ఐటీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, టోరెంట్ ఫార్మా, ఎంసిఎక్స్ ఇండియా వంటి వందకంటే ఎక్కువ స్టాక్‌లు ఇఎస్‌ఇలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




# స్వచ్ఛతలో దేశంలోనే అగ్రస్థానంలో విశాఖ పోర్టు స్వచ్ఛతా పఖ్వాడా

అవార్డ్స్-2024లో మెరుగైన స్థానం .. కేంద్ర పోర్టులు నౌకాయన జల రవాణా శాఖామంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

# మాకవరపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన

వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. 1500 మందికి ఉద్యోగావకాశాలు





(ప్రభాతవార్త అనకాపల్లి)
అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం యరకన్నపాలెంలో ఎంఎస్ ఎంఈ (మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్) పార్కు ఏర్పాటుకు మంగళవారం అంకురార్పణ జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ఈ పార్కుకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సంకల్పం వల్ల మన ప్రాంతం ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారేందుకు మొదటి అడుగు పడిందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. ఉద్యోగ నియామకాల్లో తొలుత నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదనంగా మిగిలిన వాటిలో మాకవరపాలెం మండలానికి చెందిన వారికే అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రాచపల్లి గ్రామం వద్ద గల 410 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నారని, అందులో భాగంగా మొదటి దశలో 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేస్తారని స్పీకర్ వివరించారు. "ప్రతి 10వ పేజీలో

## రాష్ట్రవ్యాప్తంగా 87 ప్రదేశాలలో 175 ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు

విశాఖలో 700 కోట్లుతో ఏడు ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ప్రతీ నియోజకవర్గంలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ వేలాది మంది యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం మంత్రులు వాసంశెట్టి సుభాష్, డోలా వీరాంజనేయులు





గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రవ్యాప్తంగా 87 ప్రదేశాలలో 175 ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు రూపుదిద్దుకుంటున్నాయని దీని ద్వారా సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించాలని కూటమి ప్రభుత్వం ద్యేయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పరిశ్రమల ఉపాధి కల్పన 10వ పేజీలో

## సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖ శాసన సభ్యులు






## భాగస్వామ్య సదస్సుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ఏర్పాట్లను పర్యవేక్షించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి




## పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి

విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి .. విశాఖ సెంట్రల్ పార్క్ సెంటర్ లోని ఎస్సి బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ




## ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ శ్రీభరత్



(ప్రభాతవార్త విశాఖపట్నం)
విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ మంగళవారం తమ కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ముక్కా శ్రీనుకు రూ.1,21, 329 లు, సింగామాపల్లికి రూ.50 వేలు విలువైన రెండు చెక్కులను వారికి వేర్వేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, ప్రజల ఆపదలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు 10వ పేజీలో

## ఇంజనీరింగ్ పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం నిర్దేశించిన శాతం మేరకు పనులను వారికే కేటాయించాలి

వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్




## ఉమ్మడి విశాఖ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పీపీగా పి.ఎస్.నాయుడు బాధ్యతలు స్వీకరణ




## విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా తేజ్ భరత్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




( ప్రభాతవార్త విశాఖపట్నం)
విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా తేజ్ భరత్ ను నియామకం చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తరం జారీ చేసింది. ఆయన ప్రస్తుతం మెప్మా మిషన్ డైరెక్టర్ గా తేజ్ భరత్ కొనసాగుతున్నారు. కాగా.. విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఇంచార్జ్ కమిషనర్ గా జిల్లా కలెక్టర్ హరిందర ప్రసాద్ కొనసాగారు.

## బయోపైథాన్, జనరేటివ్ ఏఐలు భవిష్యత్తును మలుస్తున్న నూతన సాంకేతికతలు




## జడ్. గంగవరం రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపన

నాబార్డ్ నిధులు రూ.45 లక్షలు మంజూరు




## నూతన విద్యావిధానంపై అవగాహన ర్యాలీ 10లో

## 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



గాజువాక, నవంబర్ 11,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వార్డు వైకాపా అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వెలుగుల పరశురాముడు, వాడపల్లి రామచంద్ర రాజు భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, సరోజినీ, షారోన్, అనిత, సంతోషి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వృద్ధి బ్యాంకింగ్ సర్వీసెస్

విశాఖపట్నం నవంబర్ 11 ప్రభాతవార్త

భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధి నీ ఉపయోగించుకుంటూ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో పెట్టు బడులు పెట్టే ఓపెన్ఎండెడ్ ఈక్విటీ పథ్నక బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ బజాజ్ ఫండ్ను ప్రారంభించి నట్లు ప్రకటించింది. న్యూ ఫండ్ ఆఫర్ 10 న సబ్ స్క్రిప్షన్ కోసం ప్రారంభమై 24న ముగుస్తుంది. ఈ ఫండ్ నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ టిఆర్ఐకి వ్యతిరేకంగా బెంచ్మార్క్ చేయబడింది.భారతదేశం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బిఎఫ్ఎస్ఐ) రంగం అపూర్వమైన వేగంతో రూపాంతరం చెందుతోంది, సాంప్రదాయ బ్యాంకింగ్కు మించి ఎన్.బి. ఎఫ్.సి లు, భీమా సంస్థలు, ఏఎంసి లు, క్యాపిటల్ మార్కెట్లు అత్యాధునిక ఫిన్టెక్లను కలిగి ఉంది.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి

**చదువే మనిషిని మహోన్నతునిగా చేస్తుంది .. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలిమంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విశాఖ సెంట్రల్ పార్క్ సెంటర్లోని ఎస్సి బాలికల కళాశాల వసతి గృహంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ**

విశాఖపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



విశాఖలోని సెంట్రల్ పార్క్ సెంటర్ లోని ఎస్సి బాలికల కళాశాల వసతి గృహంలో మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఆహార నాణ్యతను మంత్రి పరిశీలించారు.విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి మంత్రి సూచించారు. మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్ర బాబు నాయుడు పేద విద్యార్థుల అభ్యున్నతి కృషి చేస్తున్నారన్నారు. చదువే మనిషిని మహోన్నతునిగా చేస్తుందని, చదువు ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త




భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత మోలానా అబుల్ కలాం ఆజాద్కే దక్కుతుందని ఏయూ రెక్టర్ ప్రొఫెసర్ పులిపాటి కింగ్ అన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఎంవిపి ఐఐఎం కళాశాల ప్రాంగణంలో ఆంధ్ర యూనివర్సిటీ, బెల్జియం ఐఫెల్ గ్లోబల్ సహకారంతో మోలానా అబుల్ కలాం ఆజాద్ ట్రస్ట్ డాక్టర్ ఖాజా రహంతుల్లా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్ మరియు ఎంపీ శ్రీ భరత్ హాజరై మోలానా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని అన్నారు. ఆ మహనీయుడి జయంతినే జాతీయ విద్యా దినోత్సవంగా నవంబర్ 11 దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## రెండో రోజు పోస్టల్ టేబుల్ టెన్నిస్ క్రీడలు

విశాఖపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



తపాలా శాఖ ఆధ్వర్యంలో 40వ అఖిలభారత తపాలా టెన్నిస్ టోర్నమెంట్ రెండో రోజు జరిగాయి. మంగళవారం ఎంవిపి కాలనీ ఎస్ 3 స్పోర్ట్స్ రెనో లో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. పురుషుల జట్టు ఈవెంట్లో మొదటి సెమీఫైనల్స్లో తమిళనాడు జట్టు పశ్చిమ బెంగాల్ను 32 తేడాతో ఓడించగా, రెండవ ఫైనల్స్లో తెలంగాణ జట్టు అస్సాంపై 31 తేడాతో విజయం సాధించింది. మహిళా జట్టు ఈవెంట్లో మొదటి సెమీఫైనల్స్లో పశ్చిమ బెంగాల్ జట్టు ఆంధ్రప్రదేశ్ను 30 తేడాతో ఓడించగా రెండో సెమీఫైనల్స్లో గుజరాత్ జట్టు తమిళనాడుపై 31 తేడాతో గెలిచింది.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

విశాఖలోని సెంట్రల్ పార్క్ సెంటర్ లోని ఎస్సి బాలికల కళాశాల వసతి గృహంలో మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతి గృహంలో ఆహార నాణ్యతను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి మంత్రి సూచించారు. మంత్రి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు పేద విద్యార్థుల అభ్యున్నతి కృషి చేస్తున్నారన్నారు. చదువే మనిషిని మహోన్నతునిగా చేస్తుందని, చదువు ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఇంజనీరింగ్ పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు

(ప్రభాతవార్త విశాఖపట్నం)

సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని జోన్ల వారీగా పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లను వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అడిగి తెలుసుకొన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో ఇంజనీర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్ పనుల్లో ఎస్సీ, ఎస్టీ లకు నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన శాతం మేరకు పనులను వారికి కేటాయించే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న బృహత్తర ప్రణాళిక రహదారులకు ఎదురవుతున్న అవరోధాలను గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొంటూ నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, ఇప్పటికే ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రహదారుల పనులను సత్వరమే ప్రారంభించాలని అధికారులను సూచించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ లకు ఇంజనీరింగ్ పనులలో నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన శాతం మేరకు పనులను వారికి కేటాయించే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు కార్యనిర్వాహక ఇంజనీర్లు రాంబాబు, ఎస్ వి ఎస్ రాజు, సుధీర్, దుర్గా ప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు

(ప్రభాతవార్త విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ)గా ఇటీవల ప్రభుత్వం నియామకం చేసిన సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడు మంగళవారం ఉదయం జిల్లా కోర్టులో పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పి.ఎస్.నాయుడు ఛాంబర్ లో జరిగిన అభినందన కార్యక్రమం ఘనంగా హర్షాతిరేకంగా సాగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం న్యాయవాద సంఘానికి చెందిన పలువురు న్యాయవాదులు హాజరై పి.ఎస్. నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం తదితర ప్రాంతాల బార్ అసోసియేషన్లకు చెందిన న్యాయవాదులు కూడా ప్రత్యేకంగా విచ్చేసి ఆయనను ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు, గజమాలతో స్వాగతం పలుకుతూ ఆయన నియామకంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.కె. శ్రీనివాస్, కార్యదర్శి ఎల్. పి.నాయుడు, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఎస్. కృష్ణమోహన్, బార్ కౌన్సిల్ సభ్యులు పి.నర్సింహారావు, కె. రామ జోగేశ్వరరావు, బైపా అరుణ్ కుమార్, జీపి బుగత సత్యనారాయణ, ఏజీపీలు, ఏపీపీలు, జ్యుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పైల సన్నిబాబు పాల్గొని పి.ఎస్. నాయుడును అభినందించారు.

## మాకవరపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన

9వ పేజీ తరువాయి

కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త" ఉండాలన్నదే ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన అని కొనియాడారు. భూములు ఇస్తున్న రైతులకు చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం అందజేస్తామని, ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పారదర్శకంగా అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతం గ్రామాలు, ఇళ్లకు దూరంగా ఉండటంతో పరిశ్రమలకు చాలా అనుకూల మైనదని, పర్యావరణానికి, ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. ఆర్డీవో వెంకట రమణ, పరిశ్రమల శాఖల అధికారులు, మాకవరపాలెం తహసీల్దార్ రమణ, జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, మండల స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్. గంగవరం రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపన

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త:



నర్సీపట్నం-తాళ్ళపాలెం రోడ్డు నుంచి జడ్. గంగవరం వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం శంకుస్థాపన చేశారు. స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి నాబార్డ్ నిధుల నుండి రూ.45 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా 1.60 కిలోమీటర్ల పొడవున రోడ్డు నిర్మాణంతో పాటు, ఒక శ్లాబ్ కల్వర్టును కూడా నిర్మించనున్నారు. ఈ నూతన రోడ్డు నిర్మాణం పూర్తికావడం ద్వారా జడ్. గంగవరం, దుంగలవానిపాలెం గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని స్పీకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి రమణ, టిడిపి మండల అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బయోపైథాన్, జనరేటివ్ ఏఐలు భవిష్యత్తును..

(ప్రభాతవార్త విశాఖపట్నం)

బయోపైథాన్ అనేది బయాలజీ, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మధ్య ఒక వంతెనలా పనిచేస్తుందిఖిఅని మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ తెలిపారు. మంగళవారం ద్వారకానగర్ కార్యాలయంలో "బయోపైథాన్ అవగాహన కార్యక్రమం" పోస్టర్ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, బయోపైథాన్ అనేది ఓపెన్ సోర్స్ పైథాన్ లైబ్రరీ, ఇది బయోఇన్ఫార్మాటిక్స్, కంప్యూటేషనల్ బయాలజీ కోసం రూపొందించబడిందన్నారు. ఇది జీవశాస్త్రవేత్తలు, డేటా సైంటిస్టులు, ఇంజనీర్లు డీఎన్ఏ, ఆర్ఎన్ఏ, ప్రోటీన్ సీక్వెన్సుల వంటి జీవసంబంధిత డేటాను విశ్లేషించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు "సాధారణంగా చెప్పాలంటే బయోపైథాన్ ద్వారా పైథాన్ ప్రోగ్రామింగ్ శక్తిని ఉపయోగించి జీవసంబంధిత డేటాను వేగంగా, కచ్చితంగా విశ్లేషించవచ్చు" అని ఆయన వివరించారు. ఈ సైన్స్ రంగం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు బయోపైథాన్ కోర్సు ప్రాముఖ్యత, విస్తృతమైన కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఈ నెల 15 తేదీ సాయంత్రం 6 గంటలకు ఉచిత వెబినార్ నిర్వహించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా సిఎక్స్ఓ డేటా సైంటిస్టు డాక్టర్ కె.దుర్గా ప్రసాద్ పాల్గొననున్నారు. ఖిఎం బీబీఎస్/ బీఫార్మసీ/ బయోటెక్/ బయో మెడికల్/ ఎలైడ్ లైఫ్ సైన్స్ఖి విద్యార్థులు, ప్రోగ్రామింగ్ భాషల పై అవగాహన ఉన్న విద్యార్థులు ఈ వెబినార్లో పాల్గొనవచ్చు" అని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ఎం. చందన్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సంస్థ వెబ్సైట్ www.millenniumsoftsol.com ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.వివరాలకు 9248753098 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు. విద్యా సలహాదారు కె. దివ్య పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 87 ప్రదేశాలలో..

9వ పేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెదగంట్యాడ ఏపీఐఐసీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా వీరాంజనేయులు, మేయర్ పీలా శ్రీనివాస్, ఎంపీ ఎం.భరత్, ఎంఎస్ఎంఈ చైర్మన్ గండి బాబ్జి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో నిర్వహించిన పరిశ్రమల ప్రోత్సాహక సమావేశాన్ని వీడియో ద్వారా వీక్షించిన అనంతరం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ పెదగంట్యాడ, పెందుర్తి, ముడసరలోవ, గోపాలపట్నం ఏపీఐఐసీ ప్రాంతాల్లో రూ.700 కోట్లుతో కోట్ల వ్యయంతో నిర్మించిన ఏడు ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలో 50 ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం జరిగిందని అన్నారు. పెద గంట్యాడ తహసీల్దార్ అమల, పారిశ్రామిక వేత్తలు, ఏపీ ఐ ఐ సి అధికారులు,వార్డుకార్పొరేటర్లు,కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను..

9వ పేజీ తరువాయి

నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

## నూతన విద్యావిధానంపై అవగాహన ర్యాలీ

(ప్రభాతవార్త విశాఖపట్నం)

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి 2025)పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. దేశంలో విద్యను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానం దోహదపడుతుందని మాతృభాష లో విద్యాబోధన, విద్యాలో సాంకేతికతను అనుసంధానించడం, ప్రపంచస్థాయి ప్రమాణాలను నెలకొల్పడం, అందరికీ సమాన విద్యా అవకాశలు కల్పించడం వంటివి ప్రయోజనకరంగా నిలుస్తున్నాయని ర్యాలీలో పాల్గొన్న గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు పేర్కొన్నారు. కాగా ఎన్ఇపి ప్రయోజనాలపై విద్యార్థులు ప్రత్యేక గోడపత్రికను, నినాదాలతో కూడిన బోర్డులను ర్యాలీలో ప్రదర్శించారు.

## భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

**పోలీసుల సూచనలు పాటించి సహకరించండి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 14, 15 తేదీ లలో విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న 30వ భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ సమ్మేట్ 2025) నేపథ్యంలో ట్రాఫిక్ కాంక్షలు విధించారు. భారత ఉపరాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మాత్యులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులతో పాటుగా 40 దేశాల నుండి సుమారు 3,000 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సదస్సు దృష్ట్యా విశాఖ నగరవాసులు, సాధారణ వాహనదారులు పోలీసుల సూచనల ను పాటించ వలసిందిగా నగర ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. సిటీ డైవర్షన్స్: మూడవ పట్టణం పోలీస్ స్టేషన్ జంక్షన్ నుండి మద్దిలపాలెం ఆర్చ్ వరకు ఇరువైపులా సాధారణ వాహనదారులకు తేదీ నేటి నుండి 16వ తేదీ వరకు ఎటువంటి అనుమతి లేదు.విశాఖ కంటి ఆసుపత్రి జంక్షన్ నుండి సిరిపురం వైపు వచ్చు సాధారణ వాహనదారులు తేదీ 14, 15 వ తేదీలలో విశాఖ కంటి ఆసుపత్రి జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకొని శివాజీ పాలెం మీదుగా హైవేకు చేరుకొని తమ గమ్యస్థానాలను చేరుకొనవలెను.సిరిపురం జంక్షన్ నుండి మూడవ పట్టణం పోలీస్ స్టేషన్ వైపు వచ్చు సాధారణ వాహనదారులు టైకూన్ జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకుని మాస్క్ జంక్షన్ మీదగా తమ గమ్య స్థానాలను చేరుకొనవలెను.నగరంలో కొన్ని ముఖ్యమైన హోటల్స్ అనగా నోవాటెల్, గ్రాండ్ వే, రాడిసన్ బ్లూ, గ్రీన్ పార్క్, ఫోర్ పాయింట్స్, భీమిలి నోవాటెల్, థ పార్క్ ఆయా హోటల్స్ నుండి సదస్సు (ఏయూ గ్రౌండ్స్) వరకు, సిరిపురం జంక్షన్ నుండి ఎన్టీఆర్ భవనం వరకు విఐపిలు వచ్చే సమయంలో వారి బద్రత సౌలబ్యం దృష్ట్యా విఐపి లు ప్రయాణించే రోడ్డుకు ఆనుకొని ఉన్న ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లలో కొద్ది సమయం ట్రాఫిక్ ని నిలుపుదల చేయవలసిన అవసరము ఏర్పడుతుంది. హైవే డైవర్షన్స్ 14, 15వ తేదీలలో నగరంలో అంతర్జాతీయ, జాతీయ స్థాయి ప్రముఖుల పర్యటనలు ఉన్నందున వారి భద్రత దృష్ట్యా ఆ రెండు రోజులు శ్రీకాకుళం, విజయనగరం నుండి అనకాపల్లి వైపు వెళ్ళు అన్ని రకాల భారీ వాహనాలు( పోర్టు వాహనాలు సహా) ఆనందపురం జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకొని పెందుర్తి,సబ్బవరం మీదుగా అనకాపల్లి చేరుకోవలెను అనకాపల్లి నుండి శ్రీకాకుళం విజయనగరం వైపు వెళ్ళు భారీ వాహనాలు లంకెలపాలెం జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకొని సబ్బవరం, పెందుర్తి మీదుగా ఆనందపురం చేరుకొనవలెను పార్కింగ్ ప్రదేశములు: కేంద్ర మంత్రిలకు సంబంధించిన వాహనాలు సిరిపురం, రూరల్ ఎస్పీ బంగ్లా రోడ్డు ద్వారా సదస్సుకు చేరుకొని వేదిక ముందు వైపున గల ఎలైటింగ్ పాయింట్ వద్ద వివిఐపి ని దించి, వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ముందర గల వివిఐపి పార్కింగ్ ప్రదేశము (ఏ1 పార్కింగ్) లో వాహనాలు పార్కింగ్ చేసుకొనవలెను.సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వాహనాలు వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ప్రక్కనగల వివిఐపి పార్కింగ్(పార్కింగ్ ప్లేస్బి) లో పార్కింగ్ చేసుకొనవలెను.విఐపి ప్రోటోకాల్ డెలిగేట్స్ వాహనాలు, రాష్ట్ర మంత్రివర్యుల వాహనాలు సిరిపురం, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ ద్వారా సదస్సు వద్దకు చేరుకొని వేదిక ముందు వైపున గల ఎలైటింగ్ పాయింట్ వద్ద విబిఐపి ని దించి, వైవిఎస్ మూర్తి ఆడిటోరియం ప్రక్కన గల వివిఐపి పార్కింగ్ ప్రదేశము (ఏ3 పార్కింగ్)లో వాహనాలు పార్కింగ్ చేసుకొనవలెను. నోవాటెల్ ,గ్రాండ్ బే,గ్రీన్ పార్క్, ఫోర్ పాయింట్స్, మ్యారిటన్, మొదలగు హోటల్స్ నుండి వచ్చిన విఐపి పాసులుకలిగిన డెలిగేట్స్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల, వాహనాలు అన్నియు, సిరిపురం గుండా 3వ పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ గుండా వెళ్లి సదస్సు వేదిక ముందు వైపున గల విఐపి ఎలిగేట్ పాయింట్ వద్ద విఐపి ని దించి ఏయూ కాలేజ్ బి"గ్రౌండ్ లో వారికి నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకొనవలెను భీమిలి నోవాటెల్, రాడిసన్బ్లూ, పార్క్ హోటల్ నుండి వచ్చే విఐపి పాసులు కలిగిన డెలిగేట్స్ వాహనాలు అన్నియు అరుకు కాఫీ జంక్షన్ వద్ద టర్న్ తీసుకోని , గవర్నమెంట్మెంటల్ హాస్పిటల్ రోడ్ నుండి 3వ పట్టణ పోలీస్ స్టేషన్ జంక్షన్ గుండా వెళ్లి సదస్సు వేదిక ముందు వైపున గల విఐపి ఏలైటింగ్ పాయింట్ వద్ద విఐపి ని దించి ఏయు బి గ్రౌండ్లో వారికి నిర్దేసించిన పార్కింగ్ ప్రదేశలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకొని సదస్సుకు హాజరు కావలెను. సిరిపురము వైపు నుండి మరియు పోలమాంబ గుడి వైపు నుండి వచ్చే డెలిగేట్స్ వారి యొక్క వాహనాలు, పోలమాంబ గుడి దగ్గరలో గల, ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లోనికి ప్రవేశించి, "బి" గ్రౌండ్లో గల ఎలైటింగ్ పాయింట్ వద్ద దింపి, వారి వాహనాలను "బి" గ్రౌండ్లో (డి1 పార్కింగ్ స్థలం) పార్కింగ్ చేసుకొనవలెను. ఈ బి గ్రౌండ్లో వాహనాలు నిండిన యెడల, వారి యొక్క వాహనాలను న్యూటన్ హాస్టల్ ఎడమ వైపున గల పార్కింగ్ ప్రదేశము (డి3) నందు గాని, న్యూటన్ హాస్టల్ వెనుక వైపున గల పార్కింగ్ ప్రదేశము (డి4) నందు గాని, సమత హాస్టల్ ముందర గల పార్కింగ్ ప్రదేశము (డి5) నందు గాని, మెటా హాస్టల్ ముందర గల పార్కింగ్ ప్రదేశము (డి6) నందు గాని వాహనాలను పార్కింగ్ చేసుకొనవలెను.అలాగే మద్దిలపాలెం ఆర్చ్ నుండి వచ్చిన డెలిగేట్స్వాహనాలు బి గ్రౌండ్ లొ ప్రవేశించి బి గ్రౌండ్ ఎలైటింగ్ పాయింట్ వద్ద డెలిగేట్స్ ను దించి బి గ్రౌండ్ లొ పార్కింగ్ (డి1) చేసుకొనవలెను. విశాఖనగరం నందు 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు డ్రోన్లు ఎగుర వేయడం నిషేధించడమైనది.పైనతెలిపిన సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరారు..

## ఎంఎస్ఎంఈ పార్క్ స్థలం మాదే..!

**ఈదులపాక బోనంగి జమీందారు వారసుడు జంగాల రమేష్ స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్కు వినతి పత్రం అందజేసిన జమీందారు వారసుడు**



(ప్రభాతవార్త...పరవాడ)

పారిశ్రామిక ఒడల అభివృద్ధికై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వర్చువల్ పద్ధతిలో ఎంఎస్ఎంఈ పార్క్లను ప్రారంభించారు. అందులో భాగంగా పరవాడలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎం ఈ పార్క్ స్థలంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, ఏపీ ఐ ఐ సీ అధికారులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూమి పూజ చేశారు. ఇదే సమయంలో ఈ స్థలం తమదని ఈదుల పాక బోనంగి జమిందార్ వారసుడు జంగాల రమేష్ వివరించారు. ఈ స్థలంపై కోర్టులో స్టేటస్కో ఉందని చెప్పి దానికి సంబంధించిన కోర్టు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ కి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ సూర్యనారాయణకి, స్థానిక ఎమ్మార్వో నాగరాజులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈదులపాక బోనంగి జమిందార్ వారసుడు జంగాల రమేష్ మాట్లాడుతూ పరవాడ మండలం ఈదులుపాక బోనంగి ఎస్టేట్ జమ్మిందారిగా మా తాతయ్య జంగాల నారాయణరావు ఉండేవారని, 2400 ఎకరాలకు జమీందారీగా ఉంటూ 610 ఎకరాలు జరాతీ భూమిని కొన్నారని అన్నారు అనంతరం ఈ భూమికి శిస్తులు కట్టడం జరిగిందని అన్నారు. శిస్తులు కట్టిన రసీదులు కూడా ఉన్నాయని అన్నారు. అనంతరం 1948 సంవత్సరంలో ఎస్టేట్ ఎబాలిషన్ యాక్ట్ వచ్చిందని, దాని అనుగుణంగా 1950 డిసెంబర్ 15వ తేదీన రికార్డులు రెగ్యులైజేషన్ చేయడానికి మీ వద్ద వున్న రికార్డులు అప్పజెప్పమని అప్పుడు జమీందార్ గారు మా తాతయ్య అయిన జంగాల నారాయణరావుకి నోటీసులు అధికారులు ఇవ్వడం జరిగింది. ఈ నోటీస్ అనుగుణంగా 1951 జనవరి 22వ తేదీన రికార్డులను అనకాపల్లి తహసిల్దార్ మేనేజర్ కాదంబరి జోగారావుకి మా తాతయ్య వద్ద ఉన్న రికార్డుల ను అందజేయడం జరిగింది. రికార్డులను తీసుకున్నట్లుగా కాదాంబరి జోగారావు.. నారాయణరావుకి ఒక ఎక్నాలెజ్మెంట్ ఇవ్వడం జరిగిందని వివరించారు. ఒరిజినల్ ఎక్నాలజీమెంట్ తన వద్దే ఉందని ఈదులపాక బోనంగి జమిందార్ వారసుడు జంగాల రమేష్ అన్నారు. అనంతరం తాము సొంతంగా కొనుక్కున్న 610 ఎకరాల జురాయితి ల్యాండ్ కోసం, ఎస్టేట్లో రావలసిన ఇనాం ల్యాండ్ నిమిత్తం దరఖాస్తులు పెట్టుకోవడం జరిగిందన్నారు.తర్వాత కాలంలో తన తాతయ్యకి ఆరోగ్యం బాగోలేక పోవడంతో ఆయన పరవాడ నుంచి అనకాపల్లికి అనంతరం చెన్నైకి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కాలంలో 1956 సంవత్సరంలో సర్వే సెటిల్మెంట్ టైములో మాకు రావాల్సిన ల్యాండ్ను బంజర్, గయాలు, పోరంబోకు, అనువంశికము అను వివిధ రకాలుగా ల్యాండ్ను చూపిస్తూ రికార్డులో అధికారులు నమోదు చేయడం జరిగింది. అనంతరం ఈ విషయంపై మేము కోర్టులో కేసు వేయడం జరిగింది. ఏపీఐఐసీ వచ్చిన తర్వాత మేము వారిని సంప్రదించి మాకు ల్యాండ్ కాంపన్జేషన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. అప్పుడు వారు కలెక్టర్ ఆఫీసులో ల్యాండ్ టైటిల్ ప్రూవ్ చేసుకోమని అన్నారు. ఏపీఐఐసీ మీద కూడా మేము కోర్టులో కేసు వేసాము. కేసు నెంబర్ : డబ్ల్యూపీ 12970/2017 హైకోర్టు లో ఉందన్నారు. దానిపై కోర్టులో కూడా కేసులు నడుస్తున్నాయని, అలాగే రెవెన్యూ అధికారులు పై కూడా కేసు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నాయని వివరించారు. కోర్టులో ఈ స్థలాలకు సంబంధించి స్టేటస్కో కూడా వున్న నేపథ్యంలో.. ఎం ఎస్ ఎం ఈ పార్కును ఏర్పాటు చేయడం కోసం తగదని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆ వివరాలను తాను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని జంగాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వచ్ఛతలో దేశంలోనే అగ్రస్థానంలో

( ప్రభాతవార్త విశాఖపట్నం)

స్వచ్ఛత అవార్డులలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరోసారి తన సత్తా చాటింది. గత ఏడాది స్వచ్ఛత అవార్డులలో మేజర్ పోర్టులలో ప్రథమ స్థానం పరిశ్రమల విభాగంలో మూడవ స్థానం సాధించిన విశాఖపట్నం పోర్ట్.. ఈ ఏడాది పరిశ్రమల విభాగంలో దేశంలోనే ప్రథమ స్థానం సాధించింది. ముంబైలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పోర్టులు, షిప్పింగ్, జలరవణ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా మొదటి బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా పోర్ట్ ఉద్యోగులను అధికారులను పోర్ట్ చైర్పర్సన్ డా.ఎం.అంగముత్తు ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు విశాఖపట్నం పోర్ట్ ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని అన్నారు. కేంద్ర నౌకలను శాఖ మంత్రి మార్గదర్శకంలో 1.జనభాగిదారీ, 2.అమ్మ పేరుతో ఒక మొక్క, 3.సఫాయి మిత్ర సురక్షా తదితర మూడు ప్రధాన అంశాలను విజయవంతంగా అమలు చేశామని, ఈ విజయం ప్రతి ఉద్యోగి, వ్యాపార భాగస్వామి, పీపీపీ నిర్వాహకులు పోర్ట్ యూనియన్లు, స్థానిక ప్రజలు అందరికీ చెందుతుందని చైర్ పర్సన్ వెల్లడించారు.స్వచ్ఛతా పఖ్వాడా అవార్డులు ప్రతి సంవత్సరం కేంద్ర పోర్టులు నౌక జలరవాణా శాఖ ద్వారా పోర్టులు, సముద్ర యాన సంస్థలు, సంబంధిత సంస్థల స్వచ్ఛతా కార్యక్రమాలు, వ్యర్థ నిర్వహణ, హరిత చర్యలు, కమ్యూనిటీలు పాలు పంచుకోవడం ఆధారంగా ప్రదానం చేస్తారు. స్వచ్ఛతా అవార్డులలో ఈ ఏడాది మొదటి మూడు స్థానాల్లో నిలిచిన సంస్థలు1వ స్థానం-విశాఖపట్నం పోర్టు అథారిటీకి, 2వ స్థానం - శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్ అథారిటీ, కోల్కతాకు, 3వ స్థానం - ఇండియన్ మెరిటైమ్ యూనివర్సిటీకి దక్కింది.ఈ విజయాన్ని సాధించడానికి విశాఖపట్నం పోర్ట్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వీటిలో విస్తృత స్థాయిలో పరిశుభ్రతా కార్యక్రమాలు, పచ్చదనాన్ని పెంపొందించడం, ల్యాండ్స్కేపింగ్, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ చర్యలు, మెకానైజ్డ్ డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్, "హరిత సాగర్", "స్వచ్ఛత హీ సేవా" మిషన్ల క్రింద ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు ముఖ్యమైనవి. ఈ విజయంతో విశాఖపట్నం పోర్టు అథారిటీ దేశంలో స్థిరమైన, పర్యావరణ హితమైన పోర్ట్ కార్యకలాపాలను నిర్వహించడంలో తనకు సాటిలేదని మరోసారి నిరూపించింది. "స్వచ్ఛ భారత్ - స్వస్థ భారత్, వికసిత భారత్ !!2047" అనే భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విశాఖపట్నం పోర్ట్ ముందుకు వెళుతోంది.ముంబై లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ ఛైర్మన్ డా.ఎం. అంగముత్తు ఈ అవార్డు ను కేంద్ర మంత్రి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి. వేణుగోపాల్, చీఫ్ ఇంజనీర్ ఎన్.ఎస్.ఆర్.సి. మూర్తి, సీఎఈ రామప్రసాద్, సీఎంఓ డా.ఎస్.ఉషాదేవి, పాల్గొన్నారు.

## భాగస్వామ్య సదస్సుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విజయవంతముగా పూర్తి కావడానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.నగరానికి విచ్చేయనున్న దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు , ప్రముఖుల కోసం ఇప్పటికే పోలీసు అధికారులు మరియు సిబ్బందితో నిరంతర నిఘాతో, నగర ప్రజల భద్రతతో పాటుగా నగరానికి వచ్చు విదేశీ ప్రతినిధులకు, వి.ఐ.పిలకు, సదస్సులకు పూర్తి భద్రతా చర్యలు చేపట్టమైనదన్నారు నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హోటల్స్ లో, లాడ్జీలలో,రిసార్టులలో,గెస్ట్ హౌస్ లలో నగర పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారనీ స్పష్టం చేశారు..ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ వద్ద గల సదస్సు ప్రాంగణం వద్దా , హెలిపాడ్ ల వద్దా మరియు సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారన్నారు.సదస్సుకు వచ్చే ప్రతినిధులు, వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారనీ తెలిపారు.బందోబస్తును పలు కేటగిరిలుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించడం జరిగినదన్నారు.లీనగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్,గార్డులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్రఅధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ భద్రతా ఇతర ఏర్పాట్లను చర్చిస్తున్నామని అన్నారు.ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో సదస్సు చుట్టూ ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు.ఆర్.ఓ.పి లు,ఏ.ఎస్.సి టీంలతో నగరంలో వి.ఐ.పి లు, సదస్సుకు వస్తున్న ప్రతినిధులు ప్రయాణిస్తున్న రహదారులను అనుక్షణం తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా మంగళవారం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియం నందు ఈ బందొబస్తు లో విధులు నిర్వహించనున్న అధికారులతో ఆయన ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు..

## సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖ శాసన సభ్యులు

సింహాచలం, నవంబర్ 11, ప్రభాత వార్త



మంగళవారం భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావం సమ్మేళనంగా శ్రీ సింహాద్రి అప్పన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి సింహాచల క్షేత్రంలో మంగళవారం నాడు ప్రముఖ ప్రజా ప్రతినిధులు స్వామివారి సన్నిధికి విచ్చేసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు, విశాఖ దకిణ నియోజకవర్గ శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ విప్ శ్రీ గణబాబు, దంపతులు, పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేశ్ బాబు, మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ చైర్మన్ పి.వి.జి. కుమార్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. వీరిని ఆలయ కార్యనిర్వహణాధి కారి సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు సాదరంగా ఆహ్వానించారు.ముందుగా ప్రముఖులు కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం శ్రీ స్వామివారి దర్శనం చేసుకుని, వేద పండితులచే వేదాశీర్వచనం స్వీకరించారు. ఆలయ పరంపర ప్రకారం వారికి శ్రీ స్వామివారి ప్రసాదాలు అందజేయబడినవి. కార్పొరేటర్లు పిసిని వరాహ నరసింహం, బల్ల శ్రీనివాసరావు, మధు పాల్గొన్నారు.

## ప్రతి పరీక్షను పబ్లిక్ తరహాలోనే నిర్వహించాలి

ఆనందపురం, నవంబర్ 11, ప్రభాతవార్త



ప్రతి పరీక్షను పబ్లిక్ తరహాలోనే నిర్వహించాలని అందుకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధత చేయాలని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్ ఆదేశించారు. ఆనందపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న హెల్ప్ ఆసెస్‌మెంట్ టర్మ్ 1 పరీక్షలను మంగళవారం పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పరీక్షల నిర్వహణలో పాటించవలసిన నిబంధనలపై పలు సూచనలిచ్చారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా మార్గదర్శకాలను అనుసరించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. మండలం విద్యాశాఖా ధికారి కె.గంగరాజు, ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు, సిఆర్‌పి వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం..

మాధవధార, నవంబర్ 11, ప్రభాతవార్త



మాధవధారలో గల సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఆలయంలో మంగళవారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివాలయ మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టు వస్త్రాలతో, వివిధ రకాల పూలమాలలతో అలంకరించి వేదికపై అధిష్ఠింపజేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ కళ్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్ర నామాలు చదివి కళ్యాణంను కమనియంగా జరిపించారు. దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాష్ట్ర రెల్లి అఖిల భారత్ సఫాయి కాంగ్రెస్ మెంబెర్‌గా పోడోగు ఎర్రిబాబు



సింహాచలం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన రాష్ట్ర రెల్లి అఖిలభారత సఫాయి కాంగ్రెస్ ఎన్నికలులో మెంబర్‌గా పొడుగు ఎర్రి బాబు ఎన్నికయ్యారు. అదేవిధంగా సింహాచలం దేవస్థానం ఎస్సీ సంఘం రెల్లి సానిటరీ సెక్షన్ అధ్యక్షులుగా ఎన్నిక అయినట్లు రెల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోపిడి అప్పారావు తెలియజేశారు. ఎన్నికైన సందర్భంగా స్థానిక రెల్లి సంఘం నాయకులు అభినందించి సాలువ కప్పి సన్మానించారు.

## ఆనందపురం మండలంలో భవన నిర్మాణాలపై వుడా ఆరా..!

### పంచాయితీలో అధికారులు పర్యటన

ఆనందపురం, నవంబర్ 11, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని వివిధ పంచాయితీలలో వుడా అధికారులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. దీంతో ఈ విషయం చర్చనీయాంశమైంది. జీవీఎంసిలో భీమిలి నియోజకవర్గాన్ని విలీనం చేయడానికి గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించిన నేపథ్యంలో వుడా అధికారులు పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది విలీనం ప్రక్రియలో భాగమేననే ప్రచారం జరుగుతోంది. వుడా అధికారులు తమ పర్యటనలో భాగంగా పంచాయితీ కార్యాలయాలలో గల ఇళ్ల నిర్మాణాలకు సంభంచిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే నిర్మించిన భవనాలతో పాటు, నిర్మాణంలో ఉన్న భవంతుల అనుమతులపై ఆరా తీస్తున్నారు. వుడా అనుమతులతో ఎన్ని భవనాలు నిర్మించారు? పంచాయితీ అనుమతులతో ఎన్ని భవనాలు నిర్మాణమయ్యాయి? అన్న వివరాలను పరిశీలిస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు కోసం ఇంకా ఎన్ని దరఖాస్తులు పంచాయితీ కార్యాలయాలకు వచ్చాయి అన్న వివరాలను సేకరిస్తున్నారు. ఈ మేరకు మండలంలోని అన్ని పంచాయితీ కార్యాలయాల్లో అధికారులు పర్యటిస్తూ వివరాలు సేకరిస్తున్నారు.

### ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా

## సీనియర్ న్యాయవాది పిఎస్ నాయుడు నియామకం

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది పిఎస్ నాయుడు నియమితులయ్యారు, ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమోదంతో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జీవో జారీ చేశారు. పిఎస్ నాయుడు ఈ పదవిలో మూడు ఏళ్ల కొనసాగుతారు. ఉమ్మడి విశాఖపట్నం పరిధి లోని విశాఖ జిల్లా, అనకాపల్లి జిల్లా, ఏఎస్ ఆర్ జిల్లా పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్లనే సెషన్స్ కేసులతో పాటు ఎస్సెన్షియల్ కమోడిటీ యాక్ట్, ఫైనాన్షియల్ డిపాజిట్ యాక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్, ఐక్స్ యాక్ట్ లాంటి ప్రత్యేక చట్టాలకు సంబంధించి ప్రధాన జిల్లా కోర్టు పరిధిలోని కేసులు ప్రభుత్వం తరఫున వాదిస్తారు. 2016 2021 మధ్య కాలంలో ఇదే పదవిలో పనిచేసి న్యాయవాద వర్గాలలోనే కాకుండా ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు పొంది అనుభవజ్ఞులైన ఈ సీనియర్ న్యాయవాది ని మరలా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించడం ప్రశంసనీయం. పిఎస్ నాయుడు నియామకం పట్ల విశాఖ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.కే శ్రీనివాస్, కార్యదర్శి ఎలిపి నాయుడు, బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ ఎస్.కృష్ణమోహన్, బార్ కౌన్సిల్ సభ్యులు పి.నర్సింగరావు, కె రామ జోగేశ్వర రావు, బైపా అరుణ్ కుమార్, న్యాయవాదులు కె.వి రామమూర్తి, పివికె కిషోర్, కె ఆర్ రవి, ఎస్ రామ్మూర్తినాయుడు, రెడ్డి కృష్ణమూర్తి, జి.పి బుగత సత్యనారాయణ, స్పెషల్ పిపి బత్తి రాజశేఖర్, కన్నూరు అప్పలనాయుడు, రాష్ట్ర జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పైల సన్నీ బాబు హర్షం వ్యక్తం చేశారు ఆయన నియామకం కోర్టుల గౌరవాన్ని పెంచుతుందని ప్రశంసించారు.

## ఆరిలోవలో రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్ 11, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12 వార్డు ఆరిలోవ పార్వతి నగర్, బిసి కాలనీ కొండ వాలు ప్రాంతంలో మంగళవారం రక్షణ గోడ నిర్మాణ కొరకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి హాజరై పూజా కార్యక్రమాలలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా ఉంటూ... రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. కొండవాలు ప్రాంత ప్రజల రక్షణ కొరకు జీవీఎంసీ నిధులతో సుమారు 1.26 లక్షల వ్యయంతో ఆర్.సి.సి రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు గాడి సత్యం, ఒమ్మి సన్యాసిరావు, బుడిమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజుతో పాటు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### నేడు వుమెన్స్ అండర్ 19 ఫైనల్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్‌లో

## తలపడనున్న ఆంధ్రా వర్సెస్ కర్ణాటక బెంగాల్ టీమ్‌పై ఫైనల్‌కి చేరుకున్న ఆంధ్ర టీమ్

విశాఖపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



వుమెన్స్ అండర్ 19 టిట్వంటీ ట్రోఫీ ఎలైట్ ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్ర వర్సెస్ కర్ణాటక జట్లు తలపడనున్నాయి. కలకత్తా లోని జె.యు. సెకండ్ క్యాంపస్ సాల్ట్ లేక్ గ్రౌండ్‌లో నవంబర్ 12వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఈ ఫైనల్ మ్యాచ్ జరగ నుంది. నవంబర్ 10వ తేదీ కలకత్తాలోని ఆదిత్య అకాడమీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో కలకత్తా హోం టీమ్ బెంగాల్‌పై ఆంధ్ర జట్టు విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది. బెంగాల్ టీమ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా, 20 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. ఆంధ్ర బౌలర్స్ తమన్నా 4 ఓవర్లలో 15 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీయగా, దీప్తి 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 2 వికెట్లు, అంజనా, రిషిక చేరో వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ కి దిగ్గిన ఆంధ్ర టీమ్ లో సేతు సాయి 33రన్స్, గ్రేష్మ సైనీ 27 రన్స్ సాధించగా 17.4 ఓవర్లలోనే 91 పరుగులు కొట్టి ఫైనల్స్‌కి చేరుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తమన్నా నిలిచింది. మంగళవారం కర్ణాటక తో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్ర టీమ్ విజయం సాధించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ శుభాకాంక్షలు తెలిపింది.

## స్వాతంత్ర్యం పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయ నాయకుడు మోలానా అబుల్ కలాం ఆజాద్

### విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

స్వాతంత్ర్యం పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయ నాయకుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ అని నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో మంగళవారం మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ బాగ్చి మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోలానా గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఖిలాఫత్ ఉద్యమం ,సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల వంటి స్వాతంత్ర్య సంగ్రామాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవిస్తూ దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. మోలానా ఆజాద్ 1888 నవంబరు 11న మక్కాలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్యం తరువాత దేశ తొలి విద్యాశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించి భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారన్నారు. వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, బాలికా విద్యా ప్రోత్సాహం మరియు వృత్తి విద్యా అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రదానం చేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 11న ఆయన జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం"గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు.

## ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ సంక్షేమం కోసం కృషి

### అధ్యక్షులు కరణం కనకారావు

గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త



ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ సంక్షేమం కోసం కృషి అహర్నిశలు కృషి చేస్తున్నామని అధ్యక్షులు కరణం కనకారావు పేర్కొన్నారు. మంగళవారం ఏపీ ఐఐసి ఆటో నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు కరణం కనకరావు మాట్లాడుతూ సొంత భవనానికి స్థలము కేటాయించి భూమి పూజ చేసి న గాజువాక శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పల్లా చేసిన మేలు అసోసియేషన్ ఎప్పటికి మార్చి పోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చట్టి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు, అచ్చిబాబు, పాపారావు, పరదేశి, ప్రసాదు, రమణ, ఎల్జి శ్రీహరి, బాలు, గిరి, రేణుక, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సినర్జీస్ కార్మికుల ఆందోళనకు మద్దతుగా గాజువాక వైఎస్ ఆర్‌టీయూసీ



గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త

దువ్వాడ వీఎస్ఈజెడ్ ఆవరణలో సినర్జీస్ కంపెనీ కార్మికులకు తమ జీతాలు బకాయిలు చెల్లించాలని సుమారుగా 50 రోజులుగా ఆందోళన చేస్తున్నా కార్మికులకు గాజువాక వైఎస్ఆర్‌టీయూసీ మద్దతు తెలియజేసింది. రాష్ట్ర వైఎస్ఆర్‌టీయూసీ జోనల్ ఇంచార్జి, పి వీ సురేష్, జిల్లా అధ్యక్షులు రాయపురెడ్డి అనిల్ కుమార్, వైసీపి రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి మార్థపూడి పరదేశి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా కష్టమైన, తక్కువ జీతాలుతో సంస్థను నమ్ముకొని కష్టపడి పనిచేస్తున్న కార్మికులను వంచించడం న్యాయం కాదని, ఇదే సంస్థ ఇక్కడ లాభాలతో వేరే చోట్ల పెట్టుబడులు పెడుతూ ఇక్కడ కార్మికులను వంచన చేయడం అన్యాయం అని అన్నారు. సుమారుగా వెయ్యి మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడేలా యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సరికాదని అన్నారు. అధ్యక్షులు పిట్టా రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలనుండి పి ఎఫ్, ఈ ఎస్ఐ కూడా చెల్లించకపోవం, ఏడు నెలలుగా పని చేసిన కాలానికి జీతాలు చెల్లించకపోవటం చట్టారీత్యా డి సీ ఎల్ వారు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్థానిక ఎం పీ, ఎమ్మెల్యే భాద్యతలుగా తీసుకోని కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. వాసా అప్పల రెడ్డి, చంద్రశేఖర్ శకునాలా, ధర్మపురి చక్రవర్తి, యూనియన్ నాయకులు, జగన్, దాస్, శ్రీనివాస్, సత్తిబాబు, డి వీ ఆర్ రెడ్డి, సుదర్శన్ శంకర్ రావు పాల్గొన్నారు.

### మాకవరపాలెం మహిళా సమాఖ్యకు 14.32 లక్షల లాభం సభ్యులకు

## లాభాల వాటా చెక్కును అందజేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

మాకవరపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త



మహిళలు ఐక్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మాకవరపాలెం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మార్ట్ ద్వారా కేవలం 22 నెలల వ్యవధిలో 14.32 లక్షల రూపాయల నికర లాభాన్ని ఆర్జించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమాఖ్య సభ్యులకు ఈ లాభం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 14,320 మంది సభ్యులకు గాను, ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున మొత్తం 14.32 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, స్థానికంగా తయారైన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించి, వాటిని విక్రయించడం ద్వారా లాభాలు గడించడం గొప్ప విషయమన్నారు. మాకవరపాలెం సమాఖ్య పనితీరు ఇతర సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ప్రశంసించారు. డిఆర్‌డిఎ పిడి అనకాపల్లి సచిదేవి, మాకవరపాలెం ఎమ్మార్వో రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, మండల పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు అధికారులు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు చేయని డ్రైయినేజీని సొంతంగా నిర్మించుకున్న నేరెళ్లవలస ప్రజలు



పద్మనాభం, నవంబరు11, ప్రభాతవార్త

మండలంలో నేరెళ్లవలస గ్రామంలో డ్రెయినేజీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు ముందుకు రాకపోవడంతో గ్రామ ప్రజలు సొంతంగా నిర్మించుకుంటున్నారు. ఎవరో వస్తారు ఏదోచేస్తారు ఎదురుచూసి మోసపోకు మా అని పాటని ఈ గ్రామ ప్రజలు నిరూపించుకున్నారు. అయితే ఈ గ్రామంలో చాలా సంవత్సరాల క్రితం సిసి రోడ్డు నిర్మించి డ్రెయినేజీని ఏర్పాటు చేయలేదు. దీంతో ఇళ్లల ముందు మురికి నీరు నిల్వుఉండిపోవడంతో భరించలేని వాసన వస్తుంది. దీంతో అధికారులకు, పాలకులకు చాలా సంవత్సరాల నుండి చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దీంతో గ్రామంలో ఇల్లులు కట్టుకున్న వారు వారి ఇంటి ముందు సొంతంగా డ్రెయినేజీని నిర్మించుకుంటున్నారు.

## అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే సాధ్యం

గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త



అభివృద్ధి సంక్షేమం తెదేపా తోనే సాధ్యం అని 65వ వార్డ్ కార్పొరేటర్ బి ఎన్ పాత్రుడు అన్నారు. మంగళవారం వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను జీవీఎంసీ అధికారులు జీవీఎంసీ ఎస్పై, వర్క్ ఇన్స్పెక్టర్లుతో కలిసి ప్రారంభించబోయే పనులను వార్డ్ కార్పొరేటర్ బిఎన్ పాత్రుడు పరిశీలించారు. వికాస్ నగర్ నుండి ప్రియదర్శిని కాలనీకి వెళ్లే రోడ్డు ను అరవై అడుగుల రోడ్డుగా, ఆధునికరించడం కొరకు వంతెన పునర్నిర్మాణం చేపట్టడంతో అక్కడ ప్రజలు చాలా కాలంగా గెడ్డ వలన ఎదుర్కొంటున్న సమస్య పరిస్కారం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే మార్గంలో రాజీవ్ క్రీడా ప్రాంగణము, ఇండోర్ స్టేడియం ప్రారంభం అయిన తర్వాత ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిందని, రోడ్డుని విస్తరించటం వలన ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆనందపడ్డారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, వార్డ్ సెక్రటరీ కర్రి కృష్ణ, నక్క భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కళకళలాడిన రెడ్డిపల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం



పద్మనాభం, నవంబరు 11, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో బాబాజీ మఠంలో ఉన్న వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం కార్తీక మాసం సందర్భం గా మంగళవారం భక్తులతో కళకళలాడింది. వేకువ జాము నుండి ఆలయ అర్చకులు ముద్దురామ శర్మ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే స్వామివారిని పూలమాలలతో ఆకర్షణీయంగా అలంకరించారు. అనంతరం పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు విశేష పూజలు చేసారు.



## బైక్ పైనుంచి తూలిపడి యువకుడి మృతి

ఆనందపురం, నవంబర్ 11, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని మామిడిలోవ వద్ద సర్వీస్ రోడ్లో మోటార్ బైక్ నుంచి తూలిపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఆనందపురం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం గ్రామానికి చెందిన ఇరుసు సోమేశ్వరరావు (40) అతని బావమరిది ప్రసాద్ మంగళవారం ఉదయం మోటార్ బైక్ పై బయలుదేరి గోపాలపట్నం వద్ద గల బాజీ జంక్షన్ కు వెళ్తున్నారు. వారు మామిడిలోవ సమీపానికి చేరుకొనేసరికి రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్‌ను వారు గమనించక పోవడంతో స్పీడ్‌గా వెళ్తున్న మోటార్ బైక్ స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపు తప్పింది. ఈ సంఘటనలో మోటార్ బైక్ వెనుక వైపు కూర్చున్న సోమేశ్వరరావు తూలి రోడ్డుపై పడిపోయాడు. ఈ సంఘటనలో సోమేశ్వరరావు తలకు తీవ్ర గాయం కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రసాద్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ఈ మేరకు ఆనందపురం పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అరకు కాఫీని ప్రోత్సహించడం అందరి బాధ్యత

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త:

మన ప్రాంత గిరిజనులు పండించిన అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందని, దానిని ప్రోత్సహించి, మన బ్రాండ్‌ను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ప్రాంతంలో డిఆర్‌డిఏ సెర్ప్ వారు ప్రోత్సాహంతో డ్వాక్రా మహిళలచే నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, అరకు కాఫీ కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. తాను ఇటీవల లండన్ వెళ్ళినప్పుడు అక్కడ కూడా అరకు కాఫీ షాపును చూసి ఆశ్చర్యపోయానని, మన కాఫీ ఫ్లేవర్‌ను ఇష్టపడే వారి సంఖ్య ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని అన్నారు. నర్సీపట్నంలో మొట్టమొదటి స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన నిర్వాహకురాలు లోవదేవిని స్పీకర్ అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అరకు కాఫీ ప్రమోషన్ సీఈఓ రామ్‌కుమార్ వర్మ కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం చాలా మంది చెన్నై కాఫీ వంటి ఇతర బ్రాండ్లను ఆదరిస్తున్నారని, కానీ భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ అరకు కాఫీ కావాలని అడిగే పరిస్థితి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మార్పు మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం లో ఇకపై జరిగే ఎలాంటి శుభకార్యక్రమాలైనా, పెళ్లిళ్ల అయినా, పుట్టినరోజు వేడుకలైనా, చివరికి ఇంటికి వచ్చే అతిథులకు అయినా... అందరూ అరకు కాఫీనే ఇచ్చి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా చూపి, తమ ప్రాంతాల్లో అరకు కాఫీని ప్రోత్సహించాలని ఆయన కోరారు. దీనివల్ల గిరిజన రైతులకు, స్టాల్స్ పెట్టుకునే వారికి, అందులో పనిచేసే సిబ్బందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని, మన రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణమ్మ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం జనసేన నియోజవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ కవచధారిగా యోగ సిద్ధాంజనేయ స్వామి

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త:



జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి కార్తీకమాసం 3వ మంగళవారం సందర్భంగా సువర్ణ కవచధారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఎ శ్రీకాంత్ ఆచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో సింధూర అర్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి రూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయ సన్నిధానంలో భక్తులచే సామూహికంగా సుందరాకాండ పారాయణం జరిగింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, పరిసర ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## శ్రీ విశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త:



పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ఉదయం జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానమును సందర్శించి పరమశివునికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళు మంత్రి వాసంశెట్టికి దేవస్థానం వద్ద ఘన స్వాగతం పలికారు. వాసంశెట్టి శ్రీ విశ్వేశ్వరస్వామి వారికి విశేష అర్చనలు నిర్వహించారు. ఆలయ ఇంచార్జి ప్రధాన అర్చకులు బాదంపూడి విశ్వేశ్వరరావు, బాదంపూడి సదాశివ, బాదంపూడి ప్రసాద్‌లు మంత్రిచే ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రికి పరివెట్టం చుట్టి పండిత ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ రావి చెట్టు చెంతన ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని దీపారాధన చేశారు. ఆలయంలో దాదాపు అరగంటకు పైగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళు, ఉద్యోగి రామారావులు మంత్రికి ఘన వీడ్కోలు పలికారు.

## యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం


### ఎంఎస్‌ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్

ఆరిలోవ, నవంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రవ్యాప్తంగా 87 ప్రదేశాలలో 175 ఎంఎస్ఎంఈ పార్కులు రూపుదిద్దుకుంటున్నాయని దీని ద్వారా సుమారు లక్ష మందికి యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 13వ వార్డు పైనాపిల్ కాలనీ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పరిశ్రమల ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నగర మేయర్ పీలా శ్రీనివాస్, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ, హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో నిర్వహించిన పరిశ్రమల ప్రోత్సాహక సమావేశాన్ని వీడియో ద్వారా వీకించిన అనంతరం ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ పెదగంట్యాడ, పెందుర్తి, పైనాపిల్ కాలనీ, గోపాలపట్నం తదితర ఏపీఐఐసీ ప్రాంతాల్లో రూ.700 కోట్లుతో కోట్ల వ్యయంతో నిర్మించిన ఏడు ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలో 50 ఎం ఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం జరిగిందని అన్నారు. పరిశ్రమల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని 70 శాతం ప్రైవేట్ పెట్టుబడులు, 30 శాతం ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ పార్కులు ఏర్పడుతున్నాయి అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో జరగబోయే సీఐఐ సదస్సులో దాదాపు పది లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డ్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, పార్టీ సీనియర్ నాయకులు పాత్రికొండ ధర్మారావు, పారిశ్రామిక వేత్తలు, ఏపీ ఐ ఐ సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్‌లు పంపిణీ



ఆనందపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఆనందపురంలో ఉన్న ఎస్క్వైర్ గో కార్టింగ్ క్రీడా ప్రాంగణం యజమాని, కోడూరు సర్పంచ్ బొడ్డేటి వెంకటరమణ ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 30 స్పోర్ట్స్ టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు విద్యార్థులకు షర్ట్‌లను అందించామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని వెంకట రమణ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మూర్తి, ప్రసాద్, బుజ్జి, వెంకటరాజు పాల్గొన్నారు.




## మానవత్వం చాటిన పోలీస్.. అగ్ని ప్రమాద బాధితులకు వితరణ

**ఏటపాక: నవంబర్ 11, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నల్లకుంట గ్రామం లో గత రాత్రి జరిగిన అగ్నిప్రమాదం వల్లన రెండు తాటాకుల ఇల్లు దగ్ధం అయిన సంఘటన విదితమే.తెల్లం శీను,తెల్లం సత్యరాజు లకు చెందిన ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి పూర్తిగా కాలిపోయాయి. దీంతో బాదితులు కట్టుబట్టల తో ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ సంఘటన పై చలించిన స్థానిక ఎస్సై అప్పలరాజు సంఘటన స్థలానికి వచ్చి బాధితులతో మాట్లాడి ఐదు వేలు నగదును రెండు రైస్ బ్యాగులను అలాగే నిత్యావసర వస్తువులను ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అగ్ని ప్రమాద బాధితులకు సహాయంగా ఉంటామన్నారు.

## నీరు, అడవి, భూమి కాపాడటమే బిర్సా ముండాకు ఇచ్చే నిజమైన ఘన నివాళి: ఆదివాసీ గిరిజన సంఘం

**పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త**



ఆదివాసీ పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా పాడేరులో జరిగింది. బిర్సా ముండా చిత్రపటాన్ని నివాళులర్పించిన అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనరస జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు జార్ఖండ్ రాష్ట్రంలో బ్రిటిష్, స్వదేశీ భూస్వాములచే బానిసలుగా ఉన్న ఆదివాసీ ప్రజల కోసం పోరాడారు. భారతీయ భూస్వాములను ఆధిపత్య కులాలను అత్యంత ధైర్య సాహస ధీరత్వంతో ఎదిరించి గిరిజనుల సంస్కృతిని గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరుడు బిర్సా ముండా. జల్, జంగిల్, జమిన్ (నీరు, అడవి, భూమి) ఆదివాసీలా హక్కు, తమ ప్రాంతం లో స్వయం పాలన కావాలని గొప్ప ఆశయం కోసం చిన్న వయసులోనే తన జీవితాన్ని త్యాగం చేసిన బిర్సా ముండా. భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. జల్, జంగిల్, జమిన్ (నీరు, అడవి, భూమి) కాపాడటమే బిర్సా ముండా కు ఇచ్చే నిజమైన ఘన నివాళి అంతేకాని బిర్సా ముండా దినోత్సవం పేరుతో ఓటుబ్యాంక్ రాజకీయం కోసం గిరిజనుల అస్థిత్వాన్ని దెబ్బ తీయడం కాదని అన్నారు.కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సాగిన ధర్మాన్నపడాల్, జిల్లా నాయకులూ లక్కు, నర్సయ్య, కృష్ణారావు, దాస్, సూర్యనారాయణ ఎం ఎం శ్రీను చిట్టిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో అరకులోయలో పోలీసులు ముమ్మర తనిఖీలు

**అరకులోయ, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఢిల్లీ లో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం అల్లూరి జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి నేతృత్వంలో అరకు ఎస్సై జి గోపాలరావు ఆధ్వర్యంలో అరకులోయ లో ముమ్మర తనిఖీలు జరిగాయి. దీనిలో భాగంగా అరకలోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన పద్మాపురం ఉద్యాన వన కేంద్రం, గిరిజన మ్యూజియం, కాఫీ మ్యూజియం సుంకరమెట్ట కాఫీ తోటలు, ఉడెన్ బ్రిడ్జి తదితర సందర్శిత ప్రాంతాలతో పాటు అరకు రైల్వే స్టేషన్, బస్సు స్టేషన్ ల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో అనుమానితులను క్షుణంగా తనిఖీ చేశారు. అలాగే ఎవరి మీదైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియపరచారు.

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులను మెరుగైన వైద్యానికి తరలింపు

**రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త**



జడ్డంగి పి. హెచ్. సి లో జ్వరంతో వైద్యసేవలను పొందుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావును మెరుగైన వైద్యానికి రాజమండ్రి రిఫర్ చేసి తరలించినట్లు డా. పావని తెలిపారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో ఉన్న రామారావు ను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు పార్టీ శ్రేణులు తో కలిసి వచ్చి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని సహాకారాన్ని అందించారు. పెదిరెడ్ల సత్తిబాబు, నక్కా రాజు, బంటుపల్లి చంద్రరావు ఉన్నారు. వైస్సార్సీపీ నాయకులు కొంగర మురళికృష్ణ, అడపా కామేశ్వ రావు, ఆధ్య రమేష్, కొప్పిశెట్టి దుర్గబాబులు, జడ్డంగి ఎస్.ఐ చినబాబు, అంకం రవికుమార్, పుట్టా రామరాజు, జడ్డంగి అంగన్వాడీ వర్కర్స్ రామారావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు.

## ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త**



పాడేరు పట్టణ ఒకటవ సెగ్మెంట్ ఎంపీటీసీ చల్లా చిట్టెమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఈ విషయం తెలుసుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎంపీటీసీ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మీరు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎంపీటీసీ కి వారి కుటుంబానికి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి భరోసా కల్పించారు.

## పెదవలస "దిగ వీధి"లో మంచినీటి సరఫరకు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పర్యటన

**గూడెం కొత్తవీధి,నవంబర్ 11, ప్రభాతవార్త**

వార్త ప్రభావం

మండలంలోని పెదవలస పంచాయతీ కేంద్రంలో గల "దిగ వీధి" గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను వెలికితీస్తూ మంగళవారం "వార్త" పత్రికలో ప్రచారమైన " కొనసాగుతున్న మంచినీటి కష్టాలు..ఊట నీరే ఆదారం.." అంటూ వార్తను ప్రచురించింది. దీనిపై వెంటనే పంచాయితీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి దిగ వీధి గ్రామంలో పర్యటించి, నీరు సరఫరా జరగడానికి పైప్ లైన్ లో ఏదో కూరుకుపోయి ఉంటుందని గుర్తించి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ జి.కరుణ, ఏఈ కళ్యాణ్ బాబు,డిప్యూటీ తహసిల్దార్, పెదవలస పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులందరూ పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగాలి

**- జిల్లాలో రెండు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు వర్చువల్ రూపంలో శంకుస్థాపన - కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**










**పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త**

గిరిజన ఉత్పత్తుల ద్వారా ముడి సరుకులు తయారుచేసి గిరిజనులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా జిల్లాలో పాడేరు, రంపచోడవరం నియోజకవర్గంలో రెండు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి వెర్చువల్ రూపంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గంలో చింతపల్లి గ్రామంలో 15 ఎకరాల భూమి లో 11 కోట్ల వ్యయంతో మరియు రంపచోడవరం నియోజకవర్గంలో గంగవరం మండలంలో ఎట్టపల్లి గ్రామంలో 25 ఎకరాల భూమిలో 13 లక్షల వ్యయంతో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు రూపొందుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఎంఎస్ఎంఈ పార్క్లలో అంతర్గత రహదారులు, డ్రైనేజెస్, విద్యుత్, మంచినీటి సౌకర్యం ప్రభుత్వమే కల్పిస్తుందని తెలియజేశారు. అరకు మండలంలో దుంబ్రిగూడ గ్రామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ అవుట్ లెట్ ఐదు ఎకరాలలో 9 కోట్ల వ్యయంతో 30 యూనిట్లు తో రూపొందుతుందని, మూడు నెలలలో పూర్తి కావస్తుందని అన్నారు. గిరిజనులందరూ ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగడానికి ఆలోచన విధానాలు, మార్కెటింగ్ పై శిక్షణ కార్యక్రమాలు ఇస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం, ఐటీడీఏ కలిసి పరిశ్రమలు ఉపాధి కల్పనలో భాగంగా గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే విధంగా కార్యాచరణ చేస్తున్నామని తెలిపారు. మన జిల్లా వ్యవసాయానికి ప్రాధాన్యత ఉందని అందులో భాగంగా కాఫీ, మిరియాలు పసుపు పంట మనకి ఎక్కువ ఉందని తెలిపారు. ఈ పంటను మనం ముడి సరుకులుగా మార్చుకోవడానికి కావలసిన ప్రాసెసింగ్ యూనిట్స్ ఎం ఎస్ ఎం ఈ పార్క్ల లో ఏర్పాటు చేసుకోవచ్చని, బ్రాండింగ్ మార్కెటింగ్ చేసుకొని క్రియ విక్రయాలు చేయొచ్చని తెలియజేశారు. గత ఏడాది టూరిజం కూడా పరిశ్రమల విభాగంలో పరిగ్రహించడం జరిగిందని, ఇందులో భాగంగా మన జిల్లాలో 150 హోమ్ స్టేజ్ కి అనుమతులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల ప్రమోషన్ కమిటీ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రతి ఒక్క గ్రామానికి మరియు ప్రజలకి ప్రభుత్వ పథకాలు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలందరిలో ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల అభివృద్ధిలో భాగంగా 14 15 తేదీల్లో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీస్ సమ్మిట్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అనే నినాదం తో రాష్ట్రంలో నిరుపేద నిర్మూలకై ప్రభుత్వం పారిశ్రామిక పెట్టుబడుల కోసం ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉద్యోగం చేసే ఆలోచన కాకుండా ఉద్యోగం ఇచ్చే ఆలోచనలు కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎవరు పేదరికంతో బాధపడకూడదని నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమం చేపట్టి అందరూ బంగారు కుటుంబాలుగా ఎదగాలని ప్రభుత్వ లక్ష్యమన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో జీడిపిక్కలు ఉత్పత్తి ఎక్కువ ఉన్నాదని, ఈ ఎం ఎస్ ఎం ఈ పార్కుల లో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి తద్వారా గిరిజనుల కుటుంబాలకు ఉపాధి అవకాశం కలుగుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ పోటీ తత్వం పెరగడంతో గిరిజన యువత ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాల కోసం ఎదురు చూడకుండా కొత్త ఆలోచనలతో పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారిశ్రామిక అధికారి ఆర్ వి రమణారావు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజర్ కే లోహి కుమార్, వ్యాపారవేత్తలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, డ్వాక్రా మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యలో అడుగిడాలి

**- బాలికల సంఖ్య గణనీయంగాపెంచాలి - పాడేరులో గ్రామీణ అనుసంధాన కార్యక్రమం: కలెక్టర్**





**ఆంధ్రవిశ్వవిద్యాలయం, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా చేపడుతున్న గ్రామీణ అనుసంధానం కార్యక్రమాన్ని మంగళవారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్, అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి "గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు" అనే అంశంపై ప్రసంగించారు. ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాన్ని పఠించడం, సొంతంగా నోట్స్ తయారుచేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మాతృభాషలో విద్యను అభ్యశించడంతో పాటు, ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా విద్యార్థులు నిరంతరం సాధన చేయాలని సూచించారు. ఉన్నత విద్యలో బాలికల సంఖ్య తక్కువగా ఉంటోందని, దీనిని నివారించడానికి తల్లదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు కెరియర్ గైడెన్స్ను చిన్న వయస్సు నుంచి విద్యార్థులకు అందించాలన్నారు. అల్లూరి జిల్లాలో ఈ దిశగా మార్గదర్శి కార్యక్రమాన్ని తాము నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం చొరవ తీసుకుని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఏయూ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.గిరిజా శంకర్ నిత్య జీవితంలో ఔషధాలు, ఔషధాలు బధ్రపరచే విధానం అంశంపై ప్రసంగించారు. ప్రతీ వ్యక్తి ముఖ్యంగా ఔషధాలు వినియోగించే విషయంలో ఐదు అంశాలను దృష్టిలోఉంచుకోవాలన్నారు. గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిని నింపే విధంగా ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ స్వయంగా చొరవ తీసుకుని కార్యక్రమంలో పాల్గొనడం పాఠశాల విద్యార్థులకు నూతన దిశానిర్ధేశం చేస్తుందన్నారు. ఏయూ సిడిసి డీన్ ఆచార్య టి.వెంకట కృష్ణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే గ్రామీణ అనుసంధానం కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో మరిన్ని గ్రామీణ ప్రాంతాలలో ఇటుంటి స్ఫూర్తిదాయక ప్రసంగాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ, వారి నుంచి సమాధానాలు రాబడుతూ ఎంతో ఆసక్తిదాయకంగా తన ప్రసంగాన్ని అందించిన విధానం విద్యార్థులో నూతన ఆసక్తులను రేకెత్తించి, వారిలో ఉన్న లక్ష్యాలకు ప్రేరణగా నిలచింది.

## నేటి నుంచి 18 వరకూ ప్రపంచ న్యుమోనియా దినోత్సవం

**పాడేరు, నవంబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా 64 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఈ నెల 12 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ప్రపంచ న్యుమో నియా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ ఇతర శాఖలు, అంగన్వాడి మరియు ప్రభుత్వే తర సంస్థల సమన్వ యంతో అవగాహన ర్యాలీలు, అవగా హన శిబిరాలు నిర్వ హించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రపంచ న్యుమోనియా దినోత్స వం ప్రతి సంవత్సరం నవంబర్ 12న జరుపు కోవడం జరుగుచున్నదని అన్నారు. ఈ దినోత్సవం ద్వారా న్యుమోనియా వ్యాధి గురించి అవగాహన పెంపొందించడం, నిరోధక చర్యలు తీసుకోవడం, సమయానికి చికిత్స అందించడం లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. న్యుమోనియా ఒక తీవ్రమైన శ్వాస సంబంధ వ్యాధి అని ఇది ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లో, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఎక్కు వగా వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఉంటుందని అన్నారు. ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా నిర్వహించే అవగాహన ర్యాలీలు, శిభిరాలు ద్వార ప్రజలు వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని, సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించుకోవా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. డి కృష్ణ మూర్తి నాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ. పి. యం బదిలీ.. రూ. 6 కోట్లు శ్రీ నిధి రుణ జాప్యం

**రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల వెలుగు ఏ. పి. యం బదిలీ కావడంతో రూ 6 కోట్లు శ్రీ నిధి రుణాల మంజూరు జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకూ పనిచేసిన ఏ. పి. యం సూరిబాబు దేవీపట్నం బదిలీ అయ్యారు. 59 డ్వాక్రా సంఘాల్లో 11, 575 మంది మహిళలకు జవాబుదారీగా ఉండవల్సిన ఏ. పి. యంను భర్తీలో జాప్యమని మహిళలు అంటున్నారు. ఏ.పి.యం.ను నియమిస్తామని ఏ. పి. డి దేగలయ్య అన్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటంతోనే మనస్సుకు తృప్తి


**వి.ఆర్.పురం,నవంబర్ 11,ప్రభాతవార్త**



దురదృష్టవ శాస్తు ప్రకృతి విపత్తులకు గురై సర్వం కోల్పోయి కొండంత దుఃఖంలో ఉన్న, బాధితులకు మేమున్నామని ఆపన్నహస్తం అందించి, ఆదుకోవటంతోనే మనస్సుకు తృప్తి లభిస్తుందని, కూనవరం మండలం, టేకులబోరు విక్టోరియా హైస్కూల్ ప్రిన్సిపాల్, మార్షల్ ఆర్ట్ కరాటే బ్లాక్ బెల్టర్ (ఛాంపియన్) విక్కిసింగ్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామా నికి చెందిన ముత్యాల.జయలక్ష్మి, కోట్ల.రమణమ్మ అగ్ని బాధిత కుటుం బాలకు మంగళవారం విక్టోరియా మాంటిసోరి హైస్కూల్ ప్రిన్సిపాల్ విక్కిసింగ్, వారి సతీమణి వైస్ ప్రిన్సిపాల్ రూబిసింగ్, వారి పెద్ద కుమార్తె విక్టోరియా సింగ్ల చేతుల మీదుగా కుటుంబానికి రూ 3,157 చొప్పున నగదు, కుటుంబానికి రూ,3000 చొప్పున విలువ చేసే బియ్యం,పప్పులు, బట్టలు ఇతరాత్ర నిత్యావసర వస్తువులను వితరణగా అందించారు. ఇవే కుటుంబాలకు ప్రిన్సిపాల్ దంపతులు సోమవారం కుటుంబానికి రూ 2 వేల రూపాయల చొప్పున తక్షణ సహాయంగా నగదు అందించిన విషయం విది తమే. ఘటన స్థలాన్ని సందర్శించి, బాదితుల దీన స్థితిని పరిశీలించిన ప్రిన్సిపాల్ విక్కిసింగ్, వారి సతీమణి వైస్ ప్రిన్సిపాల్ రూబిసింగ్ లు చేయి చేయి కలిపి, తమ వంతు అగ్ని బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అంది వ్వాలని సంభందిత హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పిలుపుమేరకు విద్యార్థిని, విద్యార్థులు 519 మంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 22 మంది, బోధనేతర సిబ్బంది ముగ్గురు కలిసి రూ 10,500 సమకూర్చారు. సేకరించిన నగదు, నిత్యావసర వస్తువులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి వెళ్ళి బాధితు లకు అందించి, కొండంత ధైర్యం కల్పించి, పలువురికి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో విక్టోరియా హైస్కూల్ ఉపాధ్యాయులు పల్లంటి.గంగరాజు, గడ్డిపాటి. సుధారాణి, నోముల.సాయిమహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూరుగుపాలెం నుండి ఏడు గ్రామాలు కలుపుతూ రోడ్డు నిర్మాణం చేపట్టాలి: సిపిఐ డిమాండ్

**రంపచోడవరం. నవంబర్ 11. ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ పరిధి లోని వైరాగణం మండలం గాలిపాడు గ్రామపంచాయతీ పరిధిలోకి వచ్చే బూరుగుపాలెం నుండి ఏడు గ్రామాలు కలుపుతూ రోడ్డు నిర్మాణం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి మంగళ వారం కలెక్టర్ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పట్టిక సత్యనా రాయణ మాట్లాడుతూ సదుపాయం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, ఆ ప్రాంతం లో నివసిస్తున్న ప్రజలందరూ వ్యవసాయ కుటుంబాలేనని తెలిపారు. ఏడు గ్రామాలకు రోడ్డు సదుపాయం లేకపోవడం వలన ఆయా గ్రామస్తులు విద్య,వైద్య వంటి మోలిక సదుపాయాలకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు.దౌలిపాడుపంచాయతీ పరిధిలో ఉన్న బూరుగుపాలెం నుండి మొలగనపూడి వెళ్ళుటకు, బూరుగు పాలెం నుండి అన్నం పాలెం, అమ్మపేట, చందుర్తి మీదుగా రేగడి పాలెం వరకు రోడ్డు లేక ప్రజలు అనా రోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆయాగ్రామాలన్నిటినీ కలుపుతూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వై రామారావు మండలం అప్పరపార్టు, తంగేడుకోట గ్రామం చుట్టుపక్కల మూడు గ్రామాలకు అంగన్వాడీ పోషకాలు కూడా సక్రమంగా అందడం లేదని, తంగేడు కోటలో అంగన్వాడీ కార్యకర్త నియమించాలని కలెక్టర్కు విజ్ఞప్తిచేశారు. మతంభీమవరం పంచాయతీకి అంగన్వాడీ పోషకాలను మారేడుమిల్లి సిడిపిఒ ద్వారా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు జుట్టుక కుమార్, దుంబ్రిగూడ మండల కార్యదర్శి సింహాచలం, రంపచోడవరం నాయకులు దినేష్రెడ్డి, నాయకులు కెడ్చర్ల లింగారెడ్డి, బొగ్గుల రాజారెడ్డి, వి. కృష్ణ పల్లాల పండురెడ్డి పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురైన మహిళను కాపాడిన హెల్త్ అసిస్టెంట్

**వి.ఆర్.పురం, నవంబర్ 11, ప్రభాతవార్త**



గుండెపోటుకు గురైన మహిళకు సమ న్వయంతో సిపిఆర్ చేసి, గోల్డెన్ టైం (విలువైన సమయంలో) రోగిని ఆసుపత్రికి తరలించి, మహిళను హెల్త్ అసిస్టెంట్ కాపాడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, రామవరం, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో కారం రత్తయ్య హెల్త్ అసిస్టెంట్గా పనిచేస్తున్నాడు. రత్తయ్య ప్రతీ రోజులానే విధి నిర్వాహణలో భాగంగా ఉదయం వెంకంపాలెం గ్రామానికి చేరుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో గ్రామానికి చెందిన 22 ఏళ్ళ మహిళ బంధం.కన్నమ్మ గుండె పోటుకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో పరుగులు తీశారు. సమయానికి ఆ ఇంటి ప్రక్కనే ఉన్న హెల్త్ అసిస్టెంట్ కారం.రత్తయ్య విషయాన్ని గమనించి, క్షణాల్లో రోగివద్దకు చేరుకున్నాడు. బాధితురాలు గుండెపోటుకు గురైందని గుర్తించి, సిపిఆర్, మోత్ టూ మోత్ బ్రీతింగ్ చేశాడు. వెంటనే ఆటో తెప్పించి కుటుంబ సభ్యుల సహకారంతో కేవలం 20 నిమిషాల వ్యవధిలో మహిళను మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, వైద్యుల సహకారంతో చికిత్స అందించి ఆమెప్రాణం కాపాడాడు. గుండెపోటుకు గురైన మహిళ పట్ల సమయస్ఫూర్తితో వ్యవహరించి, గోల్డెన్ టైం సద్వినియోగం చేసి, మహిళను కాపాడిన హెల్త్ అసిస్టెంట్ రత్తయ్యను వైద్యాధికారులు, సహచర సిబ్బంది, బాధిత మహిళ కుటుంబ సభ్యులు అభినందించారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/11/2025 11:10 PM Page 1






# మాకవరపాలెంలో ఎంఎస్‌ఎంఈ పార్కుకు శంకుస్థాపన

- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు..
- 1500 మందికి ఉద్యోగావకాశాలు





**మాకవరపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం యరకన్నపాలెంలో ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్) పార్కు ఏర్పాటుకు మంగళవారం అంకురార్పణ జరిగింది. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించాగా. ఈ మేరకు మంగళవారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి సంకల్పం వల్ల మన ప్రాంతం ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారేందుకు మొదటి అడుగు పడిందన్నారు. ఈపరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వ భూములు అక్రమణలో సాగులో ఉన్న రైతు కుటుంబాలకు ఉద్యోగ నియామకాల్లో తొలుత నిర్వాసితులకు ప్రాధాన్యత అయ్యన్న అధికారులను ఆదేశించారు.అనంతరం మాకవరపాలెం మండలానికి చెందిన వారికే అవకాశాలు కల్పించాలని అధికారులకు కంపినీ యాజమాన్యాన్ని అయ్యన్న ఆదేశించారు. రాచపల్లి గ్రామం వద్ద గల 410 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్రమిత భూములకు సాగు చేస్తున్న రైతులకు జిఓ నంబర్ 571 ప్రకారం ప్రభుత్వ ధరలో సగం చొప్పున నష్టపరిహారం అందజేయడం జరుగు తుందన్నారు. డాస్కో కంపినీకి 150ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. "ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త" ఉండాలన్నదే ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన అని కొనియాడారు. భూములు ఇస్తున్న రైతులకు చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం అందజేస్తామని, ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పారదర్శకంగా అభివృద్ధి చేస్తారని భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతం గ్రామాలు, ఇళ్లకు దూరంగా ఉండటంతో పరిశ్రమలకు చాలా అనుకూలమైనదని, పర్యావరణానికి, ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రణాళికలు రచిస్తున్నారని తెలిపారు. యలమంచిలి రైల్వే స్టేషన్‌కు ఈ ప్రాంతాన్ని మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక రోడ్డు నిర్మిస్తామని వెల్లడించారు. కాఫీ పరిశ్రమ ఏర్పాటుతో మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఇలాంటి పరిశ్రమలతో మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని, వచ్చే పరిశ్రమలను పాడుచేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఎరకన్నపాలెం యలమంచిలి రోడ్డు ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ అనుమతితో 18 అడుగుల రోడ్డు నిర్మాణం చేయడం జరుగు తుందన్నారు. రామన్నపాలెం నుంచి ఎలమంచిలి రోడ్డుకు తాను రూ, 5కోట్లు మంజూరు చేస్తున్నట్లు సభలో ప్రకటించారు. కార్యక్రమంలో డాస్కో కంపినీ జనరల్ మేనేజర్ ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ రూ,1234 కోట్లుతో డాస్కో కంపినీ భారీ యంత్రాలకు స్పేర్ పార్టు తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొదటి దశలో 1430 ఉద్యోగాలు, రెండవ దశలో 250 మంది ఉద్యోగులు కంపెనీలో నియమించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి. రమణ, మాట్లాడుతూ మాకవరపాలెం మండలం రాచపల్లి రెవిన్యూ పరిధిలోని ఎరకన్నపాలెంలో 410 ఎకరాల భూమిని పరిశ్రమకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు ఈ ప్రాంత రైతులు సహకరిస్తున్నందుకు ఆర్డీవో ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిశోర్, ఏపీఐఐసీ అధికారులు తహసీల్దార్ రమణ, ఎంపీడీవో సాయి సుధా, జనసేన పార్టీ సూర్యచంద్ర, స్థానిక నాయకులు అడిగర్ల శ్రీనివాసరావు రుత్తల జోగిపాత్రుడు, రుత్తల జమిందార్ వబ్బలరెడ్డి గోవింద మండల స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు ఇవ్వండి.. పంచాయతీలకు ఆదేశాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పంచాయతీ పరిధిలో ప్లాన్ అప్రూవల్ లేకుండా గృహాలు నిర్మించినట్లయితే అటువంటి వారిని గుర్తించి తక్షణమే నోటీసులు జారీ చేయాలని వుడా ప్లానింగ్ అధికారి పి. అమ్మాజీ రావు సూచించారు. మంగళవారం మండలంలోని నక్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ఆయన కార్యదర్శి పివిపి రాజశేఖర్ తో చర్చించారు. నక్కపల్లి పంచాయతీ పరిధిలో ఆ విధంగా ప్లాన్ అప్రూవల్ లేకుండా గృహాలు నిర్మించిన వారి వివరాలు సేకరించి నోటీసులు జారీ చేయాలని రాజశేఖర్‌కు ఆదేశించారు. ఆయనతో పాటు జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ఎన్. సతీష్ రావు ఉన్నారు.

## వీరగాథ 5.0పోటీల్లో భాగస్వాములైన విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో మంగళవారం వీరగాథ 5.0 పోటీలలో పాల్గొన్న నలుగురు విద్యార్థులకు హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ చేతులమీదుగా భాగస్వాములైన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. వీరగాథ 5.0 అనేది రక్షణమంత్రిత్వశాఖ, విద్యామంత్రిత్వశాఖ సంయుక్తంగా ప్రారంభించిన ఒక బృహత్తరమైన ప్రాజెక్టు ప్రస్తుతం దీనిని అన్నిపాఠశాలల్లో అమలుచేస్తున్నారు. ఈ ప్రాజెక్టుద్వారా విద్యార్థులలో దేశభక్తి,పౌరవిలువలూ పెంపొందించేందుకు గ్యాలంట్రీ అవార్డు గ్రహీతల ధైర్యసాహసాలకథలను,జీవితచరిత్రలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేస్తున్నారు.202526 సంవత్సరానికి గాను ఈ ప్రాజెక్టు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులద్వారా విద్యార్థులు గ్యాలంట్రీ అవార్డు గ్రహీతల జీవితచరిత్రలపై పద్యాలు,వ్యాసాలు,స్టోరీ టెల్లింగ్,మల్టీమీడియా ప్రెజెంటేషన్ చేపట్టి వాటిని సంబంధిత ఆన్ లైన్ పోర్టల్ లో సమర్పిస్తున్నారు. భాగస్వాములైన విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అంతర్జాలంలో డౌన్ లోడ్ అవుతున్నాయి. వాటిని పాఠశాల ఉపాధ్యాయులు డౌన్ లోడ్ చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎస్.పాల్గుణరావు, వి.పద్మావతి, దవర సింగ్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పాడి రైతులకు పశుగర్భ చికిత్సపై అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో ఉన్న పాడి రైతులకు పశుగర్భ చికిత్స పైన మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆర్థిక సహకారంతో ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యముతో నక్కపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మాణిక్యం, వీరాజు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు గొడిచర్ల పశువైద్యాధికారిని డాక్టర్ కృపావతి పర్యవేక్షణలో నిర్వహించిన పశువుల ఉచిత గర్భకోశ చికిత్స పైన అవగాహన కార్యక్రమం లో సహాయ సంచాలకులు వీరాజు మాట్లాడుతూ పశువుల పునరుత్పత్తి, యాజమాన్య పద్ధతులు, లింగనిర్ధారణ, పసువీర్యం వినియోగం పైన రైతులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సభ్యులు నల్లల రామకృష్ణ మాట్లాడుతూ రైతులు పెంచుకునే మేలు జాతి పాడిపశువుల పెంపకం పశువులపై సరైన శ్రద్ధ వహించి ఎక్కువ పాలు ఉత్పత్తి ఇచ్చే మేలు రకం పశువులను పెంచుకోవాలని రైతులకు సూచించారు. పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు పశువుల పట్ల అవగాహన కల్పించడం తోపాటు పశువులకు కావలసిన మందులు సరైనవి అందజేయమని పశు వైద్య అధికారులను కోరారు. డి ఎల్ డి ఏ పశువైద్యాధికారిని డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ పశువుల లింగ నిర్ధారిత వీర్యం యొక్క ప్రాముఖ్యం పాడి రైతులకు వివరించారు సహాయ సంచాలకులు వీరాజు ప్రత్యేక పర్యవేక్షణలో పాడి రైతులకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ఎంతో ఉపయోగపడుతుందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సభ్యులు గొర్ల నరసింహమూర్తి, ఉప సర్పంచ్ చంటి రాజు, ఒడ్డిమెట్ట దేవస్థానం చైర్మన్ పైల నూకి నాయుడు, ఎస్. రాయవరం పశు వైద్య అధికారిని అన్నా కుమారి, దొడ్డి గళ్ళు పశువైద్యాధికారిని డాక్టర్ పి. కీర్తి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాము, సిబ్బంది పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని చిన్న దొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ పిలుపుమేరకు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఎన్ వి ఏ జి దీప్తితో పాటు సిబ్బంది, డిగ్రీ చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కలసి పాఠశాల ఆవరణ చుట్టూ పచ్చదనం పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పూల మొక్కలు, చందనం మొక్కలు, బాదం మొక్కలు తదితర నీడనిచ్చే ఆహ్లాద కరముగా ఉండే మొక్కలు నాటారు. స్థానిక శాఖ గ్రంథాలయం ఆవరణలో వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు గ్రంథాలయాధికారికే. జనార్దన్ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జనార్దన్ కు ప్రిన్సిపాల్ దీప్తి ఆదిత్య బ్రోచర్(బుక్‌లెట్) అందించారు. గ్రంథాలయ ఆవరణలో సామాజిక సేవా కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు(నానాజీ)తో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జి. సంతోష్ ఆనంద్, కే. సత్యనారాయణ, విద్యార్థులతో ఇంటింటా సామాజిక, ఆర్థిక పరిస్థితి పై సర్వే నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఏవో ఏఎస్ రెడ్డి తో పాటు, పీవోస్ కే.తమ్మరావు, డి. దుర్గాబాందవి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు నిషేధంపై వ్యాపారస్తులకు అవగాహన..

- ప్లాస్టిక్ కవర్లు నిషేధానికి వ్యాపారస్తులు సహకరించాలి: కమిషనర్ ప్రసాద్ రాజు

**ఎలమంచిలి నవంబర్ 11 ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిషేధం అమలుపై అవగాహన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు , ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఎన్ని రకాల అవగాహన కార్యక్రమాలు కల్పించి ప్లాస్టిక్ వినియోగం కొంతమేరకు నిషేధించామని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయుటకు తమ వంతు సహకారం గా వ్యాపారస్తులు వస్తువులను విక్రయించేటప్పుడు ప్రత్యయం ప్లాస్టిక్ కవర్లు బదులు గుడ్డ సంచులలో మాత్రమే వినియోగించాలని వ్యాపారులకు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు ఈనెల 15వ తేదీ వరకు సమయం కావాలని కమిషనర్ దృష్టికి తీసుకురాగా 15వ తారీకు తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని, నిబంధనలను అతిక్రమించిన ఎడల భారీ అపరాధ రుసుము వసూలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగస్తులు పట్టణంలో గల వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణను ప్రభుత్వం విరమించుకోవాలి

- ప్రజా ఉద్యమం గోడపత్రికను ఆవిష్కరించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్..

**ఎలమంచిలి నవంబర్ 11, ప్రభాతవార్త**



పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రజా ఉద్యమం పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల వైద్యరంగంలో ముందుకు సాగాలని ప్రజలకు వైద్యం అందుబాటులో తేవాలని 17 కళాశాలలో నిర్మాణ పనులు చేపట్టారన్నారు. ఇప్పటికే 7 కళాశాలలు నిర్వహణ జరుగుతుందన్నారు. మిగిలిన కళాశాలలో ప్రైవేటీకరణ ప్రభుత్వం ప్రయత్నం విరమించుకోవాలని ప్రజా ఉద్యమం చేపట్టమన్నారు. కోటి సంతకాల లో భాగంగా సుమారు 70.80 లక్షల సంతకాలను పూర్తికావచ్చిందన్నారు. ఈ సంతకాలు సేకరించి పత్రాలను గవర్నర్కు సమర్పించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు. బుధవారం జరుగు ప్రజా ఉద్యోగం కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ బోదుపు గోవింద్, మాజీ ఎంపీపీ బోద్దవు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కో ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, కౌన్సిలర్లు రాపేటి సంతోష్, పిట్టా సత్తిబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు త్రినాథ్, శ్రీను పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మూడుకు చేరిన మృతుల సంఖ్య..

**ఎలమంచిలి, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఎలమంచిలి జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద మూడో తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరొకరు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం గత నెల మూడో తేదీన టాటా మ్యాజిక్ వాహనం ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో మొత్తం 18 మందికి గాను 16 మంది గాయపడి ఇద్దరు చనిపోగా, గాయపడిన వారిలో ఆదివారం సాయంత్రం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మాకవారిపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన కొరుప్రోలు కనక (37) మృతి చెందినట్లు వచ్చిన సమాచారం మేరకు సోమవారం కేజీహెచ్ నందు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మృతురాలు బంధువులకు అప్పగించామని ఎస్సై తెలిపారు.

## వెలుగు మహిళా మార్ట్ పనితీరు బేస్ అయ్యన్న

**మాకవరపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

మహిళలు ఐక్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. ఈమెరకు మంగళవారం మాకవరపాలెం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళ మార్ట్ ద్వారా కేవలం 22 నెలల వ్యవధిలో 14.32 లక్షల రూపాయల నికర లాభాన్ని ఆర్జించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమాఖ్య సభ్యులకు ఈలాభం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 14,320 మంది సభ్యులకు గాను, ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున



మొత్తం 14.32 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, స్థానికంగా తయారైన ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించి, వాటిని విక్రయించడం ద్వారా లాభాలు గడించడం గొప్ప విషయమన్నారు. మాకవరపాలెం సమాఖ్య పనితీరు ఇతర సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పిడి సచిదేవి మాట్లాడుతూ మాకవరపాలెం మహిళా సమైక్య మార్ట్ లాభాల బాట రావడం పట్ల మహిళా సంఘసభ్యులను వెలుగు సిబ్బందిని అభినందించారు. మహిళలే తన పెట్టుబడులతో స్వయంగా మార్పు ఏర్పాటు చేసుకొని సరసమైన ధరలకు నిత్యవసర సరుకులు కనుగోలు చేయడం వలన తక్కువ రోడ్లకు సరుకు రావడమే కాకుండా వచ్చిన లాభాలను వాటాలు సభ్యుల తీసుకోవడం అభినందనీయమన్నారు. మాకవరపాలెం స్వయ సహాయక సంఘాల సభ్యులకు పిడి సచిదేవి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మంగ మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు పూర్తిస్థాయి సహకారంతోనే మార్టును దిగ్విజయంగా నడపగలుగు తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు తనకుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు మార్ట్ లో కొనుగోలు చేయడం వలన విజయవంతంగా వ్యాపారం సాగుతుందని దీనికి సభ్యులు సహకరించినందుకు సభ్యులందరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మార్వో రమణ, ఎంపీడీవో చాయి సుధా, మండల ప్రత్యేక అధికారి మోహన్రావు,జనసేన పార్టీ నాయకులు సూర్యచంద్ర, మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు అధికారులు నాయకులు అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి స్వర్ణయుగం




- పెట్టుబడులతో యువతకి అధిక ఉపాధి అవకాశాలు
- జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర మైన్స్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఎం.ఎస్.ఎం.ఈలు దేశ ఆర్థిక ప్రగతికి పునాది
- పెట్టుబడులు ఆకర్షణలో అనకాపల్లి జిల్లా ప్రథమస్థానం: హోం మంత్రి వంగలపూడి అనిత
- అచ్యుతాపురం ఏ.టి.సి టైర్స్ కంపెనీ ప్రాంగణంలో కార్యక్రమం
- రూ.3,922 కోట్ల భారీ పెట్టుబడులకు ముఖ్యమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- అచ్యుతాపురం కేంద్రంగా 4,500 ఉద్యోగావకాశాలు

**అనకాపల్లి (అచ్యుతాపురం) నవంబర్ 11, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త చరిత్రకు తెర తీస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అనేక ముఖ్యమైన పారిశ్రామిక ప్రాజెక్టులు, యంఎస్‌యంఇని పార్కులకు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి వర్చువల్ విధానంలో మెగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ చారిత్రక కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని ఏటీసీ టైర్స్ ఏ.పీ. ప్రై. లిమిటెడ్ వేదికగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైన్స్ ఎక్సైజ్ శాఖ ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, హోం వ్యవహారాలు విపత్తు నిర్వహణ శాఖ జిల్లా మంత్రి వంగలపూడి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, పలువురు పారిశ్రామిక ప్రముఖులు హాజరయ్యారు. ఏటీసీ టైర్స్ ఏపీ ప్రై. లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి. ప్రహ్లాద రెడ్డి, లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ నరసింహారావు, బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రై. లిమిటెడ్ చైర్మన్ ఎన్. కె. అగర్వాల్, బయోఫోర్ ఫార్మాస్యూటికల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ శెట్టి మరియు ఎస్ఎం సీ కార్పొరేషన్ ఎల్ఎల్‌పి మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేష్ వంటి పరిశ్రమల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో మాత్రమే దాదాపు రూ. 3,922 కోట్ల విలువైన మొత్తం తొమ్మిది ప్రాజెక్టులకు సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టారు. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4,500 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఇందులో భాగంగా రూ. 700 కోట్లతో ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ ఫేజ్3 యూనిట్‌ను మరియు రూ. 706 కోట్లతో ఏర్పాటు చేసిన లారస్ ల్యాబ్స్ లిమిటెడ్, యూనిట్8 (దినిగిశి) ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే, రూ. 1,175 కోట్ల అంచనా పెట్టుబడితో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్, రూ. 573 కోట్లతో లారస్ బయో ప్రైవేట్ లిమిటెడ్ (బల్క్ డ్రగ్స్) వంటి భారీ ప్రాజెక్టులతో సహా ఏడు కొత్త పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైన్స్ ఎక్సైజ్ శాఖ ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పటిష్ట నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా పునరుజ్జీవనాన్ని చూస్తోందని పేర్కొన్నారు. ఈరోజు ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన రూ. 3,922 కోట్ల ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. ఏటీసీ టైర్స్ వంటి అంతర్జాతీయ సంస్థల విస్తరణ (రూ. 700 కోట్లు) మరియు లారస్ ల్యాబ్స్ వంటి ఫార్మా దిగ్గజాల విస్తరణ (రూ. 706 కోట్లు) మన రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని అన్నారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పారిశ్రామిక పెట్టుబడులు ఆకర్షణలో రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారి విజన్, చొరవ కారణంగా రాష్ట్రానికి అధిక సంఖ్యలో పెట్టుబడులు వస్తున్నాయని దీని ద్వారా యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాలో అధికంగా పెట్టుబడులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో అనకాపల్లి ప్రథమ స్థానంలో ఉంటుందని అన్నారు. అనకాపల్లి ప్రజలు జిల్లాలో ఉన్నందుకు గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సూత్రాలకు అనుగుణంగా సింగిల్ విండో క్లియరెన్స్‌లను వేగంగా అందిస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తోందని పేర్కొన్నారు. మల్టీసెక్టార్ పారిశ్రామిక సముదాయంగా ఈ జిల్లాను మార్చడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా, శ్రింప్ ప్రాసెసింగ్ కంపెనీ రూ. 80 కోట్లతో స్థానిక మత్స్యకారుల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రానున్న 4,500 ఉద్యోగాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తూ, నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం మాకు గర్వకారణని అన్నారు.కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ భారీ పెట్టుబడులు, ముఖ్యంగా లారస్ బయో (రూ. 573 కోట్లు) మరియు స్టిరాక్స్ లైఫ్ సైన్సెస్ (రూ. 88 కోట్లు) వంటి ఫార్మా కంపెనీల విస్తరణ మా యువతకు గొప్ప అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక యువత నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఈ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చూస్తామని తెలిపారు.ఏటీసీ టైర్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్లాంట్ హెడ్ బి. ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ యోగోహామా రబ్బర్ కార్పొరేషన్ తరఫున, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై మాకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు రూ. 700 కోట్లతో ఫేజ్3 విస్తరణను పూర్తి చేసి, ఇప్పుడు మరో ముందడుగు వేస్తున్నామన్నారు. ఈ కంపెనీ ఈ ప్రాంతంలో సుస్థిరమైన పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి, స్థానిక యువతకు ఉపాధి కల్పించడానికి కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమం అనంతరం ఢిల్లీలో జరిగిన ఉగ్రదాడికి సంతాపం ప్రకటించారు. అనంతరం ఏటీసీ టైర్ల కంపెనీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.











Main tab page 8_Main tab page 8.qxd 11/11/2025 11:11 PM Page 1



## విశాఖపట్నంలో పార్టనర్‌షిప్ సమ్మిట్ భద్రతపై హోం మంత్రి సమీక్ష

**నక్కపల్లి, నవంబర్ 11, (ప్రభాతవార్త)**




ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై హోం మంత్రి వంగలపూడి అనిత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌కు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను అత్యంత పటిష్ఠంగా చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. విశాఖ నగరం మొత్తం డ్రోన్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిరంతరం ఉంచాలని, ఫైర్ సేఫ్టీ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమ్మిట్ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ముందుగానే ప్రజలకు సమాచారం అందించే ఏర్పాట్లు చేయాలని, అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

## వరాహ ఇండస్ట్రియల్ పార్క్‌కు భూమిపూజ

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



మండలంలోని బుచ్చిరాజుపేట పంచాయతీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న వరాహ ఇండస్ట్రియల్ పార్క్ భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సాయంత్రం బీప్ ప్రమోటర్ సీఈవో డాక్టర్ శ్రీనివాస రాఘవ్, ఎంఎస్ నాయుడు, ఎం. కె. విశ్వనాథ్, వి. సరళ ,ఎం. ఉషారాణి ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడుల పండగ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రారంభమైందని, దానికి నిదర్శనం వరాహ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అని అన్నారు. గత ప్రభుత్వంలో చెత్తపై కూడా పన్ను వేస్తే, చంద్రబాబు నాయకత్వంలో చెత్త నుండి సంపద సృష్టిస్తున్నారని అన్నారు. ఈ పార్క్ ఏర్పాటు వలన 5 నుండి 6 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయని మంత్రి చెప్పారు. ఈ ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయి అంటే గ్రామస్తుల,రైతుల త్యాగం అని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి,ఉద్యోగావకాశాలు అవకాశాలు కల్పించమే నా ధ్యేయం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో తక్కువ సమయంలోనే పరిశ్రమలు అనుమతులు వస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ ,తహసీల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎంపీడీవో చైతన్య, పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, సర్పంచ్ కాళ్ల శ్రీను, జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చింతలపు పద్మతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు ప్రజలే కాపాడుకోవాలి: అయ్యన్న

**మాకవరపాలెం, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలే కాపాడుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని జెడ్. గంగవరం రోడ్డును పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నర్సీపట్నం తాళ్లపాలెం ప్రధాన రహదారి నుండి జెడ్ గంగవరం రోడ్డును రూ. 45 లక్షల నాబార్డ్ నిధులతో పునర్ నిర్మించేందుకు అయ్యన్న శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంపెనీ లారీలు అధిక లోడ్లతో తిరగడం వలన జెడ్. గంగవరం రోడ్డు పూర్తిస్థాయిలో శిథిలమయిందన్నారు. స్థానిక నాయకులు ప్రజలు బాధ్యత లేకుండా వ్యవహరించడం పట్ల అయ్యన్న ఆగ్రహం వ్యక్తపరిచారు. భారీ వాహనాలు తిరుగుతున్నప్పుడు స్థానిక నాయకులు ప్రజలు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు కాపాడ వలసిన బాధ్యత ఉందని ప్రతి ఒక్కరూ భావించాలన్నారు.1.6 కిలోమీటర్లు పొడవున రోడ్డు నిర్మాణంతో పాటు కల్వర్టు నిర్మించడం జరుగుతుందన్నారు. రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగితే గంగవరం దొంగలవారిపాలెం గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వ నిధులతో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలే బాధ్యతగా కాపాడుకోవాలని అయ్యన్న పునరుద్ఘాటించారు. మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో శెట్టిపాలెంలో రూ, 10 కోట్ల రూపాయలతో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ త్వరలో ప్రారంభించనున్నట్లు అయ్యన్న తెలిపారు. ఈ కంపెనీ వలన 500 మంది మహిళలు పనిచేసేందుకు ఉపాధి కలుగుతుందన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ శెట్టిపాలెం చుట్టుపక్కల ఐదు గ్రామాల చెందిన మహిళలకు మాత్రమే తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. జెడ్.గంగవరం సర్పంచ్ దుంగల రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో సాయి సుధా, మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై పాత్రుడు, జనసేన పార్టీ నాయకులు సూర్యచంద్ర, టిడిపి నాయకులు దుంగల నారాయణరావు, అల్లు రామునాయుడు రుత్తల నందకిషోర్, వబ్బలరెడ్డి గోవింద, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 250 ప్రభుత్వ గృహ ప్రవేశాల కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 11, (ప్రభాతవార్త)**



రాజవొమ్మంగి మండలంలో ప్రధానమంత్రి గ్రామీణ్, జన్ మన్ పథకాల్లో గిరిజనులు నిర్మించుకున్న 250 గృహాలు పూర్తి కావడంతో ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం బుధవారం అన్ని ప్రాంతాల్లో ఒకేసారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు చేతులు మీదుగా చేయడం జరుగుతుందని గృహ నిర్మాణశాఖ ఏ. ఇ అడపా శ్రీకాంత్ తెలిపారు. మండలస్థాయి కార్యక్రమం జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెంలో జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలు, అధికారులు హాజరు కావాలని ఏ. ఇ శ్రీకాంత్, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ కోరుతున్నారు.

## జీ.కె వీధి సీ.ఐగా బాధ్యతల స్వీకరించిన బొడ్డేపల్లి సుధాకర్

**గూడెం కొత్తవీధి, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బొడ్డేపల్లి సుధాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇప్పటివరకు సీఐగా పనిచేసిన వరప్రసాద్ విశాఖ జిల్లాకు బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. విజయనగరం డిసిఆర్బీలో సీఐగా విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్‌ను గూడెం కొత్త వీధి సీఐగా నియమిస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు మంగళవారం సుధాకర్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

## ఫలించిన విపక్షాల ఆందోళన... తాత్కాలిక చప్టా పనులు ప్రారంభం

**వి.ఆర్.పురం,నవంబర్ 11,(ప్రభారవార్త**



అన్నవరం వాగుపై తాత్కాలిక చప్టా నిర్మించి, వాగుపై వాహనాల రాకపోకలు కల్పించాలని, ఇటీవల విపక్షాలు చేసిన ఆందోళన ఫలించింది. మంగళవారం సంభందిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు వాగులో తాత్కాలిక చప్టా నిర్మాణ పనులు యంత్రాల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. దీంతో ఎంపిపి కారం.లక్ష్మీ, స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, స్థానిక ఎంపిటిసి బంధం.విజయలక్ష్మీ ల ఆధ్వర్యంలో సిపిఎం, వైసిపి, కాంగ్రెస్ నాయకులు వాగువద్దకు చేరుకొని, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వాగుపై చప్టా నిర్మించాలని డిమాండ్ చేస్తు, ఇటివల వాగువద్ద టెంట్ వేసి, విపక్షాలు ఆందోళన చేసిన విషయం విదితమే. ఈ నేపద్యంలో స్పందించిన జిల్లా కలెక్టర్ తాత్కాలిక చప్టా నిర్మాణ పనులను 11 వ తేదీన మొదలు పెట్టిస్తానని, ఆందోళన కారులకు హామీ ఇచ్చి ధర్నా విరమింప చేసి ఉన్నారు. కలెక్టర్ ఇచ్చిన మాట ప్రకారం చప్టా నిర్మాణ పనులను ప్రారంభించటంతో, స్థానిక ప్రజా ప్రతినిధులు, సిపిఎం, వైసిపి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. తాత్కాలిక చప్టా నిర్మాణ పనులతో పాటుగా, శాశ్వత హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను సైతం ప్రారంభించాలని, ఈ సందర్భంగా నాయకులు పత్రికా ముఖంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పులి. సంతోష్ కుమార్, ఆ పార్టీ జిల్లా నాయకులు సున్నం.రాజులు ,సోయం.చినబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి. లీలాకృష్ణ నాగేంద్రప్రసాద్, సిపిఎం మండల నాయకులు పంకు.సత్తిబాబు, కారం.సుందరయ్య, పోడియం శ్రీరామమూర్తి, గుండుపూడి లక్ష్మణరావు, వడ్లాది. రమేష్, కమ్మచిచ్చు సత్యనారాయణ, చీరపు.తాతబాబు, మోసం చందర్రావు, మొట్టుం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చందాలతో రోడ్డు మరమ్మతులు..

**గూడెం కొత్తవీధి, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని గుర్రాలగొంది గ్రామస్తులు తమ గ్రామానికి వెళ్లే రహదారి దయనీయ స్థితిలో ఉండటంతో స్వయంగా రోడ్డుపనులు చేపట్టారు. గ్రామానికి ఉన్న మట్టి రహదారి బురదమయం కావడంతో గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు,వార్డు సభ్యుడు గెమ్మెల పాల్స్ ఆధ్వర్యంలో మంగళవారం రహదారిపై రాళ్లు వేసి, మట్టితో పూడ్చి రహదారిని సవ్యంగా మార్చుకున్నారు. అటు ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చన్న ఆందోళనతో, గ్రామస్తులు రాత్రివేళే రోడ్డుపనులు నిర్వహించారు. గ్రామస్థుల ఈ సామూహిక కృషి గ్రామ అభివృద్ధిపై వారి నిబద్ధతను ప్రతిబింబిస్తోందని స్థానికులు అభినందించారు.

## సర్పంచ్ చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం..

**గూడెం కొత్తవీధి, నవంబర్ 11, (ప్రభాతవార్త)**




గూడెం కొత్త వీధి మండలం దొడ్డికొండ2 గ్రామ ప్రజలకు గత ఐదు రోజులుగా తీవ్రమైన మంచినీటి ఇబ్బందులు రావటంతో. గ్రామంలోని బోర్ వద్ద ఏర్పాటు చేసిన మోటార్ ప్యానెల్ బోర్డు కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని స్థానిక పేసా కార్యదర్శి మాదిరి చంటిబాబు మరియు గ్రామస్తులు సర్పంచ్ కుందేరి రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్, కొత్త ప్యానెల్ బోర్డును ఏర్పాటు చేయించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. సర్పంచ్ వేగవంతమైన చర్యకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సాగిన రాజేష్, జుర్రా రమణ బాబు, మర్రి కృష్ణ, మర్రి జడ్సన్, మర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ కళాశాలలను ప్రవేటీకరణపై బైక్ ర్యాలీ

**రాజవొమ్మంగి, నవంబరు 11, (ప్రభాతవార్త)**

మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ పార్టీ అధినేత వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 12 తేదీన ఎల్లవరం నుండి రంపచోడవరం వరకూ బైక్ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఎల్లవరంలో ఉదయం తొమ్మిది గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని అన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరుతున్నారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతారన్నారు.

## విఎంఆర్డిఏ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడితే చర్యలు

### - విఎంఆర్డిఏ సహాయప్లానింగ్ అధికారి పి.అమ్మాజీ రావు

**పాయకరావుపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (విఎంఆర్డిఏ) ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడైనా విఎంఆర్డిఏ ప్రణాళికా అనుమతులు లేకుండా చేపట్టే భవన నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విఎంఆర్డిఏ సహాయ ప్లానింగ్ అధికారి పి. అమ్మాజీ రావు,జూనియర్ ప్లానింగ్ అధికారి ఎన్.సతీష్ రావు లు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (విఎంఆర్డిఏ) చేపట్టిన అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)లో భాగంగా మండల కేంద్రం పాయకరావుపేట రూర్బన్ పంచాయతీ కార్యాలయానికి మంగళవారం విచ్చేసిన విఎమ్ఆర్డిఏ గృహ నిర్మాణ ప్రణాళికా విభాగం అధికారులు స్థానిక డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ ఇన్ ఛార్జ్ ఈవో కుంచె డేవిడ్ సహా సిబ్బందిని కలిసి విఎమ్ఆర్డిఏ తాజాగా చేపట్టిన అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) విధి విధానాలు, అవలంబించవలసి ననియమ నిబంధనలు తదితర కీలకాంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విఎంఆర్టిఏ ప్లానింగ్ అధికారులు మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీలలో ప్లాన్ అప్రూవల్ లేకుండా భవన నిర్మాణాలు చేపట్టే వారికి నోటీసులు జారీ చేయడం ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అటువంటి భవనాలను గుర్తించిన మీదట అనధికార నిర్మాణాల వివరాలను విశాఖలోని విఎంఆర్డిఏ కార్యాలయానికి వెంటనే తెలియజేయాలని విఎంఆర్డిఏ సహాయ ప్లానింగ్ అధికారి పి.అమ్మాజీరావు, జూనియర్ ప్లానింగ్ అధికారి ఎన్.సతీష్ రావు లు ఇంచార్జ్ ఈవో డేవిడ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది వరహాలు బాబు, కుమార స్వామి,




## మోలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకం

### - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్ 11, (ప్రభాతవార్త)**






మోలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు అని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ 138వ జన్మదినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరెట్ సమావేశ మందిరంలో మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారత రత్న జనాబ్ మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యాదినోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మోలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కా లో జన్మించారని, ఆయన చిన్నప్పుడే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. ఆయన తన 12వ ఏట నైరంగ్ ఎ ఆలం పత్రికను వెలువరించారు. ఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి ఖివిద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడుగా ప్రశంసలందుకున్నారు. 1904 లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారు. 1920 జనవరిలో మహాత్మాగాంధిని కలుసు కున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్‌సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమం లో ప్రవేశించారు. అబుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహాకవిగా, పండితునిగా, అద్భుత మేథాశక్తిగల ధార్మికవేత్తగా ఎనలేని ఖ్యాతిని ఆర్జించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారతరత్న జనాబ్ మోలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యాదినోత్సవము ననిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హిందూముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్తున్న మోలానా స్వరాజ్యం సాధన కంటేఈ దేశంలోని హిందూముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించారు. స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి మీద 1947 జనవరి 15న ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలుచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భగవాన్ సత్యసాయి బాబా వారి శత వర్ష జన్మ దినోత్సవం సందర్భంగా గత నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాఠశాల స్థాయిలో మండలంలో గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్న విషయం విదితమే.! ఈ పోటీలలో పాఠశాల స్థాయిలో నిలిచిన విద్యార్థులకు సత్యసాయి జోన్ ఇన్చార్జ్ నున్న విశ్వేశ్వరరావు మంగళవారం ఉపాధ్యాయుల సమక్షంలో ప్రశంసా పత్రములు అందజేశారు. అనంతరం పాఠశాలలో ఎక్కువమంది ఈ పోటీలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విలువలతో కూడిన విద్యను అందించడంలో భాగంగా ఇటువంటి పోటీలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఉషారాణి సువర్ణ పలువురు ఉపాధ్యాయులతోపాటు వీరిని మండల విద్యాశాఖ అధికారులు కే. నరేష్, రుత్తల నాగన్న దొర అభినందించారు.

## నేడు జిల్లాలో గృహప్రవేశలు

**పాడేరు,నవంబర్11, (ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ నెల12 తేది రాష్ట్రంలో 3.0 లక్షల గృహాలు గృహప్రవేశాలు జరుగనున్నాయి. అందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11,598 గృహాలు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. పాడేరు నియోజక వర్గంలో వంతాడ పల్లి పంచాయితీ సప్పిపుట్టు, అరకువాలీ నియోజకవర్గం కొత్తబల్లుగూడ పంచాయితీ, సిమిలిగూడ మరియు రంపచోడవరంలో అడ్డతీగలలో నియోజక వర్గ స్థాయిలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా జరుగుతుందని తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా గృహ నిర్మాణ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.

## మంచినీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



చోడవరం గ్రామ పంచాయతీలో శివాలయం వీధిలో మంచినీటి బోరును చోడవరం శాసన సభ్యులు కే ఎస్ ఎం ఎస్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం వీధిలో మంచినీటి ఎద్దడి కారణంగా మంచినీటి బోరును ఏర్పాటు చేశామని అలాగే ఎవరికైనా ఇటువంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియజేసినట్లయితే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎస్ఎంపిపి సత్యనారాయణ (పెదబాబు), ఎంపీటీసీ రూపాదేవి చిన్న, పెద అచ్చిబాబు, శివాలయం చైర్మన్ సురేష్, టిడిపి యువ సేన సకురు కోటేశ్వరరావు, వేదుల నాగేశ్వరరావు, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, బాలికోన్నత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, అడిగర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ఈ ఖరీఫ్ సీజన్‌లో లక్ష్యానికి మించి దాన్యం సేకరణ జరగాలి

### - జిల్లా పౌర సరఫరాల అధికారిని జయంతి

**పాయకరావుపేట, నవంబర్ 11, (ప్రభాతవార్త)**




ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో లక్ష్యానికి మించి దాన్యం సేకరణ చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని జయంతి సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గల సమావేశం హాలులో జిల్లా పౌర సరఫరాల అధికారిని జయంతి అధ్యక్షత నమంగళవారం జరిగి ననియోజకవర్గ స్థాయి రెవెన్యూ,వ్యవసాయ శాఖ తదితర విభాగాల అధికారులు, ప్రతినిధులతో నిర్వహించి నశిక్షణా శిబిరంలో ఆమె ఈ ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణపై పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పౌర సరఫరాల అధికారిని జయంతి ధాన్యం సేకరణకు సంబంధించి రూపొందించిన ప్రణాళికలు, దీనిపై ఎవరి బాధ్యతలు ఏమిటి అనే విషయమై స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు సహా వ్యవసాయ విభాగం అధికారులు,ఎఫ్ పిఓ లు,పిఎసిఎస్ ప్రతినిధులు సహా రైతులు,రైస్ మిల్లర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రైతుల నుండి ధాన్యం సేకరణ జరగాలని డీఎస్ఓ జయంతి సూచించారు. ఇందులో రైతుకు చెల్లించే మద్దతు ధర సహా గోనె సంచులు,రవాణా, కూలి రైతుకు చెల్లించే తదితర ఖర్చులపై రైతులకు అవగాహన కల్పించారు. దాన్ని సేకరణ ప్రక్రియలో నియమించే మండల స్థాయి కమిటీలో ప్రధానంగా మండల రెవెన్యూ అధికారి,మండల వ్యవసాయ అధికారి,స్థానిక ఎఫ్ పి ఓ, పిఎసిఎస్ ల నుంచి ఒక్కో రైతు చొపున కమిటీ వేయాలని డిఎస్ఓ జయంతి సూచించారు. మండల స్థాయిలో నియమించబడిన ఈ కమిటీ రైతులకు అవగాహన కల్పించాలని ఆమె నాలుగు మండలాల రెవెన్యూ, వ్యవసాయ విభాగాల అధికారులను ఆదేశించారు. ఇందులో ప్రధానంగా రైతు సేవా కేంద్రాలు,ఎఫ్ పి ఓ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించడంతో పాటు చిత్తశుద్ధితో పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని జయంతి విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొ న్నస్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు ఈ ఖరీఫ్ లో రైతుల నుంచి ధాన్యం సేకరణకు సంబంధించి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు,విస్తరణ అధికారులు,ఎఫ్ పిఓ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చోడవరం, నవంబర్ 11, (ప్రభాతవార్త)**



చోడవరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు నవంబర్ 14వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ ఇన్చార్జ్ ఎమ్మెస్సెల్ జోగేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను జయప్రదం చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు మేధావులు అత్యధిక సంఖ్యలో గ్రంథాలయం మెంబర్లుగా చేర్పించాలని తెలియజేశారు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి గ్రంథాలయంకు కావలసిన పుస్తకాలు, ఫర్నిచర్ అందజేయవలసిందిగా గ్రంథాలయ అధికారిని జోగేశ్వరి కోరారు.



## కినోవా మరియు చియా పంటల ప్రయోగం

పాచిపెంట, నవంబర్ 11, ప్రభాతవార్త

సాధారణ చిరుధాన్యాల కంటే మూడింతలు ఎక్కువ ధరలు పలుకుతున్న చియా మరియు కినోవా పంటల రైతులకు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. చాపరాయి వలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సాధారణ చిరుధాన్యాలతో పోలిస్తే మరియు కినోవాలో గ్లూటన్ ఉండాలని గుండె జబ్బులకు మధుమేహ వ్యాధి నియంత్రణకు ఎక్కువగా ఉపయోగపడతాయని బరువు నియంత్రణలో కినోవా ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. దీనిలో ఉండే జింక్ మెగ్నీషియం యాంటీ ఆక్సిడెంట్లు చిన్నపిల్లలకు ఆరోగ్యంగా ఉపయోగపడుతుందని చియాలో ఉండే ఫైబర్ మరియు ఒమేగా త్రీ ఫ్యాటియాసిడ్స్ జుట్టు పెరుగుదలకు కండరాల మరమ్మతుకుఉపయోగపడుతుంది అన్నారు. ఈ ప్రాంతంలో విత్తనాలు సాగుకు అనువుగా ఉంటుందని అన్నారు. ఈ చియా మరియు కినోవా బియ్యం ధరలు కిలో 300 నుండి 500 రూపాయలు పలుకుతున్నాయని మన ప్రాంతం వీటి సాగుకు అనుకూలంగా ఉంటే రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కొండవెలగాడలో 14 నుంచి రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు : టిడిపి సీనియర్ నేత రవిశేఖర్ వెల్లడి

నెల్లిమర్ల, నవంబర్ 11, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామంలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ జరుగుతాయని నిర్వాహక కమిటీ ప్రతినిధి,టిడిపి సీనియర్ నేత సువ్వాడ రవి శేఖర్ వెల్లడించారు. కొండ వెలగాడలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోటీలు వివరాలు వెల్లడించారు. పోటీల ప్రారంభోత్సవా నికి ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు, బేబీ నాయనా, జడ్పీ చైర్మన్ మధ్య శ్రీనివాసరావు, ఎం ఎల్ సి డాక్టర్ సురేష్ బాబు, మార్కెఫెడ్ చైర్మన్ బంగారు రాజు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున తదితరులు హాజరవుతారు అన్నారు. ముగింపు కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిసేటి అప్పలనాయుడు,పలువురు ప్రముఖులు ముఖ్యఅతిథిగా హాజరవుతారు అన్నారు.ఈ పోటీలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారుల హాజరు అవుతారని ఆయన తెలిపారు. క్రీడాకారులకు మూడు రోజులపాటు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పిస్తున్నట్లు రవి శేఖర్ తెలిపారు. ఈ పోటీల విజేతలు త్వరలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారుల బరువు క్యాటగిరీల ప్రాతిపదికన పోటీలు జరుగుతాయని అన్నారు. రవిశేఖర్‌తో పాటు టీడీపీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, దంతులూరి అజయ్ బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), వెయిట్ లిఫ్టింగ్ అంతర్జాతీయ క్రీడాకారుడు వల్లూరు శ్రీనివాసరావు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు చల్లా రాము, అట్టాడ లక్ష్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోఫీనాద్ జన్మదిన వేడుకలు...



బొబ్బిలి, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రముఖ డాక్టర్ ఆర్ని పల్లి గోఫీనాద్ జన్మదిన వేడుకలు మాజీ జడ్పీటీసీ సింహ చళం భులెట్(చిన్న) ఆధ్వర్యంలో మంగళవారం నాడుఘనంగా జరించారు. లీలిత బేబి నాయనతో పాటు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మనాయుడు మరియు ఇతర ప్రముఖులుతో పాటు నాలుగు మండలాలుకు చెందిన ఆయన అబిమానులు అత్యదికంగా శుభాకాంక్షలు తెలియి జేసారు. ఈ కార్యక్రమంలో చిన్నాతో పాటు పలువురు డాక్టర్లు , హాస్పటిల్ సిబ్బంది పాల్గున్నారు

## కార్తీక మాస మూడవ సోమవారం ప్రాముఖ్య

గరుగుబిల్లి, నవంబర్10, ప్రభాతవార్త:

కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో చేసిన ప్రతి పూజ, ఉపవాసం, దీపదానం అనేక రెట్లు పుణ్యఫలాన్ని ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రత్యేకంగా సోమవారాలు శివునికి అత్యంత ప్రీతికరమైన రోజులు. అందులోనూ మూడవ సోమవారం అత్యంత విశిష్టమైనదిగా పరిగణించబడుతుంది. కార్తీక మాస మూడవ సోమవారం నాడు శివుడు పార్వతీ దేవిని వివాహం చేసుకున్నాడు అని పురాణాలు చెబుతున్నాయి. ఈ దినాన శివపార్వతుల కలయికతో సృష్టిలో శుభశక్తి ప్రవహించిందని విశ్వాసం. ఈ రోజు శివారాధన చేసినవారికి సకల శుభఫలాలు కలుగుతాయని పండితులు పేర్కొంటారు. పురాణం ప్రకారం, సతి దేవి గత జన్మలో దక్షప్రజాపతికి పుత్రిక. ఆమె శివుడిని భర్తగా కోరుకుని వివాహం చేసుకుంది. కానీ దక్షుడు శివునిపై ద్వేషం పెంచుకుని యజ్ఞంలో ఆయనను అవమానించాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేక సతి అగ్నిప్రవేశం చేసింది. తరువాత ఆమె హిమవంతుడు, మీనాదేవిల కుమార్తెగా పార్వతీగా జన్మించింది. పార్వతీ శివుడిని తిరిగి భర్తగా పొందాలన్న సంకల్పంతో హిమాలయాలలో కఠోర తపస్సు చేసింది. ఆమె భక్తి, నిశ చూసి శివుడు ప్రసన్నమై కార్తీక మాసంలోని మూడవ సోమవారం ఆమెను వివాహం చేసుకున్నాడు. ఆ రోజే దేవతల సమక్షంలో కైలాస పర్వతంపై శుభవివాహం జరిగింది. అందుకే ఈ సోమవారం "శివపార్వతుల కలయిక దినం"గా ఆరాధించబడుతుంది. ఈ రోజు ఉపవాసం చేసి శివారాధన చేసినవారికి పాప పరిహారం, సౌఖ్యం, ఆయురారోగ్యం, సంపద లభిస్తాయని విశ్వాసం. అవివాహితులు ఈ రోజు పూజ చేస్తే మంచి వరుడు లభిస్తాడని, వివాహితులకు భర్త దీర్ఘాయుష్యం కోసం దీపారాధన చేస్తారని ఆచారం ఉంది. కార్తీక మాస మూడవ సోమవారం పూజ విధానం సులభమైనదే అయినా అత్యంత పవిత్రమైనది. ఉదయాన్నే స్నానం చేసి శివాలయంలో అభిషేకంచేయాలి. బిల్వం, గంధం, ఆకులు, పాలు, జలంతో శివలింగాన్ని స్నానం చేయించాలి. అనంతరం దీపారాధన చేసి "ఓం నమఃశివాయ" జపం చేయాలి. సాయంత్రం దీపదానం చేసి శివపార్వతుల విగ్రహం ముందు నైవేద్యం సమర్పించాలి. ఈ రోజు చేసిన పూజ శివపార్వతుల అనుగ్రహాన్ని కలిగిస్తుంది. దంపతులకు సౌఖ్యం, అవివాహితులకు మంచి జీవిత భాగస్వామి, సంతానాభిలాష ఉన్నవారికి సంతానప్రాప్తి లభిస్తుందని శివపురాణం పేర్కొంటుంది. కార్తీక మాసంలో మూడవ సోమవారం శివపార్వతుల కలయికకు ప్రతీక. ఈ రోజున ఆరాధన చేసినవారి జీవితంలో శాంతి, సుఖం, సమృద్ధి నిత్యంగా నిలిచిపోతాయి.

## మొండెం ఖల్‌లో జిసిసి ఆధ్వర్యంలో గిరిజన సంత.జిసిసి డి ఎం జె.రామారావు



కురుపాం,నవంబర్10 ప్రభాతవార్త

మండలంలోని మొండెం ఖల్ వారపు సంతలో జిసిసి ఆధ్వర్యంలో గిరిజన సంత మంగళవారం నిర్వహించారు. ఆదివాసీ ఉద్యమవీరుడు బిర్సాముండా జన్మదినం పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న జన జాతీయ దివస్ (నవంబర్15) లో భాగంగా ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు గిరిజన ప్రాంతాల్లో వారపు సంతల్లో సంతలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిసిసి గిరిజన సంత ఏర్పాటు చేసి గిరిజన సహకార సంస్థ ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నామన్నారు.అలాగే వారపు సంతకు వచ్చిన గిరిజన గ్రామాల ప్రజలు కు నాణ్యమైన వస్తువులుఅందించి వస్తువులు మధ్య వ్యత్యాసం పై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని పార్వతీ పురం డిఎం జె.రామారావు తెలిపారు.సంతలో దుకాణాలు పరిశీలించి వస్తువుల నాణ్యత, ధరలు పరిశీలించామని, నాణ్యమైన వస్తువులను మాత్రమే సంతల్లో అమ్మకాలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిసిసి ఉత్పత్తులు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు లభిస్తాయని అవగాహన కల్పించారు. అటవీ ఉత్పత్తులు సేకరణ ,జిసిసి కొనుగోలు ధరలు వివరించారు. ఈకార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం బ్రాంచి మేనేజర్ ఎస్. రాము , గుడౌన్ ఇన్చార్జి లు తమ్మయ్య ,సంగం నాయుడు ,భాస్కరరావు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి..

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కలెక్టర్ తక్కువ సమయంలో అధిక లాభాలు వచ్చే కాయగూరల పంటలను ప్రోత్సహించాలి**

మక్కువ నవంబర్ 11 ప్రభాతవార్త:



మక్కువ మండలం వెంకట భైరిపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. వెంకట భైరిపురంలో జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ భారతితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని, రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతులంతా రసాయన ఎరువుల వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పంట దిగుబడులు, విత్తనాలు, ఎరువుల లభ్యతపై రైతులను అడిగి వివరాలను అడిగారు. వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. పొలం పిలుస్తోంది ద్వారా రైతుల అవసరాలు తీరాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వచ్చే కాయగూరల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ వారం పంట దిగుబడి వచ్చే వాటిపై సూచనలు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ఉద్యానవన శాఖ అధికారి కె.సత్య నారాయణ రెడ్డి, హెచ్ & ప్రత్యూష భాను ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యాధులు గుర్తించేందుకే ఆరోగ్య సర్వేలు.. ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం,నవంబర్12, ప్రభాతవార్త:



వ్యాధులు గుర్తించే లక్ష్యంగా ఆరోగ్య సర్వేలు నిర్వహించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. మండలంలోని పెద బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళ వారం ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్య కార్యక్రమాల ద్వారా వైద్య సేవలు అందుతున్న తీరుపై సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసంక్రమిత వ్యాధుల సర్వే, స్కూల్ హెల్త్, అంగన్వాడీ స్క్రీనింగ్ లు పై ఆరా తీసి నివేదికలు పరిశీలించారు. సర్వే నమూనా నిర్దేశించిన 18 ఏళ్ల పైబడిన వారిలో బిపి, షుగరు, దీర్ఘ కాలిక వ్యాధి లక్షణాలు,18 ఏళ్ల లోపు 4వేలు ఏదైనంత లోపాలు, వైకల్య సమస్యలు, వ్యాధులు గుర్తించి నిర్దేశించిన మాధ్యమాల ద్వారా తగు చికిత్స అందించాలని సూచించారు. సాస్ సర్వే ద్వారా చిన్నార్లో న్యూమోనియా, శ్వాస సంబంధిత సమస్యలు గుర్తించాలన్నారు. వైద్యాధికారి డా.జి.ధరణి, సూపర్వైజర్ టి.వెంకట నాయుడు, జయలక్ష్మి, శంకర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే గతి...జిందాల్ నిర్వాసితులు

శృంగవరపుకోట,నవంబర్11,ప్రభాతవార్త



పరిశ్రమ ఏర్పాటుకు భూములు ఇచ్చి సర్వం కోల్పోయామని ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే గతి అని జిందాల్ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని బొడ్డవరలో నిర్వహిస్తున్న నిర్వాసితుల నిరసనలు నిరాహార దీక్షల కార్యక్రమం మంగళవారంతో 144రోజులకు చేరుకుంది.నిరసనల కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ పాల్గొని మాట్లాడుతూ ఎక్కడ చూసిన పరిశ్రమల పేరిట భూములు తీసుకుని రైతులకు మొసం చేస్తున్నారే తప్పా న్యాయం చేయడంలేదన్నారు.జిందాల్ బాధితులు నిర్వహిస్తున్న నిరసనల కార్యక్రమానికి బొడ్డవర,కిల్తంపాలెం, ముషిడిపల్లి పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి మీకు న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు?

**టీలు తాగేందుకు బిస్కెట్లు తినేందుకు సమావేశాలు.. మార్లు అధికారులు దృష్టికి సమస్యలు తీసుకువచ్చి తెలిపిన ఫలితం లేదుకొంగలు, కాకులు పడిన నీటిని తాగాల్సి వస్తుంది**



మక్కువ నవంబర్ 11 ప్రభాతవార్త:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్రిపారమ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం నిర్వహించారు. పలు సమస్యల పైన సభ్యులు అధికారులకు తెలుపుగా వాటిని పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని జడ్పిటిసి మా వు డి శ్రీనివాసరావు అధికారుల ఆదేశించారు. మండల కేంద్రంలో నిత్యం విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వటానికి ప్రయత్నం చేయాలని జడ్పిటిసి ఏఈ సింహాచలంకు తెలిపారు అలాగే వెంగళరాయసాగర్ కుడి ప్రధాన కాలుపై ఇష్టానుసారంగా విద్యుత్ స్తంభాలను అమరుస్తున్నారని ఇరిగేషన్ ఏఈ సభలో విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు.జడ్పిటిసి రోడ్లు వేసినప్పటికీ రోడ్డుకి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడం వలన ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని వెంటనే వాటి పైన దృష్టి సారించి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆదేశించారు. కాంట్రా క్టర్ ప్రయోజనాల కోసం బిల్లులు చేసుకోవడమే తప్ప కులాయిల వల్ల ప్రయోజనం లేకుండా పోయిం దని రక్షణమూతలు లేక పలుమార్లు కాకలు, కొంగలు ట్యాంకులో పడిన ఆ నీటిని తాగాల్సి వస్తుందని సభలో ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ,అధికారులు పాల్గొన్నారు.

## సొమ్ము వైసీపీ ది.. సోకులు టిడిపి వా.. వైసీపీ నాయకుల ధ్వజం..



చీపురుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త

చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణం కోసం అప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి బొత్స సత్యనారాయణ సిఫార్సుల మేరకు సిఎఫ్ఎస్ నిధులనుండి సుమారు 60 లక్షల రూపాయలను కేటాయించి భవనాన్ని నిర్మిస్తే.. అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్న కనీసం ఆ భవనం పైన దృష్టి సారించ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు తదితరులు ధ్వజమెత్తారు. మంగళవారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధులనుండి మంజూరైన లక్ష యాభై వేల రూపాయలతో బ్లడ్ బ్యాంకు పరిసరాల్లో తాగునీటి మరుగు వసతి సౌకర్యాలు కొరకు నిధులను కేటాయించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చేపట్టిన పనులను పరిశీలించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే బ్లడ్ బ్యాంక్ కొరకు స్థలాన్ని కేటాయించి రూ.60 లక్షలతో భవనాన్ని నిర్మించి తరువాత అధికారం చేపట్టిన కూటమి పాలకులు భవనం సంబంధించిన వసతులు పైన కనీసం దృష్టి సారించ లేదని వారు ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గవిడి సురేష్ పతివాడ రాజారావు పాల్గొన్నారు

## వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించి చీపురుపల్లికి గుర్తింపు తీసుకురావాలి..

చీపురుపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త



వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఉన్నత శిఖరాలను అధిరోహించి చీపురుపల్లి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని చీపురుపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడలు సాధించిన సాకేటి రేణుకను ప్రశంసించారు.. మంగళవారం జడ్పిటిసి కార్యాలయంలో ఇటీవల పవర్ లిఫ్టింగ్ 84 ప్లస్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించిన సాకేటి రేణుకను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలువ కప్పి సన్మానించారు. ఈనెల 5న జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ ఇండోర్ కాలేజ్ మీకు పోటీలలో పవర్ లిఫ్టింగ్ 80 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన రేణుకను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాలు నాయుడు ఇప్పిలి అనంతం గబిడి సురేష్ పతివాడ రాజారావు కోరుకొండ దాలయ్య సార్వన కప్పి సన్మానించి చీపురుపల్లి ప్రాంతానికి గుర్తింపును తీసుకురావాలని కోరారు.

## దివ్యాంగుల విద్యకు అండగా సమగ్రశి విజయవంతంగా దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం



రామభద్రపురం, నవంబర్ 11 ప్రభాతవార్త

రామభద్రపురం మండల కేంద్రంలోగల భవిత కేంద్రంలో బొబ్బిలి,తెర్లాం రామభద్రపురం,బాడంగి మండలాల్లో గల 3నుండి18 ఏళ్ల లోపు దివ్యాంగుల కోసం ఉపకరణాల కోసం అలంకో ప్రతినిధి విక్రమ్ మోహనరావు 130 మందికి వైద్య తనిఖీలు నిర్వహించి అవసరాలకు అనుగుణంగా కృత్రిమ అవయవాలు,వినికిడి పరికరాలు,కర్రలు, వీల్‌చైర్లు,ట్రై సైకిల్స్,ఎం ఆర్ కిట్స్ వంటి కోసం 96 మందిని గుర్తించారు.ఈ సందర్భంగా జిల్లాసహిత విద్యా అధికారి సిరికి సూర్యారావు,రాష్ట్ర స్థాయి పరిశీలకులు డా. అమ్మినాయుడు పాల్గొని శిబిరాన్ని పరిశీలించారు. సహిత విద్య సహాయ సమన్వయకర్త భారతి ఎంఈఓ ఆర్ పెంటయ్య బొబ్బిలి ఎంఈఓ రమేష్ ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,పైడిరాజు, పాపారావు కళావతి సునీల్, ఐఈఆర్పీలు రాజేశ్వరి తేజస్విని,రవి,కృష్ణ మోహన్,సూర్యనారాయణ, సూర్యారావు, సత్యన్నారాయణ, సరిత స్థానిక విద్యా శాఖ సిబ్బంది,దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరి కోతల్లో జాగ్రత్తలు పాటించండి.... జిల్లా వ్యవసాయ అధికారి వీ.టీ. రామారావు...

గజపతినగరం,నవంబర్ 11 (ప్రభాతవార్త)



రైతులు వరి కోతల సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వీ.టి. రామారావు అన్నారు. మండలంలోని జిన్నాం, ముచ్చర్ల గ్రామాలలో మంగళవారం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచించిన జాగ్రత్తలు పాటించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలులో విధి విధానాలు వివరించారు.అపరాలు, మొక్క జొన్న పంటలలో సాగు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. నానో యూరియా, నానో డిఏపి వాడకం ఎంతో ప్రయోజనకరమన్నారు.అన్నదాత సుఖీభవ, పీ.ఎం.కిసాన్ విధానాలు వివరిస్తూ అర్హత ఉండిరాని రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఏ .నిర్మల జ్యోతి, సర్పంచ్, రైతులు, విస్తరణ అధికారి సతీష్, వ్యవసాయ సహాయకులు వినయ్ పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

కురుపాం,నవంబరు11ప్రభాతవార్త

వాహనాలు నడిపేటప్పుడు వాటికి సంబంధించిన నఖాలలుప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని ఎస్సై పి నారాయణ రావు అన్నారు. మంగళవారం కురుపాం సమీపంలో వాహనాలు మొమ్మరంగా తనిఖీ చేశారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ ఫైబర్ నేరాలు మత్తు పదార్థాలు పై వాహన దారులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు.....

గజపతినగరం, నంబరు 11 (ప్రభాతవార్త)

చెక్ బౌన్స్ కేసులో ఓ మహిళకు ఏడాది జైలు, 4 లక్షల 53 వేల రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ మంగళవారం తీర్పు చెప్పారు. కార్యాలయ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం, పోర్నా గ్రామానికి చెందిన కుంచి సన్యాసప్పలనాయుడు తనకు ఇవ్వవలసిన అప్పునకు విజయనగరానికి చెందిన నిమ్మకాయల శకుంతల చెక్కు అందజేశారు. ఈ చెక్కు బౌన్స్ కావడంతో సన్యాసి అప్పలనాయుడు కోర్టును ఆశ్రయించారు. అనేక వాదోపవాదములు అనంతరం మంగళవారం పై విధంగా మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ తుది తీర్పు చెప్పారు.

## ఛీ..ఛీ ఇదేం పరిశుభ్రత: కలెక్టర్ ..

**9 మంది సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ..దుకాణదారులకు హెచ్చరి..పరిశుభ్రత పాటించుకుంటే దుకాణాలు మూసి వేయిస్తాం**



మక్కువ నవంబర్ 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా ప్రధాన రహదారి లో ఉన్న వ్యాపార సముదాయాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ఆయన అసహనం వ్యక్తం చేస్తూ ప్రస్తుతం గ్రీన్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న వారిని తమ విధుల నుండి తొలగించమని స్థానిక ఈవో బెహరా శ్రీనివాస్ కు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో పనిచేస్తున్న 9 మంది సిబ్బందికి మెమోలు జారీ చేయమని ఎంపీడీవో అర్జునరావు ఆయన ఆదేశించారు. గ్రామంలో అపారిశుద్ధ్యనికి తోవ లేకుండా చూడాలని లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిలో మార్కెట్ లో రహదారిపై ఉన్న దుకాణాలను వెంటనే తొలగించాలని దుకాణదారులు తొలగించని ఎడల చర్యలు తీసుకోమని స్థానిక ఎస్సై కు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డుపై దుకాణాలు నిర్వహిస్తున్న దుకాణదారులకు ఇదివరకే నోటీసులు అందజేశామని తెలిపారు. వారు ఖాళీ చేయని యెడల దుకాణదారులు తాము కాళీ చేపిస్తామని అన్నారు. గ్రామంలో అపార సిద్ధంగా ఉందని పారిశుధ్య పనులు చేసి ఎవరి దుకాణాల వద్ద వారు డస్ట్ బిన్లు ఉంచకపోయినా ఆ దుకాణాలను సీజ్ చేయమని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years



## ఘనంగా మోలానా ఆజాద్ జయంతి

పార్వతిపురం, నవంబర్11, ప్రభాతవార్త

మోలానా ఆజాద్ భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహానుభావుడు అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. దేశ తొలి విద్యాశాఖా మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన మోలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ మోలానా ఆజాద్ 1888 లో జన్మించారని, కలకత్తాలో ఆయన విద్యాభ్యాసం పూర్తి చేశారని అన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు గంగచోళ్ళపెంట విద్యార్థిని

గజపతినగరం, నవంబర్ 11 (ప్రభాతవార్త)



గంగచొల్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ తామాడ పూర్ణిమ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ చింత సత్యనారాయణ మంగళవారం తెలిపారు.ఈనెల 8,9,10 తేదీల్లో విజయనగరం విజ్జి స్టేడియంలో అండర్ అండర్ !!19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో విజయనగరం జిల్లా ద్వితీయ స్థానం సాధించడంలో తమ పాఠశాల విద్యార్థిని తామాడ పూర్ణిమ కీలక భూమిక పోషించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోపాడ బంగారురాజు తెలిపారు. ఈ డిసెంబర్లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనీ జబల్పూర్ లో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు.ఈమెకు శిక్షణ ఇచ్చిన పిడి చింత సత్యనారాయణ ను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తాలాడ నాగమణి, గ్రామ సర్పంచ్ బోని సంగమయ్య, ఎంపీటీసీ కనకల పైడన్న,గ్రామ పెద్దలు కనకల మురళి, కనకల గౌరీ , ఉపాధ్యాయులు అభినందించారు



## ఎస్.పి. సందర్శన

బొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక పోలీస్ స్టేషన్ని జిల్లా ఎస్.పి. దామోదర్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసారు. నేరాల నియంత్రణకు సంబందించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. స్టేషన్ పరిసరాలను సైతం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఎస్ పి వెంట డి ఎస్ పి, గజపతినగరం సి ఐ, స్థానిక ఎస్ఐ, వున్నారు.

## నేడు ప్రజాఉద్యమం ర్యాలీకి కదలిరండి : మాజీ డిసీఎం

సాలూరు నవంబర్ 11 ప్రభాతవార్త

నాడు వైసీపీ పాలనలో జగన్ సంకల్పం ప్రజలకు ఉచిత వైద్యం నేడు టీడీపీ కూటమి పాలనలో బాబు బినామీల కు సమర్పిస్తున్న నైవేద్యం మెడకల్ కాలేజీల ప్రైవేట్ పరం చేయడమని మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్న దొర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.మంగళవారు అయన మాట్లాడుతు ప్రజలకొరకు ప్రజలతో ఎన్నుకోబడిన కూటమి సర్కార్ అని చెప్పుకుంటున్న మంత్రులు, ఎమ్మెల్యేలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ప్రజలకు ఇంత అన్యాయం జరుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.అందుకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజాఉద్యమం వ్యతిరేక ర్యాలీకి ప్రతీ ఒక్కరూ కదలిరండి అని కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచేలా అలాగే చెవులకు వినపడేలా కథం తొక్కండని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర పిలుపునిచ్చారు.

## మద్యం దుకాణాలపై విస్తృత దాడులు.. 7 సీసాలతో ఒకని పట్టివేత

గజపతినగరం, నవంబర్ 11 (ప్రభాతవార్త)



స్థానిక ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో గల వివిద గ్రామాలలో విస్తృత దాడులు మంగళవారం చేపట్టారు.ఈ క్రమంలో జిన్నాం గ్రామంలో 7 మద్యం సీసాలతో బి.రాంబాబు అను వ్యక్తి పట్టుబడ్డాడు. ఈమేరకు రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్ధన్ రావు తెలిపారు. అలాగే సర్కిల్ పరిధిలోని గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాలలో గల 16 మద్యం దుకాణాల్లో దాడులు చేపట్టామన్నారు. మద్యం సీసాల శాంపిల్‌లను సేకరించి, స్పాట్ టెస్ట్ నిర్వహించి మద్యం నాణ్యతను నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లోఎస్.ఐలు పి.నరేంద్ర కుమార్, పి. శాంతి లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. భాషా, కానిస్టేబుల్లు వి. అప్పారావు, ఎ.అప్పారావు పాల్గొన్నట్లు తెలిపారు.



## పోర్టర్స్ యూనియన్ ఆర్థిక సహాయం

పార్వతీపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఇటీవలే ఆర్టీసీ బస్టాండ్‌లో పార్సిల్ కౌంటర్ వద్ద మతాబు సామాన్ల పేలుడులో తీవ్ర గాయాలపాలై స్థానిక కర్షక మహర్షి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు ఆర్టీసీ కళాశీ బూరాడ వీధికి చెందిన రెడ్డి రమేష్‌ను ఆర్టీసీ కలాశీల (పోర్టర్స్) యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రాంబాబు, యూనియన్ రాష్ట్ర నాయకులతో కలసి జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా రాంబాబు చేతుల మీదుగా రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా (50,000) యాభై వేల రూపాయల నగదును అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కళాశీలు అందరికీ భీమా కల్పించేందుకు యూనియన్ తరపున ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోర్టర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జి.వి వాసు తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులని అక్షరాస్యులుగా తయారు చేయాలి

దత్తరాజేరు నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని నిరక్షరాస్యులని అక్షరాస్యులుగా తయారు చేయాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషోర్ కుమార్ అధ్యక్షతన ఉల్లాస్ వయోజన విద్య శిక్షణా తరగతులను మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యా వాలంటీర్ నియమించి పూర్తిగా చదువు రాని నిరక్షరాశులను గుర్తించి వారికి విద్య నేర్పించాలని అన్నారు నిరక్షరాశులు లేని మండలంగా తయారు చేయాలని ఈ మండలాన్ని జిల్లాలో విద్యలో ప్రథమ స్థానంలో నిలిచేలా వాలంటరీలు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బండి అప్పలనాయుడు మిత్తి రెడ్డి రమేష్ నాయుడు ఎంఈఓ వెంకట్రావు ఈవోపీఆర్డి శివాజీ వయోజన విద్యా కోఆర్డినేటర్ జయరాం ఎం సి ఓ గోవింద్ ఏపీ ఓ రమణ ఏపీఎం పాల్గొన్నారు

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు




కొమరాడ నవంబర్ 11 ప్రభాతవార్త

గ్రామాలలో అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి గృహాలు మంజూరయ్యేలా సర్వే నిర్వహిస్తున్నట్లు కొమరాడ ఎంపీడీవో ఎస్ రమేష్ అన్నారు.అవాస్ ప్లస్ హౌసింగ్ సర్వే లో భాగంగా గుమడ గ్రామపంచాయతీ లో గుమడ వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మ చేస్తున్న సర్వే ను మంగళవారం పరిశీలించారు. గుమడ గ్రామ పంచాయతీ లో 89 బెనిఫిసరీస్ ని (2.0)లో గుర్తించగా ఇవి కాకుండా ఇంకా అర్హత వున్నా లబ్ధిదారులను కూడా ఈ సర్వేలో గుర్తించి చేర్చాలని ఎంపీడీవో సిబ్బందికి సూచనలు ఇచ్చారు గృహ నిర్మాణ శాఖ ఏఈ రాములు, వర్క్ ఇన్స్పెక్టర్ నారాయణ రావు పాల్గొన్నారు

## వెల్లివిరిసిన కార్తీక శోభవైభవంగా కార్తీక దీపోత్సవం

గరివిడి నవంబర్ 11 ప్రభాతవార్త



అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కార్తీక శోభ వెల్లివిరిసింది. కార్తీక దీపోత్సవంతో కళాశాల ప్రాంగణం కొత్త కాంతులీనింది. దేదీప్యమానంగా వెలిగే దీప కాంతుల్లో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి పోయారు. భక్త కోటి భక్తితత్వాన్ని చాటుకున్నారు.అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో గరివిడి బ్రహ్మ కుమారిలు,వాసవి వనిత క్లబ్,శ్రీరాం నగర్ లైన్స్ క్లబ్,సహాయ్ స్వచ్ఛంద సంస్థ, కొండపాలెం పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం వేదికగా మంగళవారం రాత్రి జరిగిన కార్తీక దీపోత్సవం ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. అనేకమంది భక్తులుదీపాలు వెలిగించి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఎప్పుడు మనస్సు పరమాత్మునితో అనుసంధానం అవుతుందో,అప్పుడు ఆత్మీక దీపం వెలిగి సుందర ప్రపంచం లోకి వెళ్లేందుకు మార్గం చూపిస్తుందని బ్రహ్మ కుమారీ లత అన్నారు..బ్రహ్మ కుమారీలు చేసిన ఆధ్యాత్మిక ఉపన్యాసాలు భక్తుల్లో భక్తితత్వాన్ని పెంపొందించాయి. ఎంపీపీ ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు, ఫేకర్ జి.ఎం రామకృష్ణ, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, సహాయ్స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీను, భోగాపురపు శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ జె.బాల భాస్కర్,వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనా ధికారి గరికిపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో దీప జ్యోతుల వెలిగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆకట్టుకున్నాయి.

## ఐటిడిఏలో గిరిజన విద్యార్థులచే మాక్ పార్లమెంట్



సీతంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : సీతంపేట ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మంగళవారం బిర్సా ముండా 150వ ఉత్సవాలు సందర్భంగా జాతీయ గౌరవ దివస్ 2025లో భాగంగా గిరిజన విద్యార్థులచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రపతి, స్పీకర్, ప్రధానమంత్రి వివిధ కేంద్ర మంత్రులు పార్లమెంట్‌లో చట్టసభలు ఏ విధంగా నిర్వహిస్తారు అనేదానిపై విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించారు. దీనికి సంబంధించి పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ శాసనసభలో వివిధ సమస్యలపై లేవనెత్తిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఐటిడిఏ పిఓ పవర్ స్వప్నల్, డిడి అన్నదొర, ఉప విద్యాశాఖ అధికారి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అవినీతి జరిగేది : ఏపీఓ శ్రీనివాస్

హిరమండలం, నవంబర్ 11 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో మన రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అవినీతి జరిగేదని హిరమండలం ఎన్ఆర్ఈజిఎస్ ఏపీఓ ఆబోతుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం హిరమండలం మేజర్ పంచాయతీ, ఆర్టీసీ పంచాయతీకి సంబంధించిన ఉపాధి శ్రామికులు ప్రజా ప్రతినిధులతో ఉపాధి పనులను గుర్తించే గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి శ్రామికులుగా వేతనదారుల పేరును ప్రభుత్వం మార్చిందని హిరమండలం పంచాయతీలో 2600 జాబ్ కార్డులు ఉండగా 864 కుటుంబాలు ప్రతీ ఏటా పనికి వస్తున్నారని వేతనదారులకు ప్రభుత్వం పనికి వచ్చినపుడు ఫొటో అతంటికేషన్‌ను ప్రవేశ పెట్టిందని ఒకరికి బదులు ఇంకొకరు పనిలోకి రాకుండా ఉండేందుకు ఈ ఫొటో అతంటికేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న 2026-27 ఆర్థిక సంవత్సరంనకు 3 కోట్ల 54 లక్షలు రూపాయలు అంచనా బడ్జెట్‌ను ఉపాధి పనులు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. 2026 సంవత్సరం పనులను అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రమేయంతో పనులను గుర్తించామన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ దేవుదల సుందరమ్మ, ఆర్టీసీ సర్పంచ్ ప్రతినిధి యాందవ ప్రసాద్, ఈఓ మూల భాస్కరరావు, ఎంపీటీసీ ప్రతినిది మీసాల రామకృష్ణ, ఎంపీటీసీ తట్ల శంకరరావు, హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా. పోతురాజు శ్రీధర్, ఉపాధి పిల్డ్ అసిస్టెంట్‌లు, శ్రామికులు, మేట్‌లు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌సి పురం రోడ్డుపై చెత్త తొలగింపు



కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

కంచిలి మండలం సామంత రామచంద్రపురం కాలనీలో రోడ్డు శుభ్రం చేసే పనులు చేపట్టారు. స్థానిక జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిన ప్రదీప్‌లు ఈ పనులు చేపట్టారు. గత కొంతకాలంగా రోడ్లపై చెత్త పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న నాయకులు జెసిబితో రోడ్డు పరిశుభ్రత పనులు చేపట్టారు.

## యాదవుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త:



సోంపేట బి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం జరగబోవు రాష్ట్ర యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ యాదవకుల జిల్లా అధ్యక్షులు నర్తు రామారావు అన్నారు. మంగళవారం స్థానిక రాధాకృష్ణ మందిరంలో యాదవ కుల సంఘ సభ్యులతో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు, విశాఖపట్నం ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ యాదవ్, వంశీకృష్ణ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రామచంద్ర యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు నర్తు నరేంద్ర పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల గల యాదవ కులస్తులు నాయకులు, పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, కొల్లి ఈశ్వరరావు, నర్తు శివాజీ, ఎం.వెంకటరావు, అభి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కోటబొమ్మాళి బాలుర పాఠశాల విద్యార్థులు



కోటబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త: హర్యానా రాష్ట్రంలోని పానిపట్‌లో ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు జరుగు సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కోటబొమ్మాళి బాలుర పాఠశాల విద్యార్థులు జీరు చంద్రలేఖ మరియు పాత్రుని గీతిక ఎంపిక చేయబడ్డారు. వీరి యొక్క ప్రతిభకు గానూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవరావు, ఎస్.గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన వెంకటరమణలు అభినందనలు తెలియజేశారు. అలాగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో సత్తాచాటిన కోటబొమ్మాళి బాలుర పాఠశాల విద్యార్థులు కడప జిల్లా పులివెందులలో ఈ నెల 7 నుండి 10వ తేదీ వరకు జరిగిన 35వ రాష్ట్రస్థాయి బాల,బాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో శ్రీకాకుళం బాలికల జట్టు అనంతపురం జట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. బాలుర జట్టు బాపట్ల చేతిలో 6 పాయింట్లు తేడాతో ఓటమి చెంది ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ బాల, బాలికల జట్లకు కోచ్ అండ్ మేనేజర్లుగా వెంకటరావు, శ్యాం, కాంతారావు మరియు ఝాన్సీ వ్యవహరించారు. ఈ విజయానికి శ్రీకాకుళం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ ప్రత్యేకంగా తన కార్యాలయానికి పిలిపించుకుని ఇరు జట్లకు మరియు కోచ్‌లకు అభినందనలు తెలియజేశారు. ఈ ఘన విజయంలో భాగస్వామ్యులైన కోటబొమ్మాళి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్.వాసుదేవరావు, ఎస్.గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన వెంకటరమణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చేనేత సోదరులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, నవంబర్ 11 ప్రభాతవార్త



ఆపదలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం శ్రీనివాసచార్యులపేటలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న చేనేత సోదరుల కుటుంబాలకు ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారని అన్నారు. గత వైకాపాలనలో చేనేత కార్మికులను పలకరించే నాధుడే లేడని అన్నారు. టిడిపి హయాంలో ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొని వారికి అనుగుణంగా పరిపాలన సాగించిన మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తి మన రాష్ట్రానికి పాలన సాగించడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పలు కుటుంబాలకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ నుంచి లక్షలాది రూపాయలు అందించడం జరుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చాలా సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అధికారులు కలిసి సమిష్టి కృషితో విపత్తు కాలంలో చాలా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, కాళింగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎండ అప్పలనాయుడు, తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో రోణంకి వెంకట్రావు, కార్యదర్శి బగాధి నాగరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు బేఖాతర్ -రేషన్ డీలర్‌పై కక్ష సాధింపు

సంతబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త



హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ దండుగోపాలపురం రేషన్ డీలర్ నగిరిపెంట అచ్చివాడుపై కూటమి నాయకుల రాజకీయ కక్ష సాధింపు పరాకాష్టకు చేరిందని స్థానిక సర్పంచ్ మార్పు అశోక్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండలం దండుగోపాలపురం లో విలేకరులతో రేషన్ డీలర్‌తో కలిసి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు రేషన్ అందిస్తున్న రేషన్ డీలర్ అచ్చివాడుపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక టీడీపీ నేతల ఒత్తిడితో పలుమార్లు విజిలెన్స్ తనిఖీలు చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. తనిఖీల్లో అక్రమాలు లేకపోయినా వేధింపులు ఎక్కువ కావడంతో సంబంధిత రేషన్ డీలర్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు నవంబర్ 4వ తేదీన రేషన్ డీలర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తరువాత కూడా తీర్పును ధిక్కరిస్తూ రేషన్ డిపోలో తనిఖీ చేసి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సివిల్ సప్లై డిటి రామచంద్రావు టిడిపి ఏజెంట్‌లాగా పని చేస్తున్నారని ఆరోపించారు. విజిలెన్స్ అధికారులు రేషన్ డిపో సీజ్ చేయకపోయినా డిపోలో ఉన్న రేషన్ ప్రజలకు పంపిణీ చేయకుండా రేషన్ డీలర్‌ను అడ్డుకోవడం తగదన్నారు. రేషన్ పంపిణీ కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైకోర్టు ఆదేశాలను పాటిస్తూ రేషన్ డీలర్ అచ్చివాడు ద్వారా సరుకులు పంపిణీ చేయించాలని కోరారు. ఈయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పి.నరేంద్ర, నరేష్ ఉన్నారు.

## గోవిందపురం ముగిసిన శ్రీరెయ్యమ్మ తల్లి సంబరాలు



సంతబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలోని గోవిందపురంలో జరిగిన రెయ్యమ్మ తల్లి సంబరాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఆదివారం ప్రారంభమైన ఈ రెయ్యమ్మ తల్లి సంబరాలు మూడు రోజులు పాటు కన్నులు పండుగగా జరిగాయి. ఉత్సవాలు చివరి రోజు అత్యంత వైభవంగా ఘటాలు పండగ జరిగింది. గోవిందపురంలోని భక్తులతో పాటు వేలాది మంది భక్తులు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి రెయ్యమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా జరుగుతున్న ఈ సంబరాలకు ఉత్తరాంధ్ర, తెలంగాణ ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి తరలి వచ్చి రెయ్యమ్మ తల్లికి మూర్రాటు చెల్లించి మోక్కులు తీర్చు కున్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురిలు రెయ్యమ్మతల్లి సంబరాలలో పాల్గొన్నారు. ఈ ఉత్సావాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహక కమిటీ ప్రతినిధులు రెయ్యి రామిరెడ్డి, ప్రసాదరావుతో పలువురు సభ్యులు సేవలు అందించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## వెంకట సాయి జూనియర్ కళాశాల విద్యార్థినికి పోయెట్రీలో తృతీయ బహుమతి

సరుబుజ్జిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల శ్రీవెంకట సాయి జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.నాగలక్ష్మికి జిల్లా యువజనోత్సవ పోటీల్లో తృతీయ బహుమతి పోయెట్రీ రైటింగ్‌లో సాధించడం జరిగింది. ఈ విద్యార్థినికి ఆంధ్రప్రదేశ్ పియుసి చైర్మన్ మరియు ఆముదలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతుల మీదుగా తృతీయ బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు తీర్చిదిద్ది చక్కటి నడవడిలో నడిపే మొదటి వ్యక్తులు ఎవరంటే ఉపాధ్యాయులే. ఇలాంటి విజయాలు సాధించాలంటే ఉపాధ్యాయ ఉపాధ్యాయ బృందాలు శ్రమ అని, అలాగే ఆ విద్యార్థినికి ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని గర్విస్తూ ఆయన చేతుల మీదుగా పారితోషికాన్ని నాగలక్ష్మికి అందించారు. ఈ బహుమతి నాగలక్ష్మికి రావడం వలన కళాశాల యాజమాన్యం కె.జగన్నాథం మరియు ప్రిన్సిపాల్ బి.పురుషోత్తమరావు మరియు వై.సీతారాం అధ్యాపక బృందం తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## అంతర్జాతీయ పాఠశాల క్రీడలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



హిరమండలం, నవంబర్ 11 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ పాఠశాల క్రీడలలో భాగంగా నిర్వహిస్తున్న సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ అండర్ 14, 17, 19 - బాలురు మరియు బాలికలు పోటీలు పాతపట్నం గిరిజన సమాజ భవనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యతో పాటు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తిగా మారాలి. రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ మన విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఐటిడిఏ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడా సంఘ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ పరిశీలన : డీవీఈఓ సురేష్ కుమార్

ఆమదాలవలస, నవంబర్ 11 ప్రభాతవార్త



వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) ఎంతో ఉపయోగకరమని శ్రీకాకుళం జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి రేగ సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిషరీస్ విభాగానికి చెందిన విద్యార్థులు జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖలో క్షేత్రస్థాయి శిక్షణను పొందుతున్న జిల్లా కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. జిల్లా కమిటీ సభ్యులు బి.శ్యామ్ సుందర్, దుగ్గివలస రాంప్రసాద్, ఫిషరీస్ అధ్యాపకులు ఎంవీ రమణమూర్తి, టి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. మత్స్య శాఖకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలపై డిప్యూటీ డైరెక్టర్ చింతాడ సత్యనారాయణ విద్యార్థులకు వివరించారు. డాక్టర్ పొన్నాడ వెంకటబాబు, ఎఫ్.డీ.ఓ ముసలినాయుడు పాల్గొనగా, ఇటీవల శిక్షణ పొందిన విద్యార్థులకు ధృవపత్రాలు డీవీఈఓ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ టీడీపీ అధ్యక్షునిగా వజ్జ



కవిటి, నవంబర్ 11 (ప్రభాతవార్త)

కవిటి పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా వజ్జ రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా సభను నిర్వహించి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా శఠగోపం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నెయ్యల శ్రీధర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా లక్ష్మణ బెహరా, కోశాధికారిగా తామాడ రోజా ఎన్నుకోబడ్డారు. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గం అధ్యక్షులు మరియు సభ్యులు మాట్లాడుతూ టిడిపి శ్రేయోభివృద్ధికి, కార్యకర్తల ఐక్యానికి కొత్త కమిటీ కృషి చేస్తుందని అని తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను మండల టిడిపి అధ్యక్షులు పొందల కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ అరంగి మధు తదితర నాయకులు అభినందించారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే, ఎంపీ

రణస్థలం, నవంబర్ 11 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పారిశ్రామిక వాడ పైడిభీమవరంలో ఏపిఐఐసీ ఆధ్వర్యంలో 1.99 విస్తీర్ణంలో రూ.14.60 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ బిల్డింగ్ (ఎఫ్ ఎఫ్ సి) వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, యువత ఉపాధి కోసం కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవజ్ఞుడని ఆయన పాలనలో ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్, నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, రౌతు శ్రీనివాసరావు, జీరు గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విష సర్పాల బారి నుండి మమ్మల్ని రక్షించరూ! -నడగాం గ్రామ ప్రజల ఆవేదన

నరసన్నపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం నడగాం గ్రామ పంచాయతీ పరిధిలో విష సర్పాలకు బలవుతున్న వారి సంఖ్య ప్రమాదకరంగా మారింది. గ్రామస్తులు ఇళ్లను విడిచి బయటకు వెళ్లడానికి భయాందోళనలకు గురవుతున్నారు. గత రెండు నెలలుగా పాముకాటుకు గురై ఇటీవల మృతిచెందిన వారు శివరాంపురం గ్రామం తోలాపి రవణమ్మ (45), నడగాం గ్రామానికి చెందిన కరణం రామదాసు (45), పాముకాటుకు గురై చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకున్న వారు యారబాటి నీలవేణి (60), బొంగు రమణమూర్తి (52), రుక్కు శాంతకుమారి (35), ప్రగడ రూపవతి (47), గేదెల గోవిందరావు (55), కలవల అప్పారావు (55) అలాగే విద్యుత్ ఆధునీకరణ పనుల కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన లేదా గాయపడిన వారు బాణాల రాము (40), జోగి రాంబాబు (37) ప్రస్తుతం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని గ్రామస్తుల భయాందోళనలు తొలగించడానికి చొరవ చూపాలని కోరుతున్నారు.

## బైక్ రైడర్లును అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే అశోక్

కవిటి, నవంబర్ 11 ప్రభాతవార్త:



'ది గ్రేట్ ఆంధ్ర రైడ్' పేరుతో కుప్పం నుండి ఆంధ్రప్రదేశ్ యొక్క తూర్పు తీర ప్రాంతం మొత్తం పర్యటిస్తూ, పాజిటివిటీ, ప్రోగ్రెస్ ప్రైడ్ ఆఫ్ ఆంధ్రా అనే థీమ్‌తో బయలుదేరిన ముగ్గురు రైడర్లు ఆర్.శివ, ఉపేంద్ర, లక్ష్మిపతి (కుప్పం) మంగళవారం తమ తుది గమ్యం ఇచ్ఛాపురం చేరుకున్న సందర్భంగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ రైడర్లను రామయ్యపుట్టుగలోని తన ఇంటి వద్ద అభినందించి సన్మానించి, రైడర్ల తిరుగు ప్రయాణంకు జెండా ఊపి ప్రారంభించారు. రైడర్లు సందేశం 'పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత, ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలి' అని ఈ కార్యక్రమం చేస్తున్నట్టు చెప్పారు.

# శ్రీకాకుళం వార్త



## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థి

కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



మధ్యప్రదేశ్ భూపాల్‌లో జరగబోతున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కంచిలి గురుకుల పాఠశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వై.ధనుష్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భూపాల్ గురుద్వాడలో 12 నుంచి 17వ తేదీ వరకు అండర్ 19 స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం టీం తరఫున ఆడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ధనుష్ గత సంవత్సరంలో జరిగిన వాలీబాల్ పోర్టులో స్టేట్ గోల్డ్ మెడల్ పొందినట్లు చెప్పారు. సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జ్ఞానభారతిలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త:



స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ జాతీయ విద్యాదినోత్సవం వేడుకలు నిర్వహించారు. భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త



సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరారు. 7వ వార్డు గాదెవారి వీధి నర్మదేశ్వర గుడి జంక్షన్ నుంచి కోటి కాంప్లెక్స్ మీదుగా లాయర్ విశ్వనాధం ఇంటి వరకు 5లక్షల రూపాయల నిధులతో రోడ్డు పనులు చేపడుతున్నారు. కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డి, ఏఈ కిషోర్, సెక్రటరీ సుజ్జిలతో పనుల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పటాన నీలాద్రి, పటాన కృష్ణ, నందికి సోమేష్, బర్ల లక్ష్మణ, పటాన హరికృష్ణ, లాబాల శంకర్‌కుమార్, పాలేపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ పద్ధతిలో వరి కోత తక్కువ వ్యయంతో ఎక్కువ రాబడి

సరుబుజ్జిలి, నవంబర్ 11 ప్రభాతవార్త




రైతన్నలకు యాంత్రీకరణ పద్ధతిలో వ్యవసాయ సాగు చేపడితే త్వరితగతిన వ్యవసాయ దిగుబడులు తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడులు వస్తాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. మండలంలో విరివిగా పండించే పంట వరి. వరిసాగు చేసే రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులు, సూచనలు చేసినా అవగాహన లేక పునః పద్ధతిలో అధిక పెట్టుబడులు, ఎక్కువ కూలీలతో సాగు చేయడంతో దిగుబడులు మరియు రాబడి తగ్గిపోతుంది. మట్టిని దున్నించడానికి రోటోవేటర్లను వాడకుండా పాత పద్ధతిలో భూమిని సాగు చేయడంతో నేల సారవంతం పోతుంది. వరి నాట్లు వేయుటకు ర్యాలో లాంటి యాంత్రీకరణ పద్ధతి వాడకుండా కూలీలతో నాట్లు వేయించడంతో హెచ్చుగా పెట్టుబడి అవుతుంది. వరి పంట పండిన తరువాత కోత సమయంలో అవగాహన లేక అపరాలు పంటకు అనుకూలించవని కూలీలచే కోత కోయించడంతో అధిక పెట్టుబడులు అవుతాయన్నారు. వరి కోతకు ఆధునికంగా యంత్రాలు వినియోగించుకోవడం వల్ల ఎకరాకు సుమారుగా 3 వేల రూపాయల ఖర్చుతో త్వరితగతిలో ధాన్యం చేజిక్కించుకోవచ్చు అంటున్నారు. అదే పునః పద్ధతిలో కూలీలతో వరి కోత చేస్తే ఎకరాకు సుమారుగా 10,000 వరకు ఖర్చు అవుతాయన్నారు. వరి కోత యంత్రంతో (హార్వెస్టర్లు) ఎకరా వరి పంటకు గంట వ్యవధిలో వృధా కాకుండా ధాన్యాన్ని చేజిక్కించుకోవచ్చన్నారు. అలాగే రబీ, అపరాల పంటలు యాంత్రీకరణ పద్ధతిలో చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందగలుగుతారని వ్యవసాయాధికారులు, నిపుణులు తెలియజేస్తున్నారు. సులభ పద్ధతిలో రైతులు వరి పంటలు వరి కోత మిషన్లతో ఎలాంటి అంతరాయం లేకుండా వరి కోతను వేగవంతం చేసుకోవచ్చన్నారు.

## కర్తలి గ్రామంలో 'పొలం పిలుస్తోంది'



కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త: కొల్లూరు పంచాయతీలో కర్తలి గ్రామంలో మంగళవారం ఏఓ సురేష్ ఆధ్వర్యంలో ఏఏఈ విద్యాసాగర్ సమక్షంలో ప్రజాప్రతినిధులు మధ్య 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెసర మినుములు కోసం ఎలా దిగుబడి వస్తుందో ఏఓ రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, కామేష్, భగీరది, రైతులు పాల్గొన్నారు.



కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో కార్తీక మాసం శుభ సందర్భంగా శ్రీశ్రీశ్రీ చింతామణి అమ్మవారు దేవస్థానం నందు ప్రత్యేక పూజలు, అన్నప్రసాద కార్యక్రమం వైభవంగా జరిగింది.

ప్రభాతవార్త-కంచిలి